ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 233 పేజీలు: 10+4 వెల: 6.50

ఎంపి రఘునందన్‌రావుపై హైకోర్టు ఆగ్రహం 2
వక్ఫ్ సవరణ బిల్లుపై జెపిసి తొలిభేటీ 5




# స్కిల్ వర్సిటీ దేశానికే రోల్‌మోడల్

### ఈ వర్సిటీలో పారిశ్రామికవేత్తలదే కీలక భాగస్వామ్యం
### బోర్డు సభ్యులు, కంపెనీ ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్
### విజన్ ఉన్న నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి: ఆనంద్ మహీంద్రా
### దసరా పండుగ తర్వాత వర్సిటీలో కోర్సులు ప్రారంభం


గురువారం సచివాలయంలో పారిశ్రామివేత్తలతో జరిగిన సమావేశంలో సిఎం రేవంత్. డి.సిఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్19:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డును అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు,ప్రముఖ కంపెనీలు ఈ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని,యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామివేత్తలు,కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారంనాడు సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సిఎం కోరారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ కంపెనీల పేర్లను దాతల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని అధికారులకు సూచించారు. వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డుచైర్మన్ మహీంద్రా ఆనంద్‌కు అప్పగిస్తున్నామని అన్నారు. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న మహీంద్రా ఆనంద్ స్కిల్ యూనివర్సిటీకి తన బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందని అన్నారు. తమ ప్రభుత్వం అప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాట్లపై దృష్టి సారిస్తుందని చెప్పారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి.. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇబ్బంది లేదని రూ.3లక్షల కోట్ల బడ్జెట్‌లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్థిక సహకారానికి మించి, రాష్ట్రంలో అందరుపారిశ్రామికవేత్తలు,వ్యాపార వాణిజ్యవేత్తలు ఆశించినంత చొరవ ప్రదర్శించారని.. తగిన భాగస్వామ్యం,బాధ్యతలను పంచుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే తన ఆలోచనలతో పాటు భవిష్యత్తు ఆకాంక్షలను ఆయన యూనివర్సిటీ బోర్డుతో,రాష్ట్రంలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో పంచుకున్నారు. డిగ్రీలు,పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఇంజినీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించండని >>2

## ఉజ్జయిని మహాకాళి ఆలయంలో రాష్ట్రపతి శ్రమదానం


2
గురువారం ఎంపీలోని ఉజ్జయిని మహాకాళి ఆలయంలో చీపురుతో శుభ్రం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము



# అక్టోబర్ 2 నుంచి రేషన్‌కార్డులకు దరఖాస్తులు

### ఆదాయ పరిమితిలో మార్పులు!
### డిజిటల్ కార్డులపై త్వరలో నిర్ణయం
### విధివిధానాలపై సమీక్ష జరిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్19:** కొత్త రేషన్‌కార్డు కోసం ఎదురు చూసే వారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. రేషన్ కార్డుల జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్‌కార్డుల కోసం అక్టోబర్ 2వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సిఎం సూచించారు. రేషన్‌కార్డుల జారీకి సంబంధించి విధివిధానాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్‌కార్డులు ఇచ్చే దానిపై కసరత్తు చేశారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి,సంగీత సత్యనారాయణ,మాణిక్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు,వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డిఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల జారీకి విధి విధానాలు రూపొందిస్తున్న మంత్రివర్గం ఉపసంఘం.. ఆయా కుటుంబాల వార్షిక ఆదాయ పరిమితిని నిర్ణయించనుంది. ఇప్పటి >>2



## జానీ మాస్టర్ గోవాలో అరెస్టు

### నార్సింగి పిఎస్‌కు తీసుకువస్తున్న పోలీసులు
### పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళ్లిన భార్య ఆయేషా

**నార్సింగి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్టుపై ఉత్కంఠ కొనసాగింది. ఎస్ఓటి, నార్సింగి పోలీసులు జానీ మాస్టర్‌ను గోవాలోని ఓ లాడ్జిలో అరెస్టు చేసి నార్సింగి పోలీసు స్టేషన్‌కు తీసుకు >>2

# సిఎం రేవంత్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి

### కెసిఆర్‌పై దూషణలు రేవంత్ దిగజారుడే
### ఖర్గే, రాహుల్‌గాంధీకి హరీష్‌రావు లేఖలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్19:** మాజీ సిఎం కెసిఆర్‌పై దూషణలు, కించపరిచే వ్యాఖ్యలు చేయడం సిఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనం అని, ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేవారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి గురువారం బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ తనే ప్రవచించిన ప్రమాణాలను పాటించకపోవడం ద్వంద ప్రమాణాలకు నిదర్శనం అని దుయ్యబట్టారు. రాహుల్‌పై బిజెపి తీవ్రవాది అని వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందని, రాజకీయాల్లో దిగజారుడు విమర్శలను ఖండించిందన్నారు. రాజ్యాంగ విలువను దిగజారుస్తున్నారని మొసలి కన్నీరు కార్చిందని మండిపడ్డారు. అలాంటి దూషణలే కాంగ్రెస్ సిఎం రేవంత్‌రెడ్డి చేస్తే హైకమాండ్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఇది కాంగ్రెస్ పార్టీ డబల్ స్టాండర్ట్స్ కాదా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒక రూల్... గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్‌కే చెల్లుతుందని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధం అని,కాంగ్రె హైకమాండ్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ప్రవర్తన మహాభారతంలో దుర్యోధనుడి క్రూరత్వంలా ఉందని లేఖలో దుయ్యబట్టారు. కాంగ్రెస్ తన నైతిక ప్రమాణాలను పాటించకుండా ఇతరులకు నీతులు చెప్పడం శోచీనయమని అన్నారు. కెసిఆర్‌పై, ఆయన కుటుంబంపై రేవంత్‌రెడ్డి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చడం కాదా? అన్నారు. కేసిఆర్‌ను రాళ్లతో కొట్టి చంపాలి అనే రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను >>2




# లేక్‌వ్యూ పేరుతో.. లేకి వేషాలు!


చెరువునీటికి అడ్డంగా మట్టి నింపి బండ్ ఏర్పాటు చేయడంతో కుంగుతున్న దృశ్యం

### చెరువును చెరిపేసి అపార్టుమెంట్లు, విల్లాలు
### అంతర్రాష్ట్ర నిర్మాణ సంస్థల అకృత్యాలు
### కళ్లు మూసుకొని అధికారుల అనుమతులు
### అక్కడ కూల్చివేతలు, ఇక్కడ నిర్మాణాలు
### అమాయకులు నీటమునిగేదాకా నాన్చివేతేనా?

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్‌లలో విల్లాలు కట్టారంటూ ఓవైపు హైడ్రా అధికారులు ఉన్న భవనాలను కూలుస్తుండగా మరోవైపు చెరువు నీటిలోనే కొత్త విల్లాలకోసం పునాదులు పడుతున్నాయి.. సుందరీకరణ పేరుతో చెరువును చెరబట్టిన రెండు అంతర్రాష్ట్ర నిర్మాణసంస్థలు కంచే చేనుమేసిన చందంగా దాని ఆనవాళ్లు చెరిపేసి అపార్టుమెంట్లు, విల్లాలు నిర్మిస్తున్నాయి.. ఇరిగేషన్ శాఖను లోబరుచుకొని ఎఫ్‌టిఎల్,బఫర్‌జోన్‌లను ఇష్టారీతిన మార్చేసి ఈ ప్రభుత్వం లోనూ తమకు ఎదురేలేదని రంకెలేస్తున్నాయి.. లేక్‌వ్యూ >>2



చెరువు నీటిలోనే పెద్దఎత్తున మట్టి నింపగా ఇటీవలి వర్షానికి కొట్టుకుపోయిన వైనం

# లేక్‌వ్యూ పేరుతో.. లేకి వేషాలు!

>> పేరుతో అందమైన చెరువును చూపించి వేలకోట్ల వ్యాపారం చేస్తూ చివరకు చెరువు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న వైనంపై ప్రభాతవార్త కథనం...

పక్షంరోజుల క్రితం గగన్‌పహాడ్‌లోని అప్పా చెరువులో అక్రమ నిర్మాణాలపై విరుచుకుపడ్డ హైడ్రా అధికారులు దాని దిగువనే కేవలం కిలోమీటరు దూరంలోవున్న ప్రేమావతిపేట పెద్ద చెరువును మాత్రం విస్మరించారు. గొలుసుకట్టు చెరువుల వరుసలో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని మామిడిపల్లి, జల్‌పల్లి చెరువుల్లోంచి వచ్చే నీరు అప్పాచెరువులోకి చేరుతుండగా దానినుంచి వెలువడే వరదనీరు రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పక్కనేవున్న ప్రేమావతిపేట పెద్ద చెరువులోకే వస్తుంది. 98.450 ఎకరాల విస్తీర్ణంతో ఈప్రాంతానికే అతిపెద్దదిగా పేరుగాంచిన ఈచెరువులోంచి వెలువడే నీరు యూనివర్సిటీ పక్కనుంచి ఉన్న నాలా ద్వారా మూసీ నదిలో కలుస్తుంది. శంషాబాద్ నుంచి నగరానికి చేరుకునే ప్రధాన రహదారిని ఆనుకొని తమ పట్టాభూమి ఉండడంతో రెండు అంతర్రాష్ట్ర నిర్మాణసంస్థలు విల్లాలు, అపార్టుమెంట్లకు అనుమతి తీసుకొని మూడేళ్లుగా చెరువు నీటిలోనే లక్షలాది క్యూబిక్‌మీటర్ల మట్టిని నింపి తూర్పువైపు చెరువు ఆనవాళ్లు లేకుండా చేశాయి. వానాకాలంలో కనీసం 20 అడుగుల లోతువరకు నీరు నిలిచే చోటనే చెరువుకు అడ్డంగా బండ్‌కట్టి అక్కడినుంచి కేవలం బఫర్‌జోన్ తప్ప ఎఫ్‌టిఎల్ ఏమాత్రం లేనట్లుగా ఇరిగేషన్‌శాఖ సహాయంతో అక్రమాలను సక్రమం చేసుకున్నారు. తాము చూపిస్తున్న బఫర్‌జోన్‌లో దాదాపు 30 అడుగుల ఎత్తున మట్టి నింపి దాన్ని కూడా కాంక్రీట్‌మయంగా మార్చారు. అనంతరం తమకు అడ్డేలేనట్లుగా అపార్టుమెంట్లు విల్లాలు నిర్మిస్తూ అమాయకులను మోసం చేసేందుకు సిద్ధమయ్యారు. 40 ఎకరాల విస్తీర్ణంలో ఉండే అప్పాచెరువులోని ఎప్పటివో నిర్మాణాలను తొలగించిన హైడ్రా అధికారులు 98 ఎకరాల పెద్దచెరువులో తాజాగా పుట్టుకొస్తున్న విల్లాలను మాత్రం పట్టించుకోలేదు. ఇరిగేషన్‌శాఖ నిర్లక్ష్యం కారణంగా ఎన్నో చెరువుల్లో విల్లాలు, అపార్టుమెంట్లు పుట్టుకురాగా యుద్ధప్రాతిపదికన వాటిని తొలగిస్తున్న హైడ్రా అసలు చెరువుల్లో నిర్మాణాలే రాకుండా మొదట్లోనే అడ్డుకుంటే అమాయక ప్రజలు బాధితులయ్యే అవకాశమే ఉండదు.

**హైడ్రాను తప్పుదోవపట్టించిన ఇరిగేషన్ శాఖ**

అప్పా చెరువులో నిర్మాణాలను హైడ్రా తొలగించగానే ఆగమేఘాల మీద బడా నిర్మాణసంస్థలకు అనుకూలంగా కాగితాల్లో పెద్దచెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లను గీసి హెచ్‌ఎమ్‌డిఎ అధికారిక వెబ్‌సైట్‌లో చేర్చిన ఇరిగేషన్‌శాఖ హైడ్రాను తప్పుదోవ పట్టించింది. కనీసం సర్వేకూడా చెయ్యకుండా గతనెల 24వ తేదీన ఇరిగేషన్‌శాఖ నార్త్‌ట్యాంక్ డివిజన్ ఇఇ సంతకంతో ఉన్న మ్యాప్‌ను ఈనెల 3వ తేదీన వెబ్‌సైట్‌లో పెట్టారు. ఈవిషయమై ఇరిగేషన్‌శాఖ రాజేంద్రనగర్ ఎఇఇ విశ్వంను వివరణ కోరగా ఏడేళ్ల క్రితమే ఈచెరువుకు ఫిజికల్ సర్వే జరిగిందని, అప్పట్లో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ అవ్వలేదన్నారు. అప్పటి తేదీతోవున్న మ్యాపునే వెబ్‌సైట్‌లో పెట్టాల్సింది కదాని ప్రశ్నించగా పాత అధికారి సంతకంతో ఉన్న మ్యాపును కొత్తగా అప్‌లోడ్ చేయ్యలేమన్నారు. అయితే ఏడేళ్ల క్రితం అప్పటి ఇఇ సమక్షంలో జరిగిన సర్వే కాగితంపై ఇప్పటి అధికారి సంతకమెలా పెట్టాడన్నది సమాధానం లేని ప్రశ్నగా మిగిలింది.

**దారి వదిలేలా మాట్లాడుతా: డిప్యూటీ కలెక్టర్**

ప్రస్తుతం చెరువుకు దారి పూర్తిగా లేదని, ఇక్కడ నిర్మాణాలు చేపడుతున్న రియలెస్టేట్ సంస్థలతో మాట్లాడి దారి ఏర్పాటు చెయ్యాల్సివుందని రాజేంద్రనగర్ డిప్యూటీ కలెక్టర్ రాములు వార్త ప్రతినిధితో తెలిపారు. నిర్మాణసంస్థలు దారి ఇవ్వడంలేదంటూ చెరువులో చేపలుపట్టుకొనే గంగాపుత్రులు ఇటీవల దారికోసం తనదగ్గరకు వస్తే వారు వెళ్లే అవకాశం కల్పించానన్నారు. ప్రస్తుతం నిర్మాణాలు ప్రారంభదశలో ఉన్న తరుణంలోనే చెరువుకు దారివున్న ఇరువైపులా సెక్యూరిటీని నియమించిన రియల్టర్లు పూర్తయిన తర్వాత ఇతరులను అటువైపు కూడా చూడనివ్వరు. గతంలో తాము జాతీయ రహదారినుంచే నేరుగా చెరువుకు చేరుకునేవారమని ప్రస్తుతం అక్కడ నిర్మాణాలు జరుగుతుండడంతో తమకు చెరువును చేరే అవకాశమే లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. సుందరీకరణ పేరుతో అందమైన చెరువును దత్తతు తీసుకొని లేక్‌వ్యూ పేరుతో పది నుంచి 20 కోట్లకు విల్లాలు, రెండు కోట్లకు అపార్టుమెంట్లు అమ్ముకుంటున్న రియలెస్టేట్ వ్యాపారులు చెరువు ఉనికినే చెరిపేస్తూ చివరకు ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా చేయడం వారి అక్రమాలకు పరాకాష్టగా నిలుస్తోంది.

## ఉజ్జయిని మహాకాళి ఆలయంలో రాష్ట్రపతి శ్రమదానం

**ఉజ్జయిని(మధ్యప్రదేశ్), సెప్టెంబరు 19:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉజ్జయిని మహాకాళి దేవాలయంలో చీపురుపట్టి ఊడ్చి శ్రమదానం చేసారు. స్వచ్ఛతా ఈ సేవా హీ సేవా పక్వాడా కింద ఆమె దేవాలయంలో శ్రమదానం చేసారు. అనంతరం మహాకాళ్ ఆలయంలోని జ్యోతిర్లింగానికి ప్రత్యేక పూజలునిర్వహించారు. దేశప్రజలు మరింత సర్వసౌఖ్యాలతో విలసిల్లాలని ఆమె ఈసందర్భంగా ఆకాక్షించారు. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా దేవాలయంలో రాష్ట్రపతి వెంట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవి అహిల్యా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలు కూడా ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ఆడపిల్లలను ఉన్నత విద్య వైపుప్రోత్సహించాలని సూచించారు. ఆనాడు దేవి అహల్యా భాయి చేసిన కృషివల్లనేనేడు అనేకమంది బాలికలు, మహిళా విద్యార్థినులు యూనివర్సిటీలో పతకాలు సాధించగలుగుతున్నారన్నారు. ఉన్నతవిద్యలో విద్యార్థులకంటే విద్యార్థినులే ఎక్కువ రాణిస్తున్నారన్నారు. స్వచ్ఛతా సర్వేలో దేశవ్యాప్తంగా ఇండోర్ నగరం మొదటిస్థానంలో నిలిచిందని, వరుసగా ఏడుసార్లు ఈఅవార్డు అందుకోవడం ప్రజలకు గర్వకారణమన్నారు.

స్వచ్ఛతా ప్రమాణాలు పాటించడంలో ఇండోర్ పురపాలక సంఘం చేసిన కృషికి నిదర్శనంగా ఈ అవార్డు లభించిందన్నారు. మధ్యప్రదేశ్‌లో రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా సఫాయి మిత్ర సమ్మేళన్‌లో పాల్గొని ప్రసంగించారు.

అదేవిధంగా ఉజ్జయినిఇండోర్ ఆరు లేన్ల రోడ్డుప్రాజెక్టుకు వర్చువల్‌గా భూమిపూజను నిర్వహించారు. స్వచ్ఛతామిత్రలకు ఈ సందర్భంగా సర్టిఫికేట్లు ప్రధానం చేసారు.

# స్కిల్ వర్సిటీ దేశానికే రోల్‌మోడల్

>> తన వద్దకు వస్తున్నారని ముఖ్యమంత్రి తనకు ఎదురైన కొన్ని అనుభవనాలను గుర్తుచేసుకున్నారు. ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పిజీలు,ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని... కానీ అందరూ ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని అన్నారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడే మానవ వనరుల కొరత ఉందని చెప్పారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందరికీ సరిపడేనన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని,వివిధ రంగాలతో పాటు,పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటికీ సంబంధించి కీలక అంశాలను ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతుందని, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి స్వీయ ఆలోచనలతో త్వరలోనే స్కిల్ యూనివర్సిటీలో కొత్త కోర్సులు ప్రారంభమవటం ఆనందంగా ఉందన్నారు.

**తెలంగాణకు సత్తా ఉంది: ఆనంద్ మహీంద్రా**

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. మంచి విజన్ ఉన్న సమర్థ నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి అంటూ కొనియాడారు. అందుకే యూనివర్సిటీ బోర్డు చైర్మన్‌గా ఉండాలని సిఎం కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందని ఆనంద్ అన్నారు. సాధారణంగా ప్రభుత్వాలు సబ్సిడీలు,ఆకర్షణీయ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాయని, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచించిన తీరులోనే దార్శనికత ఉందని అభినందించారు. తెలంగాణలోనే అతిపెద్ద యుఎస్ కాన్సులేట్ ఉందని, ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళుతున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదన్నారు. ముఖ్యమంత్రి కల నిజం కావాలని,ఆయన ఆశయం నెరవేరాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

**వచ్చే నెల నుంచే కోర్సులు...**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోర్సులు ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని యూనివర్సిటీ బోర్డు నిర్ణయించింది. దసరా పండుగ తర్వాత అక్టోబర్ నెలలో కోర్సులను ప్రారంభించనున్నట్లు సూచన ప్రాయంగా వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సిఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. ముందుగా హెల్త్ కేర్,ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఎఐజీ,లెన్స్‌కార్ట్,ఫ్లిప్‌కార్డ్,అమెజాన్,అల్కార్గో,ప్రొకనెక్ట్,ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది.

**సిఎం వద్ద జరిగిన సమీక్షలో పాల్గొన్న మంత్రులు,యూనివర్సిటీ బోర్డు సభ్యులు, అధికారులు**

సిఎం వద్ద జరిగిన సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు,యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా,కోచైర్మన్ శ్రీనిరాజు,బోర్డు సభ్యులు పి.దేవయ్య,సుచిత్ర ఎల్లా,సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్,సిఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనిష్ సభర్వాల్,సంజీవ్ బిక్‌చందానీ,ఎఎం మురుగప్పన్,డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నుంచి రేషన్‌కార్డులకు దరఖాస్తులు

>> వరక రాష్ట్రంలో రెండు రకాల ఆదాయ పరిమితుల బట్టి రేషన్‌కార్డులు జారీ చేశారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వనున్న నేపథ్యంలో ఆదాయ పరిమితిని మార్చాలా? తగ్గించాలా? ఉన్న దాన్నే కొనసాగించాలా? అన్నదానిపై కమిటీ కసరత్తు చేస్తోంది. దీనిపై పౌరసంబంధాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ నేతృత్వంలో పలువురు అధికారులు గుజరాత్,కర్ణాటక,తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అమలులో ఉన్న విధి విధానాలను అధ్యయనం చేశారు. ఆ నివేదికను మంత్రి ఉపసంఘానికి అందజేయగా, దానిపై చర్చలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో రేషన్‌కార్డులను ఒక్క పౌరసరఫరాల వస్తువులను తీసుకోవడానికి కాకుండా పలు సంక్షేమ పథాకలలో ఉపయోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదాయ పరిమితి నిర్ధారణ విషయంలో కొత్త రేషన్‌కార్డు, హెల్త్ కార్డుల జారీపై మంత్రివర్గ ఉపసంఘం పలు మార్పులు చేయాలని యోచిస్తోంది. పరిమితిని తగ్గిస్తే ఎంత వరకు తగ్గించాలి.ఇప్పుడున్నట్లు కొనసాగిస్తే అర్బన్ ఏరియాలో అదే పరిమితిని ఉంచాలా లేదా లేక తగ్గించాలా?అనే కోణాల్లో మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తున్నట్లు తెలిసింది. గుజరాత్,తమిళనాడు,కర్ణాటకలో గ్రామీణ,అర్బన్ ప్రాంతాల్లో రెండు చోట్ల ఒకే రకమైన పరిమితిని అమలు చేస్తున్నారు. ఈనెల 21న నిర్వహించే తుది సమావేశంలోపు ఆదాయ పరిమితిపై మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయం తీసుకోన్నుట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 89.96లక్షల మందికి రేషన్‌కార్డులు ఉండగా, వాటి పరిధిలో 2.1 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. వీటిలో 5.66 లక్షలు అంత్యోదయ,అన్నపూర్ణ పథకాల కింద 5,416 కార్డులు ఉన్నాయి. తెల్ల కార్డుదారులకు 6 కిలోల బియ్య(కేంద్రం నుంచి 5 కిలోలు,రాష్ట్రం నుంచి 1కిలో ఇస్తున్నారు. అన్నపూర్ణ లబ్దిదారులకు 10 కిలోల బియ్యాన్ని రాష్ట్రం ఇవ్వగా, అంత్యోదయ కార్డుదారులకు కేంద్రం 35 కిలోల బియ్యం అందజేస్తున్నాయి. కార్డుల జారీకి వార్షిక ఆదాయాన్ని అర్హతగా తీసుకుంటున్నారు.



బెంగాల్‌లోని పూర్బ మేదినీపూర్ జిల్లా పన్సుకురాలో వరద బాధిత ప్రాంతాలను పరిశీలించిన సిఎం మమత

## ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాణి కుముదిని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్19:** తెలంగాణ ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి రాణి కుముదిని బాధ్యతలు స్వీకరించారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన రాణి కుముదిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి గత జూలైలో పదవీ విరమణ పొందారు. రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితంఉత్తర్వులు జారీ చేసింది.గురువారం మాసబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీగా అమె బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లపాటు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా కొనసాగనున్నారు.

## ఎంపి రఘునందన్‌రావుపై హైకోర్టు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్19:** మెదక్ ఎంపీ రఘునందన్‌రావుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సీజేకు హైకోర్టు న్యాయమూర్తి లేఖ రాశారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతకు సంబంధించి... హైకోర్టు ఇచ్చిన స్టేపై ఆగస్టు 24న మీడియా సమావేశం ఏర్పాటు చేసి న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా రఘునందన్ వ్యాఖ్యలు చేశారని న్యాయమూర్తి తన లేఖలో పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై ఆయనకు గౌరవం లేదని, ఆ వ్యాఖ్యల వల్ల న్యాయస్థానం ప్రతిష్ట మసకబారుతుందని లేఖలో పేర్కొన్నారు. హైకోర్టు జడ్జి రాసిన లేఖను సుమోటోగా తీసుకున్న సీజే ధర్మాసనం... కోర్టు ధిక్కరణ పిటీషన్‌గా ఎందుకు పరిగణలోకి తీసుకోరాదో వివరణ ఇవ్వాలంటూ రఘునందన్‌రావుకు నోటీసులు జారీ చేసింది.

## సిఎం రేవంత్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి

>> కాంగ్రెస్ హైకమాండ్ సమర్థిస్తుందా? అని ప్రశ్నించారు. హింసాత్మక వ్యాఖ్యలు చేయడం, జర్నలిస్టులపై దాడులు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రకటించిన రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ నాయకులపై నిరాధార కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడటం దుర్మార్గమన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై కాంగ్రెస్‌పార్టీ సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్న రేవంత్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్19:** సిఎం రేవంత్ అధ్యక్షతన శుక్రవారం మంత్రి వర్గ సమావేశం జరగనుంది. సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ సమావేశంలో కీలకమైన అంశాలు చర్చించనున్నారు. వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, పంటల భీమా,రైతు భరోసా,హైడ్రాకు చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్ జారీకి ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కులగణన మూడు నెలల్లోగా పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు కులగణనకు సర్వే మార్గదర్శకాలను మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించనుంది. దీంతో పాటు వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. అలాగే పంట నష్టం సాయం,కొత్త ఆర్వోఆర్ చట్టానికి ఆమోదం,కొత్తగా 200 గ్రామ పంచాయతీల ఏర్పాటు కేబినెట్ ఆమోదం తెలుపున్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 20-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.9.15
అశ్వని రా.2.42
వర్జ్యం : రా.11.07-12.33
దు.ఉ.8.30-9.19,
(2) మ.12.34-1.23
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగిన ఫలితం దక్కదు. ఆరోగ్య, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**సింహం:** పనులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. రుణ వత్తిడులు తొలుగుతాయి. వస్తులాభం.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యంతగదు. ముఖ్యమైన విషయాలలో మాత్రం పరీక్షాకాలంగావుంటుంది.

**వృశ్చికం:** జీవితభాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు..

**ధనుస్సు:** సంఘంలో గౌరవం లభిస్తుంది. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. వాహన సౌఖ్యం.

**మకరం:** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమానంతరం పనులు పూర్తి కాగలవు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జానీ మాస్టర్ గోవాలో అరెస్టు

>> వస్తున్నట్లు పోలీసులు మీడియాకు లీకులు ఇచ్చారు. దీంతో నార్సింగి పోలీసు స్టేషన్ వద్ద 50.మంది వివిధ మీడియా ఛానళ్లు, దినపత్రికలలో పని చేసే జర్నలిస్టులు, కెమెరామెన్‌ల హడావుడీ కనిపించింది. ఏ కొత్తకారు స్టేషన్‌కు వచ్చినా దాని వెంట మీడియా ప్రతినిదులు పరుగులు పెట్టారు. ఓ కారులో జానీ మాస్టర్ భార్య ఆయేషా పోలీసు స్టేషన్‌కు వచ్చి పోలీసులతో మాట్లాడి వెళ్లింది. స్టేషన్ నుంచి బయటకు వచ్చే సమయంలో ఆమెను మీడియా చుట్టుముట్టింది. జానీ మాస్టర్‌పై నమోదైన కేసుల గురించి ఆరా తీశారు. ఇందుకు ఆమె స్పందించలేదు. ఓ ఫేక్‌కాల్ వచ్చిందని, దాన్ని నిర్ధారించుకునేందుకు స్టేషన్‌కు వచ్చానని తెలిపింది. మీడియా గుచ్చిగుచ్చి ప్రశ్నలు అడుగడంతో నన్ను వెళ్లనివ్వండి లేదంటే మీపై కూడా కేసులు పెడ్తానని హెచ్చరించింది. రాత్రి 9.గంటల వరకు పోలీసు స్టేషన్ వద్ద మీడియా హడావుడీ కనిపించింది. రోడ్డు మార్గం గుండా జానీ మాస్టర్‌ను గోవా నుంచి తీసుకు వస్తున్నారని, శుక్రవారం తెల్లవారు జాము వరకు హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం అందడంతో మీడియా ప్రతినిధులు ఉసూరుమంటూ కొందరు వెళ్లిపోయారు. కొన్ని ఛానళ్ల ప్రతినిధులు పోలీసు స్టేషన్ వద్దనే విధులు నిర్వహించారు.

రెండు ప్రముఖ ఛానళ్లకు ఆయేషా తన కార్యాలయంలో ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చింది. జానీ మాస్టర్ సినీ పరిశ్రమలో, రాజకీయంలో ఎదుగుతుండడంను చూసి ఓర్వలేని వారే ఇలా ఆయనను తొక్కేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించింది. తన భర్త ఎలాంటి తప్పు చేయలేదని, కావాలనే ఇదంతా చేస్తున్నారని పేర్కొంది. అసిస్టెంట్ కొరియో గ్రాఫర్‌గా పని చేసిన యువతికి పూర్తి అండగా ఉండి, ఆమెలోని ప్రతిభను ప్రోత్సహించారని, ఆమెకు ముంబాయి ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ కార్డు ఇప్పించారని, తెలుగు ఇండస్ట్రీలో కూడా కార్డు ఇవ్వాలని పదేపదే నాభర్త, నేను ఇతర కొరియోగ్రాఫర్లను కోరామన్నారు. భయపెట్టి బలాత్కారం చేస్తే ఇన్నాళ్లు ఎందుకు మౌనంగా ఉందని? ఆమె గత ఇంటర్వ్యూలలో జానీ మాస్టర్ వల్లనే నాకు సినిమా అవకాశాలు వచ్చాయని నవ్వుతూ చెప్పిందని, ఆ సమయంలో ఆ యువతి ముఖంలో ఎక్కడా భయం కనిపించలేదన్నారు. 16.ఏళ్ల వయసులోనే బలాత్కారం చేసినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ఆధారాలుంటే బయట పెట్టాలని సవాల్ చేశారు. యువతి ఆరోపణలు నిజమని తేలితే... నేనే జానీ మాస్టర్‌ను వదిలేసి వెళ్లిపోతానని పేర్కొంది.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 19/09/2024

M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 653849
2nd Prize Rs.7000/- 29180
3rd Prize Rs.3500/-
09180 29467 33193 35323 38212
39646 40552 52089 85540 94570
4th Prize Rs.200/-
0336 0869 1266 2169 3319
3557 4835 6491 9195 9944
5th Prize Rs.100/-
2766 3146 3716 3743 3931
4224 5188 7541 8729 9536
6th Prize Rs.50/-
0004 1281 2657 4504 5898 8569
0055 1339 2791 4561 6038 8650
0203 1364 2848 4617 6215 8759
0244 1402 2883 4724 6865 8966
0307 1505 2903 4764 6871 9250
0351 1546 3194 4790 6883 9321
0480 1553 3222 4791 6893 9334
0485 1651 3389 5165 6946 9359
0501 2039 3446 5342 7035 9448
0548 2183 3450 5350 7182 9468
0741 2360 3567 5354 7329 9696
0793 2380 3608 5441 7349 9706
0811 2481 3752 5456 7497 9720
0812 2525 3753 5573 7760 9790
0987 2552 3835 5630 7992 9913
1140 2561 3996 5633 8355
1147 2592 4460 5681 8487

**SINGAM SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 206059
2nd Prize Rs.7000/- 62054
3rd Prize Rs.3500/-
03168 04495 21015 24171 38804
50881 73694 81303 88519 96013
4th Prize Rs.200/-
0633 1019 3186 5399 5518
5759 6589 7590 9361 9367
5th Prize Rs.100/-
0001 0825 2061 5596 5969
7965 8023 8664 9031 9851
6th Prize Rs.50/-
0006 1619 3641 5432 6749 8254
0280 1637 3686 5526 6939 8376
0352 1688 3702 5533 6967 8416
0362 1783 3725 5644 6978 8819
0363 2144 3771 5741 7004 8875
0719 2256 3909 5930 7519 9325
0792 2315 3932 5977 7546 9426
0902 2324 4027 6054 7560 9494
0981 2570 4329 6171 7700 9498
1033 2580 4342 6265 7736 9514
1083 2804 4958 6335 7751 9530
1105 3208 4999 6366 7836 9625
1394 3336 5056 6392 7850 9781
1421 3365 5129 6438 7857 9788
1426 3407 5146 6451 8082 9945
1543 3480 5258 6456 8237
1577 3629 5294 6605 8238

**KUIL SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 039047
2nd Prize Rs.7000/- 68987
3rd Prize Rs.3500/-
00943 17799 25633 26071 46513
68730 75717 83732 89844 98889
4th Prize Rs.200/-
0350 0579 0674 1008 1663
3081 4830 5785 5847 6506
5th Prize Rs.100/-
0601 1709 2178 2674 3746
6298 6608 7005 7457 7761
6th Prize Rs.50/-
0032 1065 2434 5003 7169 8752
0035 1092 2846 5110 7219 8800
0041 1165 2938 5332 7274 8866
0045 1286 3015 5391 7295 9030
0112 1305 3169 5442 7410 9145
0129 1492 3230 5578 7416 9458
0181 1773 3256 5810 7638 9469
0189 1845 3580 5865 7691 9508
0200 1847 3952 6005 7708 9524
0208 1850 3975 6040 7855 9556
0266 2023 4009 6118 7878 9557
0308 2052 4050 6297 8166 9634
0369 2193 4479 6357 8171 9675
0577 2217 4710 6593 8200 9861
0657 2266 4822 6609 8214 9862
0908 2339 4848 6667 8727
0915 2432 4983 6704 8749

**ROSA SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 425655
2nd Prize Rs.7000/- 51260
3rd Prize Rs.3500/-
24434 25232 56385 69822 71018
73218 87958 87974 93015 93934
4th Prize Rs.200/-
0702 1507 1639 3497 4058
4988 6239 7261 9161 9971
5th Prize Rs.100/-
1215 1396 2297 2516 4582
8028 8117 8784 9490 9833
6th Prize Rs.50/-
0009 1975 2891 5314 6916 8526
0121 2051 3074 5422 6925 8562
0199 2053 3185 5929 6963 8579
0251 2088 3191 6201 7029 8640
0563 2100 3301 6269 7079 9022
0732 2101 3416 6361 7217 9025
0761 2407 3480 6421 7300 9045
0902 2421 3949 6483 7771 9127
1146 2553 4025 6543 7829 9146
1207 2578 4144 6579 7857 9182
1476 2603 4192 6644 8230 9268
1512 2631 4243 6681 8265 9411
1606 2643 4572 6682 8269 9465
1663 2684 4613 6738 8276 9511
1700 2695 4649 6761 8331 9949
1766 2780 5112 6815 8459
1879 2880 5119 6837 8492

**DEAR SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 127988
2nd Prize Rs.7000/- 40707
3rd Prize Rs.3500/-
05591 13268 20517 52830 58431
62517 63434 79037 82073 94755
4th Prize Rs.200/-
0703 0767 2067 2229 3723
4261 4615 5745 7267 8571
5th Prize Rs.100/-
0570 0923 1983 2733 4647
5117 6412 7877 8610 9682
6th Prize Rs.50/-
0253 1525 3346 4018 5946 8325
0266 1577 3367 4093 6047 8497
0312 1601 3373 4106 6085 8576
0381 1632 3550 4149 6091 8775
0451 1881 3573 4196 6318 8777
0589 2041 3594 4311 6707 8915
0593 2245 3604 4379 6865 9013
0654 2294 3611 4570 6904 9107
0935 2295 3645 4756 6958 9110
1017 2476 3687 5225 7026 9207
1027 2783 3688 5257 7216 9518
1047 2794 3863 5268 7265 9647
1082 2820 3950 5358 7418 9949
1122 2826 3956 5574 7466 9964
1283 2904 3971 5723 7592 9974
1412 2985 3990 5869 7957
1468 3322 4007 5872 8193

**THANGAM SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 517546
2nd Prize Rs.7000/- 26925
3rd Prize Rs.3500/-
07032 08820 31541 34737 56811
58682 63468 65204 81173 88611
4th Prize Rs.200/-
0190 2361 2655 2701 3775
4565 5834 6817 7332 8606
5th Prize Rs.100/-
0013 1031 1237 2363 3596
5716 7221 7278 7563 9836
6th Prize Rs.50/-
0007 1424 3527 5167 6569 8088
0037 1448 3694 5295 6721 8231
0045 1500 3872 5335 6787 8340
0267 1761 3949 5407 6813 8453
0269 1764 3961 5691 6910 8509
0276 1893 4082 5756 6979 8659
0604 2084 4149 5815 7000 8686
0652 2142 4382 5853 7014 8701
0658 2256 4525 5912 7043 8736
0780 2257 4543 5937 7088 8799
0871 2470 4556 6094 7150 8834
0874 2515 4771 6179 7422 8922
0943 2908 4977 6291 7664 8959
1141 2977 4978 6457 7693 9011
1175 3080 5056 6472 7762 9329
1221 3424 5080 6506 7828
1317 3460 5086 6515 7854

## THE GOVERNMENT OF BODOLAND

Results of 19/09/2024

M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 616134
2nd Prize Rs.7000/- 73886
3rd Prize Rs.3500/-
02557 05433 22731 32680 48107
58851 72230 87557 89634 94390
4th Prize Rs.200/-
0046 0254 0310 1325 1326
1489 2126 3493 4215 7831
5th Prize Rs.100/-
0171 3279 3694 5520 6038
7744 7749 8125 8181 9333
6th Prize Rs.50/-
0078 2115 3656 5525 6662 9261
0255 2117 3687 5530 6696 9323
0370 2144 3688 5559 6905 9360
0482 2207 3726 5573 7065 9363
0542 2319 3763 5581 7293 9453
1154 2364 3772 5647 7365 9482
1156 2417 3824 5676 8109 9513
1223 2447 4041 5705 8410 9556
1241 2460 4494 5827 8574 9707
1350 3003 4504 5885 8581 9723
1397 3075 4664 6034 8709 9725
1432 3082 4685 6138 8846 9798
1480 3095 4704 6214 8875 9897
1497 3320 4797 6241 8916 9900
1615 3385 5361 6301 9054 9927
1964 3446 5472 6547 9175
2037 3524 5523 6557 9235

**NALLANERAM SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 943302
2nd Prize Rs.7000/- 56192
3rd Prize Rs.3500/-
05287 13508 13743 14873 22336
31138 42607 82735 97687 99233
4th Prize Rs.200/-
0022 0189 0572 2624 3753
5670 5938 6339 6777 9418
5th Prize Rs.100/-
0045 3171 3791 3866 4420
4421 4690 5447 7398 8579
6th Prize Rs.50/-
0046 1939 3301 4566 6674 8508
0533 2007 3317 4751 6710 8757
0570 2034 3343 4966 6760 8995
0700 2217 3656 5049 6838 9069
0908 2304 3678 5133 6881 9167
0931 2327 3684 5207 7181 9248
1113 2331 3752 5218 7219 9273
1226 2374 3804 5229 7634 9275
1280 2473 3882 5250 7732 9286
1337 2523 4238 5256 7788 9423
1340 2685 4250 5363 7857 9432
1697 2803 4300 5423 7925 9475
1717 2804 4354 5584 7985 9719
1817 2863 4355 6132 8000 9732
1835 2956 4399 6400 8077 9932
1900 3138 4514 6634 8081
1916 3265 4565 6662 8148

**KUMARAN SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 664719
2nd Prize Rs.7000/- 85618
3rd Prize Rs.3500/-
10471 14505 20415 64908 65467
67165 67358 71589 75664 86663
4th Prize Rs.200/-
0605 1110 1133 1683 1731
3966 5335 5645 6455 7445
5th Prize Rs.100/-
0725 1464 1992 2910 3730
4911 6532 6646 8868 9158
6th Prize Rs.50/-
0133 1794 4192 5902 8114 9104
0149 1802 4226 6102 8206 9159
0245 1928 4229 6225 8223 9222
0375 2070 4253 6341 8247 9246
0533 2072 4388 6394 8340 9288
0560 2089 4467 6757 8490 9316
0620 2156 4507 6972 8504 9320
0781 2234 4705 7092 8705 9332
0914 2297 4869 7332 8721 9431
0922 2388 4987 7356 8750 9456
0932 2399 5075 7518 8790 9645
1082 2821 5159 7556 8836 9651
1117 2945 5286 7583 8862 9807
1362 3000 5380 7617 8866 9830
1406 3154 5431 7655 8928 9926
1425 3210 5688 7976 8979
1442 3764 5887 7980 9087

**VISHNU SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 563470
2nd Prize Rs.7000/- 17550
3rd Prize Rs.3500/-
08840 29726 40178 43211 54734
62101 66556 77706 81604 97737
4th Prize Rs.200/-
0082 0394 3092 3973 4510
4644 4725 4947 5898 8548
5th Prize Rs.100/-
0045 0777 2319 2426 6251
6404 6582 7388 8791 9553
6th Prize Rs.50/-
0702 1756 3659 5854 7172 8148
0731 1913 3663 5991 7212 8340
0732 2313 3721 6039 7239 8460
0761 2545 3724 6135 7247 8552
0808 2770 3780 6146 7271 8559
0838 2910 3794 6242 7287 8573
0982 2987 3817 6260 7377 8619
1003 3012 3884 6307 7426 8673
1119 3022 4347 6407 7628 8718
1191 3082 4616 6489 7686 8918
1336 3266 4686 6510 7689 9010
1382 3282 4828 6545 7727 9383
1386 3382 4998 6610 7766 9657
1434 3471 5212 6686 7859 9711
1580 3550 5456 6712 7956 9801
1705 3594 5614 6766 8011
1740 3608 5818 6910 8046

**SWARNALAXMI SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 237503
2nd Prize Rs.7000/- 48316
3rd Prize Rs.3500/-
15602 26103 26987 59210 59552
61263 72722 83643 94200 94274
4th Prize Rs.200/-
0334 1403 2002 2224 3382
3557 5244 7032 9751 9920
5th Prize Rs.100/-
1192 2303 4339 4954 6257
8304 9346 9420 9523 9565
6th Prize Rs.50/-
0068 1255 3564 5493 7410 8700
0089 1260 3583 5577 7465 8791
0110 1539 3658 5858 7475 8985
0120 1554 3670 5896 7577 9121
0167 1784 3803 5924 7814 9160
0182 1809 3895 6104 7837 9196
0242 1952 3993 6206 7898 9241
0462 2117 3998 6312 8086 9300
0463 2508 4057 6358 8129 9407
0584 2618 4405 6410 8156 9491
0611 2629 4406 6791 8158 9627
0811 2851 4687 6865 8288 9651
0862 2882 4688 7054 8302 9703
0926 2960 4819 7245 8523 9930
0952 3274 5259 7268 8608 9987
0964 3279 5460 7298 8638
1170 3511 5461 7362 8647

**LION SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 371713
2nd Prize Rs.7000/- 25371
3rd Prize Rs.3500/-
14709 25988 36585 47917 58424
58864 69197 71380 82495 93168
4th Prize Rs.200/-
1179 1851 2200 2766 4363
5070 5109 8638 8984 9366
5th Prize Rs.100/-
0011 2527 2934 3611 3752
3855 3864 6222 8471 8832
6th Prize Rs.50/-
0052 1679 2939 4316 6059 7759
0062 1726 2948 4325 6386 7865
0108 1755 3097 4389 6389 7889
0135 1959 3130 4562 6396 7955
0330 2024 3356 4689 6400 8104
0719 2036 3408 4697 6769 8310
0739 2238 3519 4835 6900 8482
0765 2245 3606 4893 6924 8565
0865 2258 3643 4934 6974 8791
0887 2404 3692 5170 7013 8921
1159 2422 3713 5213 7091 9065
1264 2454 3724 5239 7099 9067
1355 2551 3744 5477 7161 9493
1517 2632 3813 5661 7543 9569
1521 2716 3941 5664 7576 9854
1580 2780 3943 5932 7738
1660 2871 4102 5938 7758



# సిఎం సహాయ నిధికి సింగరేణి భారీ విరాళం

## రేవంత్‌కు రూ.10.25 కోట్ల చెక్ అందజేత

### కూనంనేని విరాళం రూ.2.50 లక్షలు

### రూ.25 లక్షల చెక్‌ను అందజేసిన ఆదిశేషగిరిరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. గురువారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖులు,సంస్థల ప్రతినిధులు విరాళాలు అందజేశారు. సిఎం సహాయ నిధికి సింగరేణి సంస్థ యాజమాన్యం భారీ విరాళం ప్రకటించింది. వరద బాధితుల సహాయర్థం ప్రకటించిన రూ.10కోట్ల 25లక్షల 65వేల 273ను చెక్ రూపంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సిఎం రేవంత్‌కు చెక్‌ను సంస్థ ఎండీ బలరాం,ఎమ్మెల్యే,కార్మిక సంఘాల నేతలు అందజేశారు. రూ.25లక్షల విరాళంగా ఫిల్మ్‌నగర్ కల్చరర్ సెంటర్ అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఎఫ్ఎన్‌సిసి ప్రెసిడెంట్ ఘట్టమనేని ఆదిశేషగిరిరావు చెక్‌ను అందజేశారు.సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గొప్ప మనసు చాటుకున్నారు. వరద బాధితుల సహాయార్థం తన నెల జీతం రూ.2లక్షల 50వేలు విరాళంగా ప్రకటించారు. గురువారం సిఎం రేవంత్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కూడా వెంట ఉన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి కుమారి అంటీ కూడా రూ.50వేలు అందజేశారు.

### 25న బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో..

## ఇంటిగ్రేషన్ ఆఫ్ సైన్స్, స్పిరిచ్యువాలిటీ సదస్సు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వర్య విశ్వ విద్యాలయ ఆధ్వర్యంలో ఈ నెల 25న 'ఇంటిగ్రేషన్ ఆఫ్ సైన్స్ అండ్ స్పిరి చ్యువాలిటీ.. ద సోర్స్ ఆఫ్ ఇన్ఫినిటి పాసిబిలిటీస్' అంశంపై సదస్సు నిర్వ హిస్తున్నట్లు శాంతి సరోవర్ డైరెక్టర్ బికె కుల్దీప్ వెల్లడించారు. హైదరాబాద్ గచ్చి బౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ వేదికగా ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరిగే ఈ సదస్సులో శాస్త్ర పరిశోధన, ఆధ్యా త్మికత, జ్ఞానంతోపాటు ప్రస్తుత సమాజంలో ప్రతీరోజూ ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనే అంశంపై సానుకూల పరిష్కార మార్గాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

జ్ఞానంతో కూడిన మేథోసంపత్తిని సమస్త మానవాళికి వ్యాపింపజేయడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. సదస్సుకు సంబంధించిన మరిన్ని వివరాలకు సిస్టర్ శోభను 9393074058 మొబైల్ నంబరులో సంప్రదించాలని ఈ సందర్భంగా కుల్దీప్ కోరారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ నం. 23-LC- 24-25-Sr. DEE-M -HYB & 24-OEW -24-25-Sr. DEE-M-HYB.** PUB/0931/24

Sr.DEE/M/HYB భారత రాష్ట్రపతి తరపున క్రింది టెండర్‌లకు ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేదీ : 15.10.2024 మ.15:00 గం. బిడ్డర్‌లు తమ ఒరిజినల్/ సవరింపు బిడ్స్‌ను ముగింపు తేదీ, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండర్‌కు చేతి ఆఫర్‌లు అనుమతించబడవు. అటువంటి చేతి ఆఫర్‌లు వచ్చినా పట్టించుకోవడం జరగదు.

క్ర.సం. 1 పని వివరణ : టెండర్ నం. 23-LC-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్ : SC-DHNE సెక్షన్ : ఇంటర్ లాకింగ్ యొక్క 1) MQN-DKC స్టేషన్‌ల మధ్య 131/00-100 కి.మీ వద్ద LC గేట్ నం.70. 2) KQQ-పెరూర్ స్టేషన్‌ల మధ్య 154/400-500 కి.మీ వద్ద LC గేట్ నం. 84. 3) WPR-SRNR స్టేషన్‌ల మధ్య 171/800-900 కి.మీ వద్ద LC గేట్ నం.93. 4) WPR-SRNR స్టేషన్‌ల మధ్య 173/900-174/0 కి.మీ వద్ద LC గేట్ నం.94-విద్యుత్ సంబంధిత ఏర్పాట్లు. 5) టైప్-1 యొక్క కలయిక 7వ BN/RPSF/ Mly వద్ద M/s. క్వార్టర్స్ 18 యూనిట్‌లు 9 యూనిట్‌లలోకి విద్యుత్ సంబంధిత ఏర్పాట్లు. సుమారు వెల: (రూ) 34,34,782/-. బయానా : రూ. 68,700/-. పూర్తి చేయు కాలం : 6 నెలలు. ముగింపు తేదీ: 15.10.2024.

క్ర.సం. 2 పని వివరణ : టెండర్ నం. 24-OEW-24-25-Sr.DEE-M-HYB:హైదరాబాద్ డివిజన్ : CH-LGD లో పాత మరియు కొత్త MOT లో HVAC ... సుమారు వెల: (రూ.) 1,23,23,862/-. బయానా : రూ.2,11,600/-. పూర్తి చేయు కాలం : 9 నెలలు. ముగింపు తేదీ : 15.10.2024.

వెబ్‌సైట్ వివరాలు www.ireps.gov.in టెండర్ పూర్తి వివరాలు ... Sr.DEE/M/HYB, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071 ... 

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/హైదరాబాద్

ఇ-టెండర్ ప్రకటన నం : **07/2024-25/Sr.DEE/TR/HYB** PUB/0932/24

భారత రాష్ట్రపతి తరపున Sr.DEE/TR/HYB టెండర్ నం. 07/2024-25/Sr.DEE/TR/HYB కు ... ఇ-టెండర్ కోరుతున్నారు. ముగింపు తేదీ: 10.10.2024 15.00గం. ...

క్ర.సం. 1 పని వివరణ : టెండర్ నం. 07/2024-25/Sr.DEE/TR/ HYB: హైదరాబాద్ డివిజన్ : SC-DHNE సెక్షన్ : LC గేట్ నెం. 70, 84, 93 & 94 LC గేట్‌ల యొక్క ఇంటర్‌లాకింగ్ - విద్యుత్ TRD ఏర్పాట్లు. సుమారు వెల (రూ): 19,64,047.49/-. బయానా (రూ) : 39,300.00/-. పూర్తి చేయు కాలం : 06 నెలలు. ముగింపు తేదీ : 10.10.2024.

వెబ్‌సైట్ వివరాలు www.ireps.gov.in టెండర్ పూర్తి వివరాలు ... Sr.DEE/Tr/HYB, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500025 ...

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ట్రాక్షన్)/హైదరాబాద్

**టెండర్ ప్రకటన** PUB/0933/24

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ /సౌత్ డివిజన్, ... ఇ-టెండర్ ... 14.10.2024 15.00 గం. ...

క్ర.సం. 1 టెండర్ నం.: N-SG-36-2024-25-NED-18 : తేది : 19.09.2024. పనిపేరు : నాందేడ్- 03 నుండి 720m స్టైబుల్ లైన్ ... లైన్-02 యొక్క పొడిగింపు, కాటన్ లూప్-01 (PF-04) కొరకు 30m & ఓవర్ ... సుమారు విలువ : (రూ) 1,56,53,997/-. ... (రూ) : 2,28,300/-. పూర్తి చేయు కాలం : 12 నెలలు. టెండర్ ఫారం ధర (రూ) నిల్.

మైన వెబ్‌సైట్ ... 14.10.2024 15.00గం. ...

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/నాందేడ్

A1196

తరువాతి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు దాఖలుకొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ల ద్వారా సంప్రదించండి.


# వ్యవసాయ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యత

### ఢిల్లీలో ప్రపంచ ఆహార సదస్సులో వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** వ్యవసాయ, అనుబంధ ప్రాసెసింగ్ యూనిట్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో గురువారం జరిగిన ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు తెలంగాణ అనుకూలంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ముందుక వచ్చే ఔత్సాహిక ప్రారిశ్రామిక వేత్తలకు తమ ప్రభుత్వం వివిధ రాయితీలు, సబ్సిడీలు వంటి సౌకర్యాలను కల్పిస్తోందని వివరించారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ ఛైర్మన్ యూసుఫ్ అలీ, మోనిన్ ఇండియా ఎండీ జెర్మైన్ అరోద్, బిఎల్ ఆగ్రో ఎండీ నవనీత్ రవికర్‌లతో పాటు, పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో లభ్యమయ్యే అవకాశాలను గూర్చి వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించేందుకు రాష్ట్రానికి రావాలని పారిశ్రామిక వేత్తలను అహ్వానించారు. కాగా ఈ ప్రపంచ ఆహార సదస్సు సందర్భంగా భారత్ మండపంలోని హాల్ నెంబరు 2లో ఏర్పాటు చేసిన తెలంగాణ వెవిలియన్ను మంత్రి సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన రాష్ట్రానికి చెందిన పలు స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఢిల్లీలో డెలాయిట్ ఇండియా నిర్వహిస్తున్న గ్రోత్ విత్ ఇంపాక్ట్-గవర్నమెంట్ సమ్మిట్‌లో పాల్గొని లీడర్స్ టాక్ సెషన్లో భాగంగా వికసిత్ తెలంగాణ అంశంపై తుమ్మల ప్రసంగించారు.



# నేడు ఎస్ఎల్‌బిసి టన్నెల్ పరిశీలనకు వెళుతున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** ఎస్ఎల్‌బిసీ సొరంగం పనులను పరిశీలించేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నల్లగొండలో పర్యటించనున్నారు. అమెరికాలోని రాబిన్‌సన్ సంస్థ నూతన టెక్నాలజీని వాడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాల్లో ఎస్ఎల్‌బిసి పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఖర్చుకు వెనుకాడేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. అయితే మరోవైపు... నూతన టెక్నాలజీతో ఖర్చు భారీగ పెరిగే అవకాశం ఉంటుందని అధికార వర్గాలు వెల్లడించాయి. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశంలో ఎల్‌బిసి అంశంపై చర్చ జరగనుంది. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రాజెక్టుపై వివక్ష చూపిందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.మంత్రులు ఎస్ఎల్‌బిసి టన్నెల్ పరిశీలన తర్వాత నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష చేస్తారని, నల్లగొండ జిల్లా దశ మారనుందని పేర్కొన్నారు.

# ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ వైద్యమండలి రిజిస్ట్రేషన్ రద్దు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 19:** ఆర్జీకర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్‌పై మరింతగా ఉచ్చుబిగుస్తోంది. పశ్చిమబెంగాల్ వైద్యమండలిగురువారం డాక్టర్ సందీప్‌ఘోష్ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసింది. 31 ఏళ్ల ట్రైనీ లేడీ డాక్టర్‌పై హత్యాచారం కేసుతోపాటు ఆర్థిక అవకతవకలపై దర్యాప్తుచేస్తున్న సిబిఐ ఆయనను అరెస్టుచేసింది. ఈనేపథ్యంలో సిబిఐ కస్టడీలో ఉన్న డాక్టర్ సందీప్‌ఘోష్‌ను రిజిస్టర్డ్‌మెడికల్‌ప్రాక్టీషనర్ల జాబితానుంచి తొలగించినట్లు డబ్ల్యుబిఎంసి వెల్లడించింది. బెంగాల్ వైద్యచట్టం 1914 నిబంధనలప్రకారం ఆయన లైసెన్స్ రద్దుచేసామని వెల్లడించింది. గతంలోనే ఐఎంఎ బెంగాల్‌మెడికల్ కౌన్సిల్‌ను ఘోష్ రిజిస్ట్రేషన్ రద్దుచేయాలనికోరింది. ఈనెల ఏడవ తేదీ ఘోష్‌కు షోకాజ్ నోటీసు జారీచేసింది. ఆయన రిజిస్ట్రేషన్‌ను ఎందుకు రద్దుచేయకూడదో మూడురోజుల్లోగా వివరణ ఇవ్వాలనికోరింది. అయితేప్రస్తుతం సిబిఐ కస్టడీలో ఉన్న సందీప్‌ఘోష్ ఈనోటీస్‌కు స్పందించలేదు. ఈ నేపథ్యంలో బెంగాఇల్ వైద్యచట్టం నిబంధనలప్రకారం ఆయన రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసినట్లు డబ్ల్యుబిఎంసి వెల్లడించింది. కాగాట్రైనీడాక్టర్ హత్యాచారంకేసుకు సంబంధించి దర్యాప్తును తప్పుదోవ పట్టించారని అభియోగాలున్నాయి. తాలాపోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మొండల్ కేసును ఎలా రాయాల్సింది, దరానయప్తు ఎలా ముందుకెళ్లాలో కూడా మండల్‌కు సందీప్ సూచనలుచేసినట్లు సిబిఐ కూడా అభియోగాలునమోదుచేసింది. ఇద్దరూ కలిసి నేరం తక్కువచేసి చూపించడం కప్పిపుచ్చేందుకు యత్నించడం వంటివిచేసారని ఆరోపించింది. అంతేకాకుండా ఘోష్ పాలిగ్రాఫ్ టెస్టుల్లోకూడా మోసపూరిత సమాధానాలు ఇచ్చినట్లు తేలింది. సిఎఫ్ఎస్ఎల్ ఈమేరకు నివేదిక ఇచ్చినట్లు సిబిఐ అధికారులు చెపుతున్నారు.



# నర్సింగ్ విద్యార్థి శృతిది ఆత్మహత్యే



శృతి(ఫైల్)

### తేల్చిన గచ్చిబౌలి పోలీసులు

### ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో ప్రాణత్యాగం

### నిందితుడు జీవన్‌పాల్‌ను అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 19, ప్రభాత వార్త:** గచ్చిబౌలి రెడ్‌స్టోన్ హోటల్‌లో మృతి చెందిన నర్సింగ్ విద్యార్థి శృతిది ఆత్మహత్యేనని గచ్చిబౌలి పోలీసులు తేల్చారు. ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని, ప్రియుడు జీవన్‌పాల్ పెళ్లికి నిరాకరించడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోది. ఈ మేరకు శృతి ప్రియుడు జీవన్‌పాల్‌ను పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన గోల్ల శృతి(22) డ్రైవింగ్ నేర్చుకునే సమయంలో డ్రైవింగ్ స్కూల్‌లో పనిచేసే యువకుడు జీవన్‌పాల్‌తో పరిచయం ఏర్పడి ఇద్దరు ప్రేమించుకున్నారు. ఈనెల 14న శృతి, జీవన్‌పాల్, స్నేహితులు మౌనిక, వెంకటేష్‌లతో కలిసి రెడ్‌స్టోన్ హోటల్‌లో రెండు గదులు తీసుకొని ఉన్నారు. ఆదివారం రాత్రి నలుగురు కలిసి మద్యం సేవించగా, ఆ సమయంలో పెళ్లి చేసుకోవాలని జీవన్ పాల్‌ను పెళ్లి శృతి అడిగింది. జీవన్‌పాల్ నిరాకరించడంతో ఘర్షణ చోటుకుంది. అప్పుడే జీవన్ పాల్‌కు మరో ఇద్దరు యువతుల నుంచి ఫోన్ వచ్చింది. దీనిపై శృతి నిలదీయగా, తాను పెళ్లి చేసుకోనని తెగేసి చెప్పాడు. దీంతో మనస్తాపానికి గురైన శృతి మరో గదికి వెళ్లి తలుపు వేసుకుంది. కొద్దిసేపటి తరువాత స్నేహితులు తలుపుకొట్టగా శృతి తలుపుతీయలేదు. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు శృతి పడుకున్న గదితలుపు ఎంతసేపు కొట్టినా తీయకపోవడంతో వారు రిసెప్షన్‌కు సమాచారం అందించగా, మాస్టర్‌కీతో తలుపుతీశారు. లోపలికి వెళ్లిన వారికి గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని శృతి ఆత్మహత్య చేసుకొని కనిపించింది. గచ్చిబౌలి పోలీసులు శృతి ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు గుర్తించారు. నిందితుడు జీవన్‌పాల్ మీద బిఎన్ఎస్ఎస్ 108 సెక్షన్ నమోదు చేసిన పోలీసులు అరెస్టుచేసి

# జానీమాస్టర్‌పై కఠిన చర్యలు తప్పవు

### రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శారద

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** సినీ పరిశ్రమలో ఓ అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై ప్రముఖ సినీ కిరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయింది. జానీ మాస్టర్‌పై కఠిన చర్యలు తప్పవని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద స్పష్టం చేశారు. బాధిత మహిళలకు పోలీసులు భద్ర కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. బాధిత అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ మహిళా సంఘాల నాయకులతో కలిసి హైదారబాద్‌లోని కార్యాలయంలో మహిళా కమిషన్‌ను కలిశారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, మతం మార్చుకుని పెళ్లి చేసుకోవాలని బలవంతం చేశాడని ఫిర్యాదు చేశారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - I AT HYDERABAD**
**O.A.No.: 173 of 2024**

BETWEEN
State Bank of India,
SARB-II, Chikkadapally, Hyderabad.
Rep by its Chief Manager .....APPLICANT
AND
Mr. Gumbarthi Jaya Babu .....DEFENDANT
To
1) Mr. Gumbarthi Jaya Babu, S/o Late Mr. Gumbarthi Ashok, Aged 34 years, Occ.: Service, 1-8-718/1,Veg Market, Nallakunta, Hyderabad - 500 044.

Please take notice that the above O.A. is filed against you for recovery of amount of Rs.24,90,615/- and the same is posted to 14-10-2024 for your appearance at 10.30 a.m. You may appear either in person or through an advocate before the said court on the said date, failing which, the matter will be decided ex-parte.

(By DRT-I, Hyderabad Order)

Date: 15-09-2024
Sd/- (Mr. A. M. Kiran Kumar) Advocate,
Flat No.: 203, Anitha Apartments, 3-4-529/5,
Narayanaguda, Hyderabad-500 029. COUNSEL FOR APPLICANT

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్
భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ
బహదూర్ షా జఫర్ మార్గ్,
న్యూఢిల్లీ-110002

ప్రకటన సంఖ్య: 37/2024

కన్సల్టెంట్‌ను అద్దె ప్రాతిపదికన తీసుకొనుట-మాలవియా మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం (కాంట్రాక్చువల్ బేసిస్‌పై)

మాలవియా మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం కన్సల్టెంట్ ఉద్యోగానికి కాంట్రాక్చువల్ పద్ధతిన అద్దె ప్రాతిపదికన పై యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC), న్యూఢిల్లీ వారు ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నారు.

| ఉద్యోగం టైటిల్ | ఉద్యోగాల సంఖ్య | వేతనం రేంజ్ |
|---|---|---|
| కన్సల్టెంట్-మాలవియా మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం (MM TTP) | 01 | రూ.50,000/- |

అర్హతా ప్రమాణం, విద్యార్హత, ఆన్‌లైన్ దరఖాస్తు మరియు ఇతర వివరాలు www.ugc.ac.in/jobs నుండి పొందవచ్చును.

ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ ప్రచురణ తేదీ నుండి 15 రోజులు.

CBC 21205/12/0005/2425

భారత ప్రభుత్వం
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ
డైరక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్
తేది : 20వ సెప్టెంబర్ 2024
"అంతిమ క్షణాలలో వున్న రోగులకు ప్రాణాధార ఆసరాను ఉపసంహరించుట" పై మార్గదర్శక ముసాయిదా
రిఫరెన్స్ నం.Z-28020/13/2024-SAS-II

ది డైరక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ MOHFW ఇటీవల "అంతిమ క్షణాలలో వున్న రోగులకు ప్రాణాధార ఆసరాను ఉపసంహరించుట" పై ఒక ముసాయిదా మార్గదర్శకం రూపొందించారు. ఆ మార్గదర్శకాలు ఈ విధంగా ఉద్దేశించబడినవి.

- రోగి బాధను బాగా తగ్గించడం : అంతిమ ఘడియలలో వున్న రోగులకు అనవసరమైన వేదన తప్పించటానికి సాధమైనంత జాగరూకత నిశ్చయంగా తీసుకోవడం మరియు కోల్కొనే నమ్మకం లేని ప్రాణాన్ని పొడిగింపచేయటం.
- రోగి యొక్క స్వతంత్రతను గౌరవించడం : ఆరోగ్య సంరక్షణ వృత్తిదారులు, రోగులు, మరియు కుటుంబాల మధ్య అంతిమ కోర్కెల విషయమై స్పష్టమైన సమాచారం ప్రోత్సాహించడం.
- ఆర్థిక భారాన్ని తగ్గింపచేయడం : తిరిగి కోల్కోవడానికి మంచి అవకాశాలతో రోగులకు వనరులను మళ్ళించటానికి సమ్మతించడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తగ్గింవ చేయటం.
- మానసిక ఉద్వేగ ఒత్తిడి బాగా తగ్గింపచేయడం : ప్రాణం పోయేముందు ఆఖరి చింతల ఎంపికల విషయమై కుటుంబాలతో కఠిన సంభాషణలతో వ్యవహరించకుండా వుండేటట్టు ఆరోగ్య సంరక్షణ వృత్తిదారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించుట.
- వనరుల కేటాయింపులో ఆశావాదంతో : విమర్శనాత్మక జాగ్రత్తల జోక్యాల కారణంగా ప్రయోజనం పొందే రోగులకు ICU పడకల ప్రాధాన్యత ఇవ్వగలగటం.

ఈ విషయం సాధారణ ప్రజానీకం యొక్క ఆరోగ్యానికి సంబంధించినది కాబట్టి, 20వ అక్టోబరు 2024 వరకు వ్యాఖ్యలు ఆహ్వానించడమైనది. మంత్రివర్గపు హెల్త్ పోర్టల్‌పై ముసాయిదా మార్గదర్శకాలు అందుబాటులో ఉన్నాయి.
https://main.mohfw.go.in/sites/default/files/Guidelines%20for%20withdrawal % 20 of % 20 Life % 20 Support.pdf.
మరియు
https://dghs.gov.in/Uploaddata/Guidelines%20for%20 withdrawal%20of%20Life%20 Support % 2014624.pdf.
మీ వ్యాఖ్యలను commentswols@gmail.comకు పంపవచ్చును.

సం/- అసిస్టెంట్ డైరక్టర్ జనరల్ Dte,GHS, MOHFW

CBC-17135/11/0011/2425


# కాంగ్రెస్ నేతలతో కలిసి పోలీసులు మాపై దాడులు

### డిజిపికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** వీపు చింతపండు అయితదని సిఎం రేవంత్‌రెడ్డి అంటున్నారు. నాలుక మంచి గుంటే వీపు మంచి గుంటుంది. మేము తిరగబడితే ముఖ్యమంత్రి వీపే చింతపండు అవుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

బిఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఇందులో కిందిస్థాయి పోలీసుల పాత్ర ఉందని ఆరోపిస్తూ డిజిపి జితేందర్‌కు గురువారం ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్,వేముల ప్రశాంత్‌రెడ్డి,కౌశిక్‌రెడ్డిలతో కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ నేతలతో కలిసి పోలీసులు ఈ దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుందని, సిఎం రేవంత్ నోరు అదుపులో పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు.

# డ్రగ్స్ అమ్ముతున్న ఇంజినీరింగ్ విద్యార్థుల అరెస్టు

### మాదాపూర్‌లో గ్రా. 30 ఎల్ఎస్‌డి స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఉన్నత చదువులు చదువుతున్న ముగ్గురు విద్యార్థులు సులభంగా డబ్బు సంపాదించడం, జల్సాల కోసం పెడదోవ పట్టారు. ఇంజనీరింగ్ చదువుతూ ఈజీ మనీకోసం డ్రగ్స్ అమ్మడం ప్రారంభించారు. హైటెక్‌సిటీ పరిధిలోని మాదాపూర్ ఐటి కారిడార్‌లో డ్రగ్స్ అమ్ముతున్న ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులను గురువారం ఎక్సైజ్ డిటిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 30 గ్రాముల ఎల్ఎస్‌డి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్‌లో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చెన్నై నుంచి నగరానికి వచ్చి ఇంజనీరింగ్ చదువుతున్న చరణ్ తేజ్ తన తోటి ఇంజనీరింగ్ విద్యార్థులు కౌషిక్ తూబోటి, సయ్యద్ సర్ఫరాజ్‌లతో కలిసి ఈజీ మనీ కోసం డ్రగ్స్ అమ్మడం ప్రారంభించారు. చెన్నైకి చెందిన అరుణ్ రాజ్ వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి హైటెక్‌సిటీ పరిధిలో విక్రయించసాగారు. జూబ్లీహిల్స్, మాదాపూర్ పరిధిలోని రోడ్ నెంబరు 37లో ఎల్ఎస్‌డి డ్రగ్స్ అమ్ముతుండగా ముగ్గురు విద్యార్థులను ఎక్సైజ్ డిటిఎఫ్ ఇన్స్‌పెక్టర్ శిరీష బృందం అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 30 ఎల్ఎస్‌డి డ్రగ్స్‌ను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ 70వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కాగా వీరికి డ్రగ్స్ సరఫరా చేసిన చెన్నైకి చెందిన అరుణ్ రాజ్ పరారయ్యాడు. ఈమేరకు నిందితుల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్ పట్టుకున్న ఇన్స్‌పెక్టర్ శిరీష, కానిస్టేబుల్ నయిముద్దీన్, కయాముద్దీన్, మౌనికలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ అనీల్‌కుమార్‌రెడ్డిలు



పోలీసుల అదుపులో నిందితులు





వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

**ఎంపిక విధానం**

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమీకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.
అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

కోర్సు కాల పరిమితి: 9 నెలలు
క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు
ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.
స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ

వార్త

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.

-జాన్ స్టువర్ట్ మిల్

## మరుభూమిని తలపిస్తున్న మధ్యప్రాచ్యం!

పశ్చిమాసియా ప్రాంతంలో చెలరేగుతున్న యుద్ధకాండ ఇప్పట్లో ఆరేటట్లు కనిపించడం లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించినప్పటినుంచి గల్ఫ్‌దేశాల్లో అలజడి ప్రారంభం అయింది. అలాగే మధ్యప్రాచ్యంలోని దేశాల్లోకూడా ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. ప్రత్యేకించి ఇజ్రాయిల్ అటు గాజాస్ట్రిప్‌పైనా, ఇటు లెబనాన్‌పైనా చేస్తున్న దాడులు చూస్తుంటే ఈ నరమేధం ఇంకెనాళ్లు కొనసాగుతుందన్న భయాందోళనలు పెరుగుతున్నాయి. అత్యాధునిక వ్యవస్థలతో ఇజ్రాయెల్ శత్రుకోటను ఛేదించి మరీ దాడులుచేస్తోంది. ఇపుడు తాజాగా హెజ్బొల్లా కేడర్‌ను మొత్తం ధ్వంసంచేసే లక్ష్యంతో అటు పేజర్లు, ఇటు వాకీటాకీలు సైతం పేల్చేసి వేలాదిమందిని ఆసుపత్రులపాలుచేసింది. దీనికితోడు సౌరవ్యవస్థను కూడా వినియోగించేవీలులేకుండా ఛేదించి హెజ్‌బొల్లాను అచేతనం చేయడంలో సఫలీకృతం అయింది. లెబనాన్ సరిహద్దుప్రాంతంలో హెజ్బొల్లాచేసిన దాడుల్లో ఇజ్రాయిల్ పౌరులు మరణించినప్పటినుంచి అటు గాజాపైనా, ఇటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపైనా ఇజ్రాయెల్ భీకర దాడులుచేస్తున్న మాట నిజమే. శత్రువులు ఎక్కడ నక్కి ఉన్నప్పటికీ వెంటాడి వెంటాడి హతమార్చడం ఇజ్రాయిల్ వేగులకు వెన్నతో పెట్టిన విద్య. ఈ దాడుల వెనుక అత్యంత పటిష్టమైన ఇజ్రాయిల్‌రహస్య ఇంటెలిజెన్స్ విభాగం మొస్సాద్‌తోపాటు యహిదషమోనే మతాయిమ్ అలియాస్ యూనిట్ 8200 పనిచేసింది. కేవలం ఇలాంటిదాడులను లిప్తకాలంలో ఛేదించే వ్యవస్థలనుకలిగి ఉన్న దేశంగా ఇపుడు ఇజ్రాయెల్ కొనసాగుతోంది. అమెరికా, బ్రిటన్ నిఘా వ్యవస్థలకున్న సామర్థ్యంతో ఈ వ్యవస్థపనిచేస్తోంది. సైబర్ డిఫెన్స్, అంతర్జాతీయంగా సమాచార సేకరణ మాత్రమే చేస్తుంది. ప్రత్యేకించి హ్యాకింగ్, ఎన్‌క్రిప్షన్, నిఘా వంటి వాటిలో శిక్షణ పొందిన మెరికల్లాంటి యువకులు ఈ బాధ్యతల్లో నిమగ్నం అయి ఉంటారు. ఇరాన్ అణుకేంద్రాన్ని చిందరవందరచేసి సెంట్రిఫ్యూజ్‌లను ధ్వంసంచేసిన స్టక్స్‌నెట్ ఈబృందం అభివృద్ధిచేసిందేనని చెపుతారు. అయితే హమాస్ గత ఏడాది అక్టోబరులో చేసిన దాడుల సమాచారం ముందస్తుగా సేకరించడంలోమాత్రం విఫలం అయింది. అయితే వెనువెంటనే కోలుకుని హెజ్‌బొల్లా స్థావరాలపై విరుచుకుపడటం ప్రారంభించింది. లెబనాన్ కేంద్రంగా పనిచేసే మిలిటెంట్ స్థావరాలను ధ్వంసంచేసింది. కోవర్టుల సమాచారం వినడం, మీడియా పోస్టులు సేకరించడం, గల్ఫ్‌జలాల్లోనికేబుల్స్ ట్యాప్‌చేయడం వంటివాటిని అత్యంత సులువగా సేకరించడంవల్లనే శత్రుదేశాలను కోలుకోలేకుండా చేయగలుగుతోంది. గతంలో అమెరికా నిఘా సంస్థ సిఐఎతో కలిసి సిరియా ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థల్లో కిల్‌స్విచ్‌ను నిర్వీర్యం చేసింది కూడా ఈ రహస్యసంస్థేనని చెపుతున్నారు. మిలిటెంట్ వ్యవస్థల్లో అత్యం పటిష్టంగా ఉన్న హెజ్‌బొల్లాను సమూలంగా నిర్మూలించే లక్ష్యంతోపనిచేస్తున్న ఇజ్రాయిల్ ముందు వారి కమ్యూనికేషన్ వ్యవస్థను ఆమూలాగ్రం దెబ్బతీసింది. విద్యుత్ వ్యవస్థను దెబ్బతీసినా సోలార్ వ్యవస్థను వాడుతున్నట్లు తెలియడంతో ఇపుడు సౌర వ్యవస్థను కూడా ఛిద్రంచేసి హెజ్‌బొల్లాను కదలనీయకుండాచేసింది. ఏకంగా పేజర్ల తయారీకి షెల్‌కంపెనీలనే ఏర్పాటుచేసి హెజ్‌బొల్లా సమాచారం మొత్తం సేకరించిందంటే ఎంతటి దూరదృష్టితో నిఘా వేసిందో అర్థం అవుతోంది. ఏకంగా పేజర్ల బ్యాటరీలవద్ద పిఇటిఎన్ అనే పేలుడు పదార్థం ఉంచి మరీ హెజ్‌బొల్లాకు సరఫరాచేసి అతలాకుతలంచేసింది. సెల్‌ఫోన్లను ట్రాక్‌చేసి సమాచారం సేకరించి దాడులుచేస్తున్నదని తెలిసిన హెజ్‌బొల్లా చీఫ్ నస్రుల్లా మీ ఇంట్లో ఫోన్లనంటినీ పాతిపెట్టండని పిలుపునిచ్చాడు. మొబైల్‌ఫోన్లలో నెట్‌వర్క్ విస్తరించవద్దని ఆదేశాలు జారీచేసాడు. ఇక అప్పటినుంచేపేజర్లను వినియోగంలోకి తెచ్చారు. ఈ వ్యవస్థను సమూలంగా నాశనంచేసేందుకు ఏకంగా పేజర్ల కోసం షెల్ కంపెనీలనే ఇజ్రాయిల్ అత్యంత రహస్యంగా ఏర్పాటుచేసి, తైవాన్ నుంచి కొనుగోలుచేసి వాటినే హెజ్‌బొల్లాకు సరఫరాచేసే విధంగా ఏర్పాట్లుచేసిందంటే శత్రుఛేదనలో ఎంత మేర కాకలు తీరిందో స్పష్టం అవుతోంది. శత్రువులపై నిరాఘాటంగా విజయం సాధించినప్పటికీ ఈనరమేధం ఇంకెన్నాళ్లు కొనసాగుతుంది? అంతర్జాతీయ సంస్థలు ఏంచేస్తున్నాయి? అగ్రరాజ్యాల వైఖరి ఎటువైపు నడుస్తోంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఇదేవిధంగా దాడులు దండయాత్రలు కొనసాగితే మధ్యప్రాచ్యంలో దాడులు మరింతగా పెరిగి యుద్ధభూమి కాస్తా స్మశానాలను తలపించే ప్రమాదం లేకపోలేదు. తాజాగా సైబర్ వ్యవస్థలపై దాడులతోపాటు టెలికమ్యూనికేషన్ల వ్యవస్థలను కూడా విచ్ఛిన్నంచేయడంలో ఇజ్రాయెల్ విజయం సాధించడంతో ఇపుడు ఈ దాడులు, దండయాత్రలు ఎటువైపు వెళతాయోనన్న ఆందోళన పెరుగుతోంది. ఇప్పటికే అటు లెబనాన్, ఇటు ఉక్రెయిన్ దేశాలు మరుభూమిని తలపిస్తున్నాయి. ఎవరిశక్తిని వారుప్రయోగిస్తూ బాంబులు, క్షిపణుల దాడులు కురిపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అంతర్జాతీయ వేదికలు ఏంచేస్తున్నట్లు? ఐక్యరాజ్యసమితి వంటివి ఎందుకు జోక్యంచేసుకోవడం లేదు. భద్రతా మండలి ఏంచేస్తోంది? నిషేధిత సంస్థలపై మాత్రమే ఫోకస్ పెంచుతున్న సమితి భద్రతా మండలి కళ్లెదుట జరుగుతున్న నరమేధం కనిపించడంలేదా? ఇప్పటికయినా అగ్రరాజ్యాలు జోక్యంచేసుకుని ఈ భయంకర దాడులను ఆపకపోతే ప్రపంచంలో సగభాగం నిర్మానుష్యమయ్యే ప్రమాదం లేకపోలేదు.

ఒక సమాజం దాని నైతిక విలువలను కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్లే.



డ్రైడెన్

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



మార్షల్

# ప్రజావాక్కు



### గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నది. ఇక్కడ ఉన్న అరబిక్ హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా అపరిశుభ్రంగా తయారైంది. ఈ పరిసర ప్రాంతమంతా కుక్కలు, పందుల ఆవాస కేంద్రంగా మారింది. దశాబ్దం గడుస్తున్నా ఉరవకొండ అభివృద్ధి మాత్రం శూన్యం. ఈ ప్రాంత శాసనసభ్యుడు ఇక్కడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ఊరిని పరిశుభ్రంగా మార్చాలి. పర్యాటకంగా కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి. ఈ ఊరికి పలు ప్రాంతాల నుంచి విరివిగా బస్సులను నడపాలి.

-సాగర్, ఉరవకొండ

### స్పామ్‌కాల్స్‌కు అడ్డుకట్ట వేయాలి

ఫోన్లు ఉపయోగిస్తున్న వారిని ఇటీవల కాలంలో స్పామ్ కాల్స్ తెగవిసిగిస్తున్నాయి. అలాగేస్పామ్‌కాల్స్, ఎస్ఎంఎస్‌లతోపాటు ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ పెరుగుతున్నాయి. రకరకాలుగా బయపెట్టి టెలికం యూజర్లను దోచుకుంటున్నారు. ట్రాయ్ పేరుతో కాల్స్ చేస్తూ మీనెంబర్‌ను బ్లాక్ చేస్తున్నామని బెదిరించి 'ఈడి' పేరుతో అందినంత దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువగాజరుగుతున్నాయి. ఇలాంటికాల్స్‌ను నిరోధించడానికి ఉన్న అవకాశాలను టెలికాం సంస్థలు అన్నీ కలిసి ట్రాయ్ ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటే మునుముందు ఎంతో మంది అమాయకులు స్పామ్‌కాల్స్‌కు గురికాకుండా ఉంటారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### ట్రాన్స్‌జెండర్స్‌కి ఉపాధి కల్పించాలి

దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్‌కి ఉపాధి అవకాశాలు కల్పించనుంది. వారిని ట్రాఫిక్ వలంటీర్లుగా నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదిఎంతో గొప్ప నిర్ణయం. సరైన ఉపాధి అవకాశాలు లేక వారు ఇంటింటికి తిరిగి పెళ్లిలకు ఇతర శుభకార్యాలకు వెళ్లి డబ్బులు బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇది ప్రజలకు కొంత ఇబ్బందినీ కలిగిస్తుంది. ఇక వారు కూడా గౌరవంగా జీవించే హక్కును అవకాశాన్ని ప్రభుత్వంకలిగిస్తుంది. అలాగే వారికి ఆసరా కూడా ప్రభుత్వం కల్పించాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

### నిర్దోషులకు శిక్షపడకూడదు

తెలంగాణ ఏర్పడిన దశాబ్దం తర్వాత నేటికీ నీటి చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురైన వైనం బయటపడింది. అనుకోవడం సరికాదు. అందరికి తెలిసి, దాగిన సత్యం బహిరంగ పరచబడింది. అవిభక్త రాష్ట్రం తర్వాత పాలనా బాధ్యతలు వహించిన వారిలో చాలా మంది నేటి కేబినెట్‌లోఉన్నారు. ఒక మంచిపని మంచిదే ఎప్పటికైనా. బాధ్యులు తప్పుకుని, సామాన్యులూ అతిసామాన్యులూ ఈక్వేటెజ్ మంత్లీ ఇన్‌స్టాల్మెంట్ల ద్వారా కొనుకున్న వారు బలికారాదు. అలా జరిగితే ఉద్యమకారులు బలిపీఠమెక్కితే ఉద్యమ నేతలు అధికారం నడిపినట్లే అవుతుంది. మళ్లీ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ వద్ద సమస్త దస్త్రాలుఉంటాయి. దోషితప్పించుకోకూడదు, నిర్దోషికి శిక్షపడకూడదు.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### హైడ్రా వ్యవస్థను తీసుకురావాలి

ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అంటే విపత్తులు వచ్చినప్పుడు మేము సైతం మీకష్టాలలో పాలుపంచుకుంటాం, మీకు అండగా ఉంటాం అన్న మాటలు మనం నిజంగా చూసిన దృశ్యాలే. మొన్న విజయవాడ గుంటూరు వరదలకు అతలాకుతలమైన ప్రజలలో ముఖ్యంగా పిల్లలూ, గర్భవతులూ, వృద్ధులు ఉన్నారు. వారు పడిన కష్టాలు చాలా హృదయ విదారకరమైనవి. సరే ఏ ప్రభుత్వ అసమర్థతనో, ఏ ఉద్యోగుల అసమర్థతనో అని పట్టుకొని వేళాడకుండా అక్కడి ప్రభుత్వం, అధికారులు, తోటి ప్రజలు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇప్పటికైనా హైడ్రా మాదిరి వ్యవస్థను తీసుకువచ్చి నదులపరివాహక పరిరక్షణ చేస్తే విపత్తులను అరికట్టవచ్చు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### రుణ రహిత భారత్ సాధ్యమేనా?

ఒక్కమాటలో నిర్భయంగా చెప్పాలంటే అప్పు చేయనిది ఉప్పులేని పప్పు కూడు కూడా పుట్టదు. ఒక్కపూట కూడా గడవదు గాక గడవదు అన్న విధంగా ఉంది నేడు మన భారతదేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు. భారతదేశ అప్పు 70 యేళ్లకు 45 లక్షల కోట్లు అయితే కేవలం ఏడేళ్లలో 75 లక్షల కోట్లు అయింది. ప్రతిరోజు 500 కోట్లు అప్పు. ఒక విధంగా చెప్పాలంటే భారతదేశ ఆర్థిక పరిస్థితి, దుస్థితి ఎలా తయారు అయిందంటే అప్పు లేని భారతదేశాన్ని ప్రస్తుత తరం మాట దేవుడెరుగు రాబోయే తరం వారైనా చూడగలుగుతారా?.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింద ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కులగణన చారిత్రక అవసరమే!

**ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భైఎనిమిదేళ్ళు గడిచిన తర్వాత కూడా బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఒకటి రెండురాష్ట్రాల్లో తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలో నూ బి.సి.ల నాయకత్వంలో రాజకీయ పార్టీల నిర్మాణమే జరగకపోవడం, నేడు దేశంలో, రాష్ట్రంలో బి.సిల దుస్థితికి కారణమనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ నేపథ్యంలోమహనీయుల సిద్ధాంతాల స్ఫూర్తితో సమాజ నిర్మితిలో సగానికిపైగా స్థానాన్ని ఆక్రమించుకొన్న బి.సి. వర్గాల ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి ఆ మహనీయులు ఆశించిన విధంగా ఓటు మాదే, సీటుమాదే అంటూ రాజ్యాధికారం వైపు తమ జైత్రయాత్రను కొనసాగిస్తారో లేదా ద్వితీయశ్రేణి నాయకుల హోదాలో అధికారంలో వున్న నేతల అడుగులకు మడుగులొత్తుతూ ఉచితాల కోసం వెంపర్లాడే శాశ్వత బాధితులుగా కష్టాల కడలిలో తమ జీవన యానాన్ని కొనసాగిస్తారో కాలమే తేల్చిచెప్పాలి.**



డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలో అన్ని పాలనా విధానాల కన్నా ఎంతో మెరుగైన పాలనా విధానంగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యవ్యవస్థలో వయోజనులైన ప్రజలే తమను పాలించే నాయకులను తామే ఎన్నుకుంటారు. నిజానికి కుల ప్రస్తావన లేకుండా ఈ దేశంలో ఏ ఒక్క వ్యక్తి కూడ ఒక్క క్షణం సైతం ఊపిరి పీల్చుకునే అవకాశమే లేదు. మనదేశ ప్రజల సామాజిక, ఆర్థికహోదాకు కులాలే మూలాలుగా కొనసాగుతున్న వైనం లోకవిదితమే. దేశ జనాభాలో రెండు మూడు శాతంగా వున్నకులాలే మెజారిటీ జాతి సంపదను తమ కబంధహస్తాలలో చిక్కించుకుంటున్న ఫలితంగా సంపద పంపిణీలో భారీ అంతరాలు కనపడుతున్న నిజాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ కారణంగా మన దేశంలో ప్రజాస్వామ్య పాలన ప్రారంభమైనప్పటి నుండేకాదు, అంత కన్న ముందు బ్రిటిష్ పాలన నుండేకాదు, స్వదేశీ సంస్థానాల పాలనలోనూ సామాజిక, ఆర్థిక మూలాలు బలంగా వుండి కులీనులుగా కొనసాగుతున్న కొన్ని అగ్రకులాలకు చెందినవారే పాలకులుగా రాజ్యాధికారాన్ని చెలాయిస్తుండటాన్ని చరిత్ర తేటతెల్లంచేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చొరవతో రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ కులాల గణనకు అంకురార్పణ జరిగింది. తద్వారా సదరు కులాల జనాభా గణనతోపాటు సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర అధ్యయనానికి వెసులుబాటు ఏర్పడింది. ఈనేపథ్యంలో చట్ట సభలతో పాటు ఇతర విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో సదరు కులాలకు చెందిన ప్రజలకు రిజర్వేషన్ల సౌకర్యం సమకూరింది. ఆనాడేకాదు, నేడు కూడా జనాభాలో సింహభాగాన్ని ఆక్రమించుకొన్న వెనుకబడిన తరగతులకు చెందిన కులాల ప్రజల జనాభా గణన అందని ద్రాక్షగానే మిగిలిపోయిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఐతే సదరు వెనుకబడిన తరగతులకు చెందిన కులాల ప్రజలకు సైతం విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో కేవలం 27శాతం రిజర్వేషన్లను మాత్రమే సమకూరుస్తూ ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్న వైనం బాధాకరమే. గత 78 సంవత్సరాల కాలంలో పార్టీలకు అతీతంగా కేంద్రంలో కొనసాగిన ఏ ప్రభుత్వం కూడా కులగణన పట్ల ఆసక్తి చూపలేదు. కులగణనపైఆసక్తి చూపని నేపథ్యంలో ఎక్కువగా ఓబిసి, యమ్‌బిసి. తరగతులకు చెందిన కులాల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతున్న వైనాన్ని గణాంకాలతో సహా మండల్ కమిషన్ ఎత్తి చూపినా, దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో వెనుకబడిన తరగతుల కులాల ప్రజల హక్కుల కోసం దేశవ్యాప్త విస్తృత ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిన క్రమంలో ఆనాటి భారతీయ జనతా పార్టీ నేత లాల్ కృష్ణ ఆద్వానీ నేతృత్వంలో రథయాత్ర పేరుతో కమండల్ ఉద్యమాన్ని తెరమీదకు తీసుకొచ్చిన వైనం బహిరంగ రహస్యమే. వ్యక్తుల వ్యక్తిగత ఇష్టంతో ముడిపడి వుండే మతం ముసుగులో హిందువులలో మైనార్టీ సమూహాలుగా వున్న కులాల ప్రజలు మెజారిటీ వెనుకబడిన తరగతుల కులాల ప్రజల హక్కులను సమాధి చేయడానికి పన్నిన కుట్రలో భాగంగా రథయాత్ర మత్తులో మునిగి మండల్ కమిషన్ ప్రతిపాదనల అమలు పట్ల ఆసక్తిని చూపలేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పాలనా వ్యవస్థగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యపు మూల సూత్రం మెజారిటీ ఓటర్లే రాజకీయ పార్టీలకు, నేతలకు రాజ్యాధికారాన్ని బహుమానంగా ఇవ్వడమే. ఐతే సదరు ఓటర్లలో సింహభాగంగా కొనసాగుతున్న బి.సి. కులాల ప్రజలు మాత్రం అధికార పల్లకిలో ఊరేగకుండా జనాభాలో రెండు, మూడు శాతంగా వున్న కులాలకు చెందిన ప్రజలు ఊరేగుతున్న పల్లకికి బోయీలుగా మారుతున్న వైనం ఆందోళనకలిగిస్తోంది.



ఈ అత్యంత దురదృష్టకర పరిస్థితులకు ప్రధాన కారణం దేశంలో గాని, రాష్ట్రంలో గాని ఏ రాజకీయపార్టీ కూడా తమతమ రాజకీయ పార్టీల ప్రతినిధులుగా బి.సి. ప్రజలకు రాష్ట్రంలో, దేశంలో చట్టసభలకు జరుగుతున్న ఎన్నికల్లో వారి జనాభా నిష్పత్తి ప్రకారం తమ పార్టీల తరపున ప్రాతినిధ్యాన్ని ఇవ్వకపోవడమే. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భై ఎనిమిదేళ్లైనా దేశ జనాభాలో అరవైశాతానికి పైగా వున్న బి.సి.లకు వారి జనాభానిష్పత్తి ప్రకారం రాజ్యాధికారం చేజిక్కకపోవడం విశదమేనని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విడివడి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారాన్ని చేపట్టిన తెరాస ప్రభుత్వం తెలంగాణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన కోసం కులాలతో సహా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. అందులో చేర్చిన 94 అంశాలలో కులాలను గుర్తించి రికార్డు చేసే కాలమ్ వున్నప్పటికీ దానిని నేటికీ బహిర్గత పరచకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇకపోతే 2015వ సంవత్సరంలో కర్ణాటకలో కులగణన ప్రారంభించినప్పటికీ వివిధ న్యాయపరమైన చిక్కులతో నేటికీ వాటి పూర్తి వివరాలు వెల్లడిచేయకపోవడం గమనార్హం. నిన్నటికి నిన్న 2023వ సంవత్సరంలో బీహార్‌లో కులగణన విజయవంతంగా పూర్తయి 63శాతం వెనుకబడిన కులాలప్రజలున్నట్లు లెక్క తేలింది. నేడు రాజ్యాంగ రీత్యా బి.సి.కులాలకు 27శాతం రిజర్వేషన్ల సదుపాయం మాత్రమే వుంది. దీనిని తక్షణమే 63 శాతంగా మార్చాలనే భావన బి.సి. సామాజిక వర్గాల్లో ఉప్పెనలా ఎగిసిపడుతోంది. ఈ అనూహ్యమైన సామాజిక పరిణామాల నేపథ్యంలో కేంద్రంలో ప్రతిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వున్న భారతీయ జాతీయ కాంగ్రెస్‌తో పాటు ఇండియాకూటమి సైతం నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కులగణన తమ ప్రథమ ప్రాధాన్యతగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కాంగ్రెసు ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన బి.సి. కమిషన్ ప్రభుత్వ సహకారంతో ప్రపంచం తలకిందులైనా సమగ్ర ప్రణాళికలను రూపొందించి బి.సి. జనగణన చేపడుతామని ప్రకటించడం రాష్ట్రంలో బి.సి. ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. 140 కోట్ల పైచిలుకు జనాభా కలిగిన మనదేశంలో భారతీయులైన మనమంతా ఒక్కటే అనే జాతీయ సమైక్యతా భావన కొనసాగాలంటే, దేశంలో ఎన్ని కులాలున్నాయి? ఏ కులానికి చెందిన ప్రజలు ఎంతమంది వున్నారు? ఏరకమైన సామాజిక, ఆర్థిక స్థితిలో వారు జీవిస్తున్నారు? ఇలాంటి విషయాలు బహిర్గతమైతే వివిధ కులాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాగ్ని రగులుకుని శాంతిభద్రతల సమస్యతలెత్తి జాతి సమైక్యతకు భంగం కలుగుతుందని, పైపెచ్చు ఇది రాజ్యాంగ వ్యతిరేకమైన చర్యంటూ కేంద్రంలో అధికారంలో వున్నపార్టీ వాదిస్తోంది. రాజ్యాంగ నిబంధనలను త్రికరణ శుద్ధిగా ఆచరించాలనే స్పృహ వున్న రాజకీయపార్టీలు వారివారి పార్టీల్లో కులాల పేరుతో మోర్చాలు, ప్రత్యేక విభాగాలు, కులాల వారీగా కోట్ల రూపాయల పెట్టుబడితో ఆత్మగౌరవ భవనాలు, ఎన్నికల సమయంలో కులాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు, విందులూ, వినోదాలతో పాటు ఆయా కులాల అభివృద్ధికి ప్రత్యేక డెవలప్‌మెంట్ కార్పొరేషన్లు, లెక్కకు మించి ఉచితాల పంపిణీలను ఎన్నికల ప్రలోభాల ఎరగాజూపి రాజకీయ లబ్దిపొందడానికి ప్రయత్నం చేస్తున్నసందర్భాల్లో కులాల ప్రాతిపదికన ప్రజలను గుర్తిస్తూ, వారిని వేరుచేస్తూ, ప్రలోభ పెడుతూ, కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ విధానానికి తిలోదకాలిస్తూ, కులాల పేరు మీద పాఠశాలలూ, కళాశాలలూ చివరికి విశ్వవిద్యాలయాల స్థాపనకు పూనుకుంటున్న వైనం రాజ్యాంగ నిబంధనలను వ్యతిరేకించే చర్యగా గుర్తుకు రాకపోవడం బాధాకరమే గదా? ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భైఎనిమిదేళ్ళు గడిచిన తర్వాత కూడా బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఒకటి రెండురాష్ట్రాల్లో తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలోనూ బి.సి.ల నాయకత్వంలో రాజకీయ పార్టీల నిర్మాణమే జరగకపోవడం, నేడు దేశంలో, రాష్ట్రంలో బి.సిల దుస్థితికి కారణమనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ నేపథ్యంలోమహనీయుల సిద్ధాంతాల స్ఫూర్తితో సమాజ నిర్మితిలో సగానికిపైగా స్థానాన్ని ఆక్రమించుకొన్న బి.సి. వర్గాల ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి ఆ మహనీయులు ఆశించినవిధంగా ఓటు మాదే, సీటుమాదే అంటూ రాజ్యాధికారం వైపు తమ జైత్రయాత్రను కొనసాగిస్తారో లేదా ద్వితీయశ్రేణి నాయకుల హోదాలో అధికారంలో వున్న నేతల అడుగులకు మడుగులొత్తుతూ ఉచితాల కోసం వెంపర్లాడే శాశ్వత బాధితులుగా కష్టాల కడలిలో తమ జీవన యానాన్ని కొనసాగిస్తారో కాలమే తేల్చిచెప్పాలి. •

# సమస్య పరిష్కారంలో స్పందన కొరత!

**జోస్యుల వేణుగోపాల్**

మన కళ్లముందు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సంస్థల్లోను, లేదా బయట జరుగుతున్న అనేక వికృత, విపరీత సంఘటనలకు వ్యతిరేకంగా సమాజంలో అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేయకుండా భిన్నస్వరాలు, భిన్న వాదనలు వినిపించడం వల్ల ఏ సమస్య పరిష్కరించబడడం లేదు. సమస్య ఎవరిదైనా తమదిగా భావించే సంస్కృతి అంతరించి చాలాకాలమైంది. ఇటీవల కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం దేశంలో అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసినా దేశవ్యాప్తంగా వైద్యరంగంలో ఉన్న సిబ్బంది మాత్రమే ఎక్కువగా స్పందించారు. ఇది మూకుమ్మడి సమాజ సమస్యగా అందరూ భావించకపోవడం దురదృష్టకరం. ఒకే సంఘటనపై వివిధ పార్టీలు ప్రభుత్వంలో ఉంటే ఒకరకంగా, ప్రతిపక్షంలో ఉంటే మరోరకంగా మన రాష్ట్రంలో ఒకరకంగా, పక్క రాష్ట్రంలో మరో రకంగా వాస్తవికతకు దూరమైన భిన్న ప్రతిస్పందన వ్యక్తపరచి జరుగుతున్న అన్ని సంఘటనలలో తమ సానుకూల ప్రచారయావతో మీడియాతోసహా అందరూ బాధితులకు రాజకీయ రంగు పులమడం జరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, డ్రగ్స్ సేవించడం, వాటితో వ్యాపారం చేయడం, అవినీతి సొమ్ముతో ఆక్రమణ సౌధాలు కట్టడి, ఇవన్నీ మనభారతీయ సంస్కృతీ సంపదకు పట్టిన చీడ పురుగులు. వాటివల్ల వ్యక్తిగతంగా తమకేమీ నష్టం జరగలేదనే కారణంతో చాలా మంది మౌనవ్రతం దాలుస్తున్నారు. అన్ని రాజకీయ క్రీడల మధ్య ఉద్యోగ బాధ్యతల్లో జరుగుతున్న సంఘటనలను మింగలేక, కక్కలేక ఎటూచెప్పలేని మానసిక చిత్రవధనను భవిస్తున్న రక్షక, పాలనా వ్యవస్థలలో భవిష్యత్తు వెలుగులు నిండాల్సిన కొందరి జీవితాలు చతివెలుగుల చితాభస్మమవుతున్నాయి. దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల పార్థివ దేహాలు వారి కుటుంబాలకు చేరేంతవరకు కుటుంబ సభ్యులు పడుతున్న మానసిక వేదనకు ఆత్మీయులు సైతం ఫేస్‌బుక్, ట్విట్టర్లలోనే స్పందనలు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలపరంగా ఎన్నో పాలనా సమస్యలెదుర్కొన్నా సమాజంలో వివక్షతనెదుర్కొన్నా పేదరికంలో పస్తులుంటున్నా, ప్రభుత్వాలు ప్రజల హక్కులను హరిస్తున్నా, ప్రశ్నించేవారు జైళ్ల పాలవుతున్నా అన్ని సమస్యలపైనా ప్రజలందరు మూకుమ్మడిగా స్పందిస్తే సమస్య తీవ్రత ప్రభుత్వాలకు అర్థమై పరిష్కరించే దిశగా త్వరగా అడుగులు పడతాయి. అలాకాక ఆయారంగాలకు, వర్గాలకు, వృత్తులకు, కొన్ని పార్టీలకే పరిమితమవుతున్న నిరసనలు నీరుగారిపోతున్నాయి. ప్రభుత్వ పెద్దల చీకటినీడల్లో మసకగాకనపడుతున్న న్యాయశాస్త్రాలు, చట్టాల నిబంధనలు, విచారణా సంస్థల నిష్పక్షపాతాలపై స్పందించే తీరు కూడా వేరే. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలెన్నో. పాలకుపైగాని, ప్రతిపక్షంపైగాని పక్షపాతం చూపకుండా తప్పును నిర్ద్వందంగా ఖండించి అన్ని సమస్యలపైన ప్రజలందరి స్పందన ఒకేలా ఉండకపోతే ఆసమస్య భవిష్యత్తులో మన గుమ్మందాకారావచ్చు. •

# గంజాయి సాగును నిషేధించాలి

**ఎస్.సీతారామయ్య**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంజాయి సాగును కూకటి వేళ్లతో పెకఇలించటం అత్యవసరం. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా వాటి మూలాలు విశాఖ ఏజెన్సీతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాలతో ముడిపడి ఉంటాయి. దానికి గల కారణం చూస్తే ఇక్కడ సాగయ్యే గంజాయి శిలవతి రకానికి చెందినది కాబట్టి దీనికి ఘాటైన వాసనతో పాటు మొదటి రకంగా ఉండటం వలన దేశవ్యాప్తంగా దానికి డిమాండ్ ఎక్కువ ఉంది. ఇక్కడ పండించే గంజాయి సైతం విశాఖ మీదుగా చెన్నై, కర్ణాటక, తెలంగాణ, గోవా వంటి రాష్ట్రాలకు తరలిపోతుంది. దీనిని రవాణా చేస్తూ అనేకమంది అమాయక గిరిజన యువకులు గంజాయి కేసుల్లో జైలు పాలు అవుతున్నారు. ఉదాహరణకు విశాఖ సెంట్రల్ జైలు కెపాసిటి 1200 మంది కాగా, అక్కడ 2000 మంది ఖైదీలు వున్నారు. అందులో 1200 మంది గంజాయి కేసుల్లో అరెస్టయిన అమాయక గిరిజనులే. దీనిని బట్టే గంజాయిని ఏ స్థాయిలో పండించి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారో అర్థమౌతుంది. గిరిజనులు కొందరు మధ్యవర్తుల మాటలు విని అత్యాశతో ఈ రంగంలోకి దిగి పోలీస్‌లకు దొరికి జైలు పాలు అవుతున్నారు. వీరికి బెయిల్ రాక, బెయిల్ ఇచ్చే నాథుడు లేక, జైలు వాతావరణం పడక ఆరోగ్య సమస్యలను ఎదురుకొంటున్నారు. వారి కుటుంబాలు వారి మీద ఆధారపడి ఉండడం వలన, వారు జైలులో ఉండడం వలన ఇంటి అవసరాలు చూసే వాళ్ళ లేక తీవ్ర పేదరికంలోకి ఆ కుటుంబాలు వెళ్లిపోతున్నాయి. ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల సందర్భంగా గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ముందుకొచ్చింది. ఎన్నికల అనంతరం గంజాయి మీద యుద్ధం పేరుతో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించింది. గతప్రభుత్వం కూడా ఇదేగంజాయిపై యుద్ధం ప్రకటించి ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి తోటలు నరికి కుప్పలు వేసి తగలబెట్టినా తరువాత ఆ విషయాన్నే ప్రాంతం కేంద్ర బిందువుగా వుండేది. ఇక్కడ మిరియాలు, పసుపు, అపరాలు, వలెసలు వంటివి పండించుకొని జీవించేవారు. అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో సాగు చేస్తున్న అమాయక గిరిజనులు గంజాయి వైపు ఎందుకు వెళ్తున్నారో కారణాలు విశ్లేషించాలి. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న ఆశ చూపి అటు వైపు మళ్ళించడం జరుగుతున్నది. వేల ఎకరాల సాగుకు పెట్టుబడులు ఎక్కడి నుండి వస్తున్నాయన్నది పెద్ద ప్రశ్న. గంజాయి పౌడర్, లిక్విడ్, చాక్లెట్ రూపంలో అమ్ముడవుతున్నది. గంజాయిని గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారు. గంజాయి అమ్మకాల్లో గిరిజన యువతను ఉపయోగించుకుంటున్నారు. డబ్బుకు ఆశపడి నిరుద్యోగ యువత



పోలీసులకు అడ్డంగా దొరికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. దాదాపు 25వేలకోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోందని అంచనా. ఎకరాకు 4000 మొక్కలు వేస్తే 1000 కిలోల గంజాయి వస్తోంది. రూ.5 లక్షల పెట్టుబడి పెడితే రూ.50 లక్షలు వరకు లాభాలు వస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. 1961లో నార్కోటిక్ డ్రగ్స్‌పై జరిగిన సమావేశంలో భారత ప్రభుత్వం కూడా గంజాయి పంట సాగును కూడా ఒక నేరంగా చూడాలని పేర్కొంది. అందులో భాగంగానే 1985లో హెరాయిన్, కొకైన్, గంజాయి పంటలను మాదక ద్రవ్య నియంత్రణ చట్టం పరిధిలోకి (ఎన్‌డిపిఎస్) తీసుకొచ్చారు. ఉత్పత్తి, రావాణ, అమ్మకం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 20 ప్రకారం అక్రమంగా సాగు చేస్తే 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. ఈ మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం సాధారణ గిరిజనులకు తెలియకపోవడంతో ఆ చట్టంలో అనేక సెక్షన్లకు సంబంధించి అమాయక గిరిజనులు జైలుపాలౌతున్నారు. డబ్బు ఉన్న బడాబాబులు మాత్రం హైకోర్టుకి వెళ్ళి బెయిల్ తీసుకొని దర్జాగా తిరుగుతున్నారు. గంజాయి సాగు ఒక్క రోజులో అయింది కాదు. ఇది సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు ఉదాసీనంగా వుండటం వలన నేడు వేలాది ఎకరాలకు గంజాయి విస్తరించింది. కొద్దికాలంగా కొత్త వ్యూహానికి తెర తీశారు. గంజాయిని రెండు కిలోల చొప్పున ప్యాకెట్లు చేసి, వాసనరాకుండా దానిపై ప్రత్యేకమైన సెంట్లు కొట్టి కొరియర్ సర్వీసుల ద్వారా రవాణా చేయడం మొదలుపెట్టారు. ఇటీవల గంజాయిని ద్రవరూపంలోకి మార్చి రవాణా చేస్తున్నారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం 100 రోజులు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేయడం శుభ పరిణామం. అందులో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు మత్తు పదార్థాలకు సంబంధించిన నేరస్థుల బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, రిమాండ్‌లో ఉన్న వారి ములాఖతులు, సముద్ర మార్గంలో రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టనున్నారు. గంజాయి సమాచారం చెప్పిన ప్రజలకు నగదు బహుమతి అందించనున్నది. ఈ క్రమంలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో తీసుకొస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై కళాశాల అవగాహన సదస్సులో ర్యాలీనిర్వహించాలని నిర్ణయించారు. కాఫీ, ఉద్యాన పంటల సాగులో స్థానిక రైతులను ప్రోత్సహించడం, ఏజెన్సీలో సదస్సుల ద్వారా అవగాహన కల్పించడంపై దృష్టి సారించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్న గంజాయిని కూకటివేళ్లతో పెకిలించటం అత్యవసరం అని భావించడం చూస్తే ఈ ప్రభుత్వం గంజాయి సాగు నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నది అని భావించాలి. అయితే గంజాయి సాగు నిర్మూలనకు పాలకులు చిత్తశుద్ధితో, గిరిజన ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టడంసాధ్యమౌతుంది. గంజాయిసమస్య సామాజికసమస్య. గంజాయి పండిస్తున్న చోట ప్రత్యామ్నాయ పంటల వైపు గిరిజన ప్రజలను మళ్లించాలి. ప్రత్యామ్నాయ పంటల సాగుకు కావాల్సిన విత్తనాలు ఇవ్వాలి. పంటలకు నీరు అందించాలి. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ సౌకర్యంకల్పించాలి. ఇలా జరగాలంటే గ్రామస్థాయిలో వ్యవసాయ, హార్టీకల్చర్, సెరికల్చర్ వంటి శాఖలన్నింటిని అనుసంధానంచేయాలి. యువతకు ఉపాధిమార్గాలు కల్పించాలి. ఆంధ్ర, ఒరిస్సా, తెలంగాణా, ఛత్తిస్‌గఢ్ వంటి రాష్ట్రాలతో కలిసి గంజాయి సాగురవాణా నిర్మూలించడానికి ఒక కార్యాచరణ రూపొందించి ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు చేయడంద్వారా పూర్తిగా గంజాయిని నిర్మూలన చేయవచ్చు. •

# ‘జెకె’ పరిస్థితులకు ఆమూడు పార్టీలే కారణం

## పిడిపి, ఎన్సీ, కాంగ్రెస్‌పై ప్రధానిమోడీ ధ్వజం



**శ్రీనగర్, సెప్టెంబరు 19:** జమ్ముకాశ్మీర్‌లో మొదటివిడత జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని స్పష్టం అయిందని ప్రధానిమోడీ అన్నారు. ముఖ్యంగా కాశ్మీరీయువత తమ ఓటుతోనే మార్పులు వస్తాయని విశ్వసిస్తున్నాయని, యువత సాధికారతవైపు పయనిస్తున్నారని అన్నారు. రెండోవిడత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాశ్మీర్‌లోయలో ఆయన ఎన్నికల ర్యాలీల్లో పాల్గొని ప్రసంగించారు. రెండు అతిపెద్ద వంశపారంపర్య పార్టీలు జమ్ముకాశ్మీర్ అభివృద్ధిని విస్మరించాయన్నారు. దశాబ్దాలుగా ఉగ్రవాదం, మైనార్టీలకు అన్యాయంచేసాయని, కాశ్మీరీపండిట్లు, సిక్కులుకుకూడా కాశ్మీర్ లోయలోభద్రత లేకుండాచేసారని అన్నారు. శ్రీనగర్‌లోని షేర్ ఇ కాశ్మీర్ స్టేడియంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడిన మోడీ బిజెపి జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామని స్పష్టంచేసారు. పార్లమెంటులోనే తాము హామీ ఇచ్చామని, ఈకేంద్రపాలితప్రాంతానికి రాష్ట్రహోదా ఇస్తామని చెప్పారు. ఇక్కడి రైతులకు సాలీనా పదివేల రూపాయల ఆర్థికసాయం, ప్రతికుటంబంలోని మహిళకు సాలీనా 18 వేల సాయం అందిస్తామని, ఆరోగ్యబీమాను ప్రస్తుతం ఉన్న ఐదు లక్షలనుంచి ఏడు లక్షలరూపాయలు పెంచుతున్నామని చెప్పారు. కాశ్మీర్ స్వరాజ్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్; ఎన్సీ, పిడిపిలు తమ స్వార్థానికి వినియోగించుకున్నాయని వెల్లడించారు. 1980 దశకాల్లో జమ్ముకాశ్మీర్‌ను తమ సొంత ఖిల్లాగా వాడుకున్నారని ఎద్దేవా చేసారు. వారువారి కుటుంబాలుతప్ప మరెవ్వరూ ముందుకురాకూడదన్న ధోరణిలో పాలన సాగించారని, పంచాయతీ, డిడిసి, బిడిసి ఎన్నికలు ఎందుకు నిలిపివేసారని ఆయన ప్రశ్నించారు.

కొత్తముఖాలు వస్తే తమ కుటుంబపాలనను ప్రశ్నిస్తాయనే ఎన్నికలు నిలిపివేసారన్నారు. ఈపార్టీల పాలనలో యువతకు ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయిందని, ప్రస్తుతం పరిస్థితుల్లో మార్పువస్తున్నదని, యువత విచక్షణ పాటిస్తున్నదని అన్నారు. అంతకుముందు జరిగిన ఎన్నికలనే చూస్తే పరిస్థితులు తెలుస్తాయని, సాయంత్రం ఆరుగంటలకే ప్రచారం నిలిపివేసేవారని, ఇంటింటిప్రచారం అనేది అసాధ్యంగా మారేదన్నారు. ప్రస్తుతం రాత్రివేళల్లో కూడా ఎన్నికల ప్రచారం జరుగుతున్నదన్నారు. కాశ్మీరీ పండిట్‌లను ఈమూడు పార్టీలునాశనం చేసాయని, సిక్కులకు తీవ్ర అన్యాయం చేసారని ఆరోపించారు. పండిట్లపై జరిగిన నేరాలు ఘోరాలకు ఈమూడు పార్టీలే బాధ్యులని మోడీ ఆరోపించారు. ఇకపై జమ్ముకాశ్మీర్‌యువతకు అన్యాయం అనేది ఉండదని, మోడీ ప్రభుత్వంలో వారంతా స్వయంసమృద్ధిని సాధిస్తారన్నారు. కాశ్మీరీ సోదరులు నేడు ప్రధానమంత్రిని స్వాగతిస్తున్నారని అందుకు తాను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెపుతున్నానన్నారు.

జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మ్యానిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందని ప్రధాని మోడీ అన్నారు. కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను ఎట్టి పరిస్థితుల్లో అమలు కానివ్వబోమని తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ప్రధాని మోడీ కాట్రాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మోడీ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌లోని మూడు పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు బిజెపికి ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఓటర్లకు విజప్తి చేశారు. జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని. కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌పై ఎప్పుడూ ఆ పార్టీ వివక్ష చూపుతూనే ఉందని ఆరోపించారు. కాంగ్రెస్, ఎన్‌సిలు పాకిస్థాన్‌కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే తాము ఆనకట్టలు కట్టామన్నారు. కొన్నేళ్లుగా కొన్నేళ్లుగా జమ్మూని కాంగ్రెస్, ఎన్‌సి, పిడిపి విస్మరిస్తే తమ ప్రభుత్వం బహుళ రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు. కాంగ్రెస్, ఎన్‌సిల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతుతెలిపారని ఆపార్టీలుపాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ప్రధాని ఫైర్ అయ్యారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత వేర్పాటువాదం, ఉగ్రవాదం క్షీణించాయని, వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఈ భూమ్మీద ఏ శక్తి ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురాలేదని స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని, ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాశ్మీర్‌లోయలోని 47 స్థానాల్లో 19 సీట్లలో బిజెపి పోటీచేస్తోంది. అంతేకాకుండా కొందరు చిన్నపార్టీల అభ్యర్థులు, స్వతంత్రులను కూడా బలపరుస్తోంది. ముస్లింమెజార్టీ కాశ్మీర్‌లో 47 స్థానాలున్నాయి. రెండో విడత ఎన్నికలు పోలింగ్ ఈనెల 25వతేదీ జరుగుతుంది. మూడో విడత అక్టోబరు ఒకటవ తేదీ జరగనుండగా ఓట్లలెక్కింపు వచ్చేనెల 8వ తేదీ జరుగుతుంది.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ తూటాల వినియోగం

### మేం విక్రయించలేదు : విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్

**కీవ్, సెప్టెంబరు 19:** చర్చల ద్వారా విభేదాలు పరిష్కరించుకోవాలంటూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో స్వతంత్ర వైఖరి ప్రదర్శిస్తోన్న భారత్ గురించి ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఒకపక్క రష్యా అభ్యంతరం చెపుతున్నప్పటికీ.. మన దేశానికి చెందిన ఆర్టిలరీ షెల్స్ (శతఘ్ని తూటాలు) ఉక్రెయిన్ వినియోగిస్తోందని తాజాగా అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. భారత్‌కు చెందిన ఆయుధాల తయారీ సంస్థలు అమ్మిన షెల్స్‌ను ఐరోపా కస్టమర్లు ఉక్రెయిన్‌కు దారిమళ్లించారని దాని సారాంశం. ఆ వాణిజ్య కార్యకలాపాలను అడ్డుకునేందుకు ఢిల్లీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సంబంధిత వర్గాలను ఉటంకించింది. యేడాదికాలంగా ఈ వాణిజ్యం జరుగుతోందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

ఈ యేడాది జూలైలో రష్యా, భారత్ విదేశాంగ మంత్రుల మధ్య జరిగిన భేటీలో ఈ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ వినియోగానికి సంబంధించి అడిగిన ప్రశ్నలకు రెండు దేశాలకు చెందిన విదేశీ, రక్షణ మంత్రిత్వ శాఖల నుంచి ఎలాంటి బదులు రాలేదు. అయితే ఈ జనవరిలో మన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియాతో మాటాడుతూ.. ఉక్రెయిన్‌కు భారత్ ఎలాంటి ఆయుధాలు విక్రయించడం లేదని, సరఫరా చేయడం లేదని స్పష్టం చేశారు. ఆ వర్గాల ప్రకారం.. ఉక్రెయిన్ ఉపయోగించే మందుగుండు సామగ్రిలో ఢిల్లీ వాటా చాలా తక్కువ అని, యుద్ధం ప్రారంభమైన దగ్గర నుంచి ఆ దేశం దిగుమతి చేసుకున్న ఆయుధాల్లో ఆ షెల్స్ వాటా ఒక శాతం కంటే తక్కువ అని తెలుస్తోంది. అయితే వాటిని ఐరోపా కస్టమర్లు విరాళంగా ఇచ్చారా..? వాణిజ్యంలో భాగంగా చేతులు మారాయా..? అని తెలియాల్సి ఉంది. ఈ పరిణామాలను మన ప్రభుత్వం పరిశీలించిందని, అయితే ఆ సరఫరాను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని భారత అధికారి ఒకరు వెల్లడించారని ఆ కథనం పేర్కొంది.

## పాక్ అజెండాను కాశ్మీర్‌లో అమలు కానివ్వం

### ప్రధాని నరేంద్ర మోడీ

**జమ్మూకశ్మీర్, సెప్టెంబర్ 19:** జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మేనిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందని ప్రధాని మోడీ అన్నారు. కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను ఎట్టిపరిస్థితుల్లో అమలు కానివ్వబోమని తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో గురువారం ప్రధాని మోడీ కాట్రాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మోడీ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌లోని మూడు పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు బిజెపికి ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఓటర్లకు విజప్తి చేశారు. జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని.

కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌పై ఎప్పుడూ ఆ పార్టీ వివక్ష చూపుతూనే ఉందని ఆరోపించారు. కాంగ్రెస్, ఎన్‌సిలు పాకిస్థాన్‌కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే తాము ఆనకట్టలు కట్టామన్నారు. కొన్నేళ్లుగా కొన్నేళ్లుగా జమ్మూని కాంగ్రెస్, ఎన్‌సి, పిడిపి విస్మరిస్తే తమ ప్రభుత్వం బహుళ రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు. కాంగ్రెస్, ఎన్‌సిల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతు తెలిపారని ఆ పార్టీలు పాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ప్రధాని ఫైర్ అయ్యారు. ఆర్టికల్ 370 రద్దుతర్వాత వేర్పాటువాదం, ఉగ్రవాదం క్షీణించాయని, వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు.

## వక్ఫ్ సవరణబిల్లుపై జెపిసి తొలిభేటీ!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** వక్ఫ్ చట్టాల సవరణబిల్లు 2024పై జాయింట్‌పార్లమెంటరీ కమిటీ తొలిసారి సమీక్షకు సమావేశం అయింది. అంతకుముందు బుధవారం జరగాల్సిన సమావేశం వాయిదాపడింది. కొందరుసభ్యుల అభ్యర్థన మేరకు సమావేశం వాయిదావేస్తున్నట్లు ప్రకటించిన జెపిసి ఛైర్‌పర్సన్ బిజెపి ఎంపి జగదాంబిక పాల్ తెలిపారు. ఈ సమావేశంలో మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధులకు వక్ఫ్ సవరణబిల్లు 2024పై కమిటీ మౌఖిక అభిప్రాయాలను స్వీకరించింది. పాట్నాలోని చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తఫా, పస్మండ ముస్లిం మహజ్, ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డుతో సహా వివిధ నిపుణుల అభిప్రాయాలను స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది వీరితోపాటు ఆలిండియా సజ్జదన్షిన్ కౌన్సిల్ అజ్మీర్, ముస్లిం రాష్ట్రీయమంచ్‌ఢిల్లీ, భారత్‌ఫస్ట్, ఢిల్లీ వంటి సంస్థలనుంచి కూడా జెపిసికి సూచనలు అందుతున్నాయి. వక్ఫ్ఆస్తుల నిర్వహణ రక్షణ దుర్వినియోగాన్ని పరిష్కరించేందుకే సవరణ బిల్లును లక్ష్యంగా తెచ్చామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన సంగతి తెలిసిందే.

జెపిసి సమావేశం తర్వాత రానున్న రోజుల్లో పార్లమెంటులో ఆమోదిస్తామన్నారు గత జెపిసి సమావేశంలో భారత పురావస్తుశాఖ సీనియర్ అధికారులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఇదికాకుండా జకాత్‌ఫౌండేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ వక్ఫ్‌బోర్డు వంటి అనేకమంది ప్రతినిధులు కూడా వక్ఫ్‌సవరణ బిల్లుపై తమ అభిప్రాయాలు సూచనలను సమర్పించారు. ఈ బిల్లు సవరణకు సంబంధించి జెపిసికి సుమారు 84 లక్షలకుపైగా సూచనలు అందాయి. ఈ సూచనలు ఇమెయిల్‌ద్వారానే వచ్చాయి. ఇది కాకుండా 70 బాక్సుల లిఖితపూర్వక సూచనలు వచ్చాయి. సూచనలగడువు ఇప్పటికే ముగిసింది. పాట్నా లాకళాశాల ఛాన్సలర్‌ను సమావేశానికి పిలిచారు. కమిటీ తుపరి సమావేశం 26నుంచి అక్టోబరు ఒకటవ తేదీవరకూ వివిధ నగరాల్లో జరుగుతుంది. జెపిసి దేశంలోని వివిధ నగరాలు సందర్శించి సూచనలు తీసుకుంటుంది. జెపిసి ముంబై, హైదరాబాద్, చెన్నై,బెంగళూరు, అహ్మదాబాద్‌సహా పలు నగరాలను జెపిసి సందర్శించనుంది. వక్ఫ్‌బోర్డు అధికారాలకు సంబంధించి వక్ఫ్‌సవరణ బిల్లును కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించారు. మరోవైపు వక్ఫ్‌బిల్లులో చాలా లోపాలున్నాయి. ముస్లిం సమాజానికి నష్టం వాటిల్లుతున్నదని ఆయన వర్గాలుచెపుతున్నాయి. ప్రభుత్వం ఈబిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లింసమాజం మనోభావాలను గౌరవించాలని కోరుతున్నారు.

## పేజర్ల పేలుళ్లవెనుక ఇజ్రాయెల్ వ్యూహం!



**టెల్‌అవీవ్, సెప్టెంబరు 19:** లెబనాన్‌లో హెజ్‌బొల్లా పేజర్ల పేలుళ్ల వెనక ఇజ్రాయెల్ ఎంతలా పనిచేసిందో నెమ్మదిగా వెలుగులోకి వస్తోంది. తాజాగా ముగ్గురు అమెరికా అధికారులు న్యూయార్క్‌టైమ్స్‌తో మాట్లాడుతూ చాలా లోతుగా టెల్‌అవీవ్ ప్లాన్ వివరించారు. ఇజ్రాయెల్ టెక్నాలజీ గురించి తెలిసిన హెజ్‌బొల్లా చీఫ్ నస్రుల్లా మొదటి నుంచి మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ వచ్చారు. లొకేషన్లు, ఇతర సమాచారం లీక్ కాకుండా పేజర్లను వాడేవారు. ఈ విషయం ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఎప్పుడో గుర్తించింది. ఎందుకైనా మంచిదని హంగేరీలోని బుడాపెస్ట్ కేంద్రంగా పేజర్లతయారీ షెల్ కంపెనీ ఏర్పాటు చేసింది. అదే బిఏసి కన్సల్టెంగ్.

బిఏసి సంస్థ అంతర్జాతీయంగా కమ్యూనికేషన్ల సరఫరాదారు వలే కనిపించేలా కార్యకలాపాలను మొదలుపెట్టింది. దీంతోపాటు పేజర్ల తయారీ దారులను కవర్ చేసుకొనేలా.. మరో రెండు షెల్ కంపెనీలను ఇజ్రాయెల్ ఏర్పాటు చేసింది. ఆ తర్వాత తైవాన్‌కు గోల్డ్ అపోలో బ్రాండ్‌ను వినియోగించుకొని పేజర్ల విక్రయానికి ఒప్పందం చేసుకొంది. సాధారణ వినియోగదారులకు మామూలు పేజర్లను విక్రయించింది. కానీ, 2022లో తొలిసారి స్వల్పసంఖ్యలో హెజ్‌బొల్లాకు కూడా తమ పేజర్లను విక్రయించింది. మరోవైపు ఫోన్ల లొకేషన్ల ఆధారంగా.. హెజ్‌బొల్లా సభ్యులను గుర్తించి.. దాడులు చేయడాన్ని ఇజ్రాయెల్ పరిపాటిగా మార్చింది. దీంతో ఈ యేడాది మొదట్లో హెజ్‌బొల్లా చీఫ్ నస్రుల్లా బహిరంగంగా టెలివిజన్‌లో మాట్లాడుతూ.. ‘మీ చేతుల్లో.. మీ భార్యలు, పిల్లల చేతుల్లో ఫోన్లే ప్రధాన ఏజెంట్లు. ఓ ఐరన్ బాక్స్‌లో పెట్టి తాళం వేసి పాతిపెట్టండి’ అని పిలుపునిచ్చారు. హెజ్‌బొల్లా కార్యకలాపాల వివరాలను ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లలో కమ్యూనికేట్ చేయొద్దని.. సంస్థ సభ్యులు ఎప్పుడూ పేజర్లను తమ వద్ద ఉంచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఇలాంటి అవకాశం కోసమే కాచుకొని ఉన్న ఇజ్రాయెల్ షెల్ కంపెనీ బిఏసి ఒక్కసారిగా ‘ప్రత్యేక’శ్రేణి పేజర్ల తయారీని వేగవంతం చేసింది. బ్యాటరీల వద్ద పిఇటిఎన్ అనే పేలుడు పదార్థాన్ని ఉంచి తయారుచేసింది. యుద్ధం వేళ కావడంతో తమ సైనికులు ఎటువెళ్లాలి అనే ఆదేశాలు పేజర్లలోనే వెళ్లేవి. ఈ యేడాది ఎండాకాలంలో లెబనాన్‌లో భారీ సంఖ్యలో పేజర్లు వచ్చాయి. వేలకొద్దీ ఫైటర్లకు వీటిని అందించారు. చివరికి అవే లెబనాన్‌లో తీవ్ర కలకలం సృష్టించి.. హెజ్‌బొల్లా కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీశాయి.

## కాంగ్రెస్ కాపీ పేస్ట్ పార్టీ..

### ఖర్గే లేఖకు నడ్డా కౌంటర్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** దేశంలోని ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ అధ్యక్షుడు లేఖాస్త్రాలు సంధించుకున్నారు. తమ అగ్రనేత రాహుల్‌గాంధీపై కమలం పార్టీ నేతలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల ప్రధాని మోడీకి లేఖ రాశారు. దీనికి గురువారం బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కౌంటర్ ఇచ్చారు. రాహుల్‌గాంధీని లక్ష్యంగా చేసుకుని బిజెపి నేతలు అత్యంత అభ్యంతరకర, హింసాత్మక ప్రకటనలు చేస్తున్నారని, వారిని క్రమశిక్షణలో పెట్టాలని కోరుతూ ఖర్గే లేఖ రాశారు. అందుకు నడ్డా బదులిస్తూ రాహుల్‌ను ఫెయిల్డ్ ప్రొడక్ట్ అని తీవ్ర వ్యాఖ్య చేశారు. ఆ ప్రొడక్ట్‌ను మార్కెట్‌లో విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ మెరుగులు దిద్దే ప్రయత్నం చేస్తోందని ఎద్దేవా చేశారు. రాహుల్ ఒత్తిడి కారణంగా కాంగ్రెస్ కాపీ పేస్ట్ పార్టీలా మారిందని విమర్శించారు. మోడీజిపై రాహుల్‌గాంధీ తల్లి సోనియాగాంధీ అవమానకర వ్యాఖ్యలు చేయలేదా? వాటికి మీరు ప్రచారం కల్పించలేదా? అప్పుడు కాంగ్రెస్ పార్టీ రాజకీయ నైతికతను మర్చిపోయిందా? మీ నేతలు మోడీని వివిధ పేర్లతో పిలవడమే కాకుండా, ఆయన తల్లిదండ్రుల్ని అవమానించారు అని ఆ లేఖలో పేర్కొన్నారు. రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడు రిజర్వేషన్ల రద్దు గురించి మాట్లాడారని గుర్తుచేశారు. భారత ప్రజాస్వామ్యాన్ని అత్యంత అవమానానికి గురిచేసింది కాంగ్రెస్సే. ఆ పార్టీ ఎమర్జెన్సీ విధించింది.

రాజ్యాంగ సంస్థల పరువుకు భంగం కలిగించడమే కాకుండా, వాటిని బలహీన పరిచింది అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే ఇటీవల రాహుల్‌గాంధీపై శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. భారత్‌లో రిజర్వేషన్ల వ్యవస్థను తొలగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విదేశీ పర్యటనలో ఉండగా రాహుల్ రిజర్వేషన్ల వ్యవస్థను తొలగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విదేశీ పర్యటనలో ఉండగా రాహుల్ వ్యాఖ్యానించారని, దీన్నిబట్టి కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందని గైక్వాడ్ విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజలకు దోహం చేసేలా ఉన్నాయి.

ఓ వైపు మరాఠాలు, ధంగార్లు, ఒబిసిలు రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తుంటే దాని ఫలితాలు పొందకముందే వాటిని రద్దు చేసేందుకు కాంగ్రెస్ చూస్తోంది. బిజెపి అధికారంలోకి వస్తే రాజానయంగాన్ని మారుస్తుందంటూ విషప్రచారం చేస్తున్నకాంగ్రెస్ ఇప్పుడు భారత్‌ను 400 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రచిస్తోంది అని ఆయన దుయ్యబట్టారు. రాహుల్ నాలుకను ఎవరైనా కోస్తే వారికి రూ.11 లక్షల రివార్డు అందిస్తామంటూ హద్దు దాటి విమర్శించారు. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. మనసంతా ద్వేషం నిండిన సేవకులే అటువంటి వ్యాఖ్యలు చేస్తారని, వారే నిజమైన ఉగ్రవాదులని అభివర్ణించింది.




గురువారం హర్యానాలో బిజెపి మేనిఫెస్టోను విడుదల చేస్తున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

## 36 ప్రధాన కులాలకు ప్రత్యేక అభివృద్ధి బోర్డులు

### మహిళలకు నెలవారీ 2100 ఆర్థికసాయం

### హర్యానాలో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో విడుదలచేసిన నడ్డా

**గురుగ్రామ్, సెప్టెంబరు 19:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి తన మేనిఫెస్టోను గురువారం విడుదలచేసింది. రాష్ట్రంలోని ఆధిపత్యంలో ఉన్న 36 సామాజిక వర్గాలకు ప్రత్యేక అభివృద్ధిబోర్డులు ఏర్పాటుచేస్తామని, ప్రతి జిల్లాలోను ఒలింపిక్‌క్రీడల నర్సరీలు ఉంటాయని, ప్రభుత్వరంగంలోని అన్ని ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుచేసి రోగులకు ఉచితవైద్యం అందిస్తామని చెప్పారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా రోహతక్‌లో బిజెపి మేనిఫెస్టోను విడుదలచేసారు. అగ్నివీర్‌లకు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు మహిళలకు నెలవారీ 2100 ఆర్థికసాయం అందిస్తామని, కాంగ్రెస్ పార్టీప్రకటించిన మొత్తం కంటే వంద రూపాయలు ఎక్కువ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగేముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇప్పటికే అగ్నివీర్‌లకుపోలీస్; మైనింగ్ గార్డు, ఫారెస్ట్ గార్డు ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్ అమలుచేస్తామని ప్రకటించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తామని చెప్పిన బిజెపి మొత్తం 20 ఎన్నికల హామీలతో సంకల్ప్‌పత్ర విడుదలచేసింది. ముందురోజే కాంగ్రెస్ పార్టీ విడుదలచేసిన మేనిఫెస్టోలో కూడా గ్యాస్ సిలిండర్‌ప్రస్తావనకు తెచ్చింది. పదేళ్లక్రితం హర్యానా ప్రతిష్ట ఎలాంటిదో తెలుసుకోవాలని, సిఫారసులు, లంచాలతోనే ఉద్యోగాలు వచ్చేవని అన్నారు. ఉపాది పేరిట అవినీతివల్లనే ప్రజలు శిక్షించారని, భూ కుంభకోణాలకు హర్యానా పెట్టిందిపేరు అని నడ్డా విమర్శించారు. కాంగ్రెస్ నిజమైన మేనిఫెస్టో భూకుంభకోణమని, రైతులు భూములు ఆక్రమించారని, వాటి వర్గీకరణలో కూడా మార్పులుచేసారని కాంగ్రెస్‌పార్టీ, చౌతాలా కుటుంబాలపై ధ్వజమెత్తారు. కేంద్రమంత్రి హర్యానా మాజీ సిఎం మనోహర్‌లాల్‌ఖట్టర్, బిజెపి రాష్ట్రచీఫ్ సతీష్ పూనియా రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మేంద్రప్రధాన్ ఇతర ముఖ్యనాయకులందరూ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి పాలనలో హర్యానా ఎంతో అభివృద్ధి సాధించిందని, ఎగుమతులు పదేళ్లలో 68 వేలకోట్లనుంచి 2.5 లక్షలకోట్లకు పెరిగాయన్నారు. వైద్యకళాశాలలు నేడు 15కి పెరిగాయని, సీట్లుకూడా 700నుంచి 2000కు పెంచామన్నారు. కేవలం 500 గ్రామాలకు మాత్రమే నిరంతర విద్యుత్ ఉంటే అదికాస్తా ఇపుడు 5800 గ్రామాలకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాచేస్తున్నట్లు తెలిపారు. హర్యానా బిజెపి చీఫ్ మోహన్ బరోలి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటయిన మరుసటిరోజునుంచే మేనిఫెస్టోలోని అంశాలు అమలుకుతెస్తామన్నారు. 2014, 2019 ఎన్నికల్లోని మేనిఫెస్టోలు పూర్తిగా అమలుచేసామన్నారు. ప్రస్తుతం హర్యానాలో వాతావరణం బిజెపికి అనుకూలంగానే ఉందన్నారు. హర్యానా బిజెపి మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ ఒపి ధన్‌కర్ మాట్లాడుతూ మొత్తం రెండులక్షలమేర సిఫారసులు వచ్చాయని, ప్రతిజిల్లాను సందర్శించామని, అన్నివర్గాలను సంప్రదించినట్లు తెలిపారు.

## కేజ్రీవాల్ కేబినెట్‌లోని వారే మళ్లీ మంత్రులుగా ప్రమాణం

### 21న సిఎంగా అతిశీతోపాటు అందరు మంత్రుల ప్రమాణాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** దేశరాజధాని ఢిల్లీ లో కొత్తప్రభుత్వం ఏర్పాటుకు ముఖ్యమంత్రి అభ్యర్థి అయి అతిశి కసరత్తులుచేస్తుత్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ప్రభుత్వంలోని నలుగురు మంత్రులు యధావిధిగా వారి పోర్టుఫోలియోలతోనే కొనసాగుతారని తెలుస్తోంది. శుక్రవారం ముఖ్యమంత్రిగా అతిశీ మర్లేనా ప్రమాణం చేయనున్నారు. మంత్రులు సౌరభ్ భరద్వాజ్, కైలాస్ గెహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్‌లు కూడా కొత్త ముఖ్యమంత్రితోపాటే ప్రమాణ స్వీకారాలుచేస్తారు. దళిత నేత ముకేష్ అహ్లావత్ కూడా మంత్రిగా ప్రమాణంచేస్తారు. సుల్తాన్‌పూర్ మాజ్రానుంచి ఆయన ఎమ్మెల్యేగా వచ్చారు. దీనితో అతిషికేబినెట్‌లో ఒక మంత్రిపదవి భర్తీ చేయాల్సి ఉంటుంది. మొత్తం అందరు మంత్రులుకూడా శుక్రవారమే ప్రమాణస్వీకారం చేస్తారు. పార్టీకూడా ఇందుకు సంబంధించి ఒకప్రకటన చేసింది. అతిశి 21వ తేదీ ప్రమాణం చేస్తారని ఆమెతోపాటే ఇతర మంత్రులు కూడా ప్రమాణస్వీకారంచేస్తారని తెలిపింది. 43 ఏళ్ల అతిశి మర్లేనా కల్కాజీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కీలకపోర్టుఫోలియోలు నిర్వహించి



అటు కేజ్రీవాల్; సిసోడియాలు జైలులో ఉన్నపుడు మొత్తం 14 శాఖలను పర్యవేక్షించారు. కేజ్రీవాల్ తనపై ఎంతో నమ్మకం ఉంచారని అందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కేజ్రీవాల్ మళ్లీ సీఎంచేసేందుకు తాను శక్తివంచనలేకుండా కృషిచేస్తానని స్పష్టంచేసారు. తనలాంటి మహిళా నాయకులకు కేవలం ఆప్‌లాంటి పార్టీల్లోనే న్యాయం జరుగుతుందని, తనపై ఉంచిన అచంచల విశ్వాసాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు కృషిచేస్తానని అతిశి మర్లేనా అన్నారు. ముఖ్యమంత్రులుగా షీలా దీక్షిత్, సుష్మస్వరాజ్‌ల తర్వాత మూడో మహిళా ముఖ్యమంత్రిగా అతిశి బాధ్యతలు చేపడుతున్నారు.

## ట్రంప్ ర్యాలీలో పాల్గొన్న వారికి వింత అనారోగ్యం

### అది రసాయన దాడేనా?

**వాషింగ్టన్, సెప్టెంబరు 19:** అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ.. మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌పై ఇటీవల వరుస హత్యాయత్నాలు తీవ్ర కలకలం రేపాయి. వీటిపై ఎఫ్‌బిఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ ట్రంప్ ర్యాలీలో పాల్గొన్న కొందరు మద్దతుదారులు వింత అనారోగ్యానికి గురవడం చర్చనీయాంశమైంది. దాదాపు 20 మందికి కంటి, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో రసాయన దాడి జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ గత వారం అరిజోనాలోని టక్సన్ ప్రాంతంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మద్దతుదారులు హాజరయ్యారు. అయితే, ర్యాలీ పూర్తయి ఇంటికి వెళ్లిన తర్వాత కొంతమంది అనారోగ్యానికి గురైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ముఖ్యంగా వేదికపై ట్రంప్ వెనుక వైపు కూర్చున్న వారికి.. కొన్ని గంటల తర్వాత అనేక ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురయ్యాయట.

వీరిలో కంటిచూపు మసకబారడం, ముఖం ఉబ్బిపోవడం, తీవ్రమైన మగత వంటి లక్షణాలు కన్పించాయని సదరు కథనాలు పేర్కొన్నాయి. కొందరు ఆస్పత్రిలో చేరాల్సిన పరిస్థితి తలెత్తింది. వీరి అనారోగ్యం గురించి తెలుసుకున్న ట్రంప్ ప్రచార బృందం బాధితుల నుంచి వివరాలు సేకరించే పనిలో పడింది. వీరికి ఏమైందన్న దానిపై ఇప్పటికీ స్పష్టమైన సమాచారం లేదు. కానీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మరింతజాగ్రత్తగా ర్యాలీలు ఏర్పాటు చేస్తామని ట్రంప్ బృందం హామీ ఇచ్చింది.

అయితే, ఇది రసాయన దాడి అని అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ, బాధితుల లక్షణాలను బట్టి చూస్తే కెమికల్ రియాక్షన్ వల్లే అయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ట్రంప్ లక్ష్యంగా మరో దాడి జరిగి ఉండొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఒకప్రాంతంలో కూర్చున్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవడంపై విచారణ చేస్తున్నారు.

# దేవాదాయ శాఖలో అర్చకుల బదలీలపై సందిగ్ధం

**మార్గదర్శకాలు రూపొందించిన ప్రభుత్వం, వ్యతిరేకించిన అర్చకులు**

**హైకోర్టును ఆశ్రయించడంతో తాత్కాలిక స్టే**

**కౌంటర్ దాఖలుకు సిద్ధమవుతున్న దేవాదాయ శాఖ**

**అమలుకు నోచుకోని గత సర్కారు జారీ చేసిన జిఓ 64**

**అర్చకులు కూడా సాధారణ ప్రభుత్వ ఉద్యోగులే : దేవాదాయ శాఖ**

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణలోని దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకుల బదలీలపై సందిగ్ధం నెలకొంది. సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే అర్చకులను కూడా బదలీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మూకుమ్మడిగా వ్యతిరేకించడంతో ఆ ప్రక్రియకు తాత్కాలింగా బ్రేక్ పడింది. అర్చకుల బదలీలలను ఆ శాఖలోని కొందరు అధికారులు వ్యతిరేకిస్తుండగా, మరికొందరు అధికారులు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. ఇప్పటి వరకు దేవాదాయ శాఖలో అర్చకులు మినహా మిగతా ఉద్యోగులు అంటే కార్యాలయ సిబ్బందిని మాత్రమే ఒక ఆలయం నుంచి మరో ఆలయానికి బదలీ చేసే వారు. అర్చకులు మాత్రం అదే దేవాలయంలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ వస్తున్నారు. అయితే, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అర్చకులు సైతం వేతనాలు తీసుకుంటున్న నేపథ్యంలో వారిని కూడా ఆలయ ఉద్యోగులుగానే పరిగణిస్తూ బదలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు దేవాదాయ శాఖ రెండు నెలల కిందటే కసరత్తు ప్రారంభించింది. దేవాదాయ శాఖలో కొందరు అర్చకులు ఎన్నో ఏళ్లుగా ఒకే ఆలయంలో పని చేస్తున్నారు. వీరందరి జాబితా తయారు చేసి ఆయా దేవాలయాల ఉద్యోగుల వివరాలను, వారు బదలీలో ఏ దేవాయాలన్ని కోరుకుంటున్నారో వెల్లడించాలని పేర్కొంటూ ప్రొఫార్మాను ఆయా దేవాలయాలకు పంపించింది. ఆ వివరాలను సేకరించి ఉమ్మడి జిల్లాను యూనిట్‌గా తీసుకుని అంతర్‌జిల్లా బదిలీలు చేయాలని నిర్ణయించింది. అర్చకులతో పాటు వేద పండితులను కూడా బదలీ చేయాలని దేవాదాయ శాఖ నిర్ణయించడం విశేషం. రాష్ట్రంలోని దేవాలయాలకు వచ్చే ఆదాయం ఆధారంగా వాటి స్థాయిని విభజించి ఏడాదికి రూ.2 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వాటిని నేరుగా పర్యవేక్షిస్తూ తన ఆధీనంలోనికి తీసుకుంది. ఈ దేవాయాల్లో పనిచేస్తున్న అర్చకులకు ఉద్యోగుల తరహాలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలను చెల్లిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఇలాంటి దేవాలయాలు ఉండగా, వీటిలో దాదాపు 2500 మంది అర్చకులు పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా, దేవాదాయ శాఖలో ప్రతీ సంవత్సరం 20 శాతం మంది ఉద్యోగులను బదలీ చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. బదలీలకు సంబంధించిన మార్గదర్శకాలను వెల్లడిస్తూ జీఓ నం.64ను జారీ చేసింది. అయితే, అది అమలుకు నోచుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం బదలీలకు సిద్ధమై తాజాగా జీఓ నం.243ని జారీ చేసింది. ఇదిలా ఉండగా, వైష్ణవ ఆగమశాస్త్ర సంప్రదాయాన్ని అనుసరించి పూజలు నిర్వహించే వైష్ణవ దేవాలయాల్లో పద్దతులకు శైవ ఆగమాలను అనుసరించే శివాలయాల్లో పూజా విధానం భిన్నంగా ఉంటుంది. ఈ అంశం ఆధారంగా భద్రాచలం దేవాలయ అర్చకులు ప్రభుత్వ బదలీల నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు బదలీల ప్రక్రియపై తాత్కాలిక స్టే మంజూరు చేసింది. దీంతో బదలీల ప్రక్రియకు సంబంధించి కొత్త మార్గదర్శకాలను రూపొందించి ఆమేరకు అర్చకుల బదలీల ప్రక్రియను ప్రారంభించేలా తాజాగా దేవాదాయ శాఖ కసరత్తు ప్రారంభించింది. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు మంత్రులు మొదలు స్థానిక ఎమ్మెల్యేలను కలుస్తూ బదలీలపై ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించారు. అయితే, దేవాదాయ శాఖలోని కొందరు ముఖ్య అధికారులు అర్చకులు కూడా సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వేతనాలు తీసుకుంటున్నందున వారిని బదలీ చేయాల్సిందేనన్న అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం.



గురువారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

## ఆగమ శాస్త్రాలకు ఇస్తున్న ప్రాధాన్యత భక్తులకూ ఇవ్వాలి

**వేములవాడలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలి**

**దేవాలయాల్లో సౌకర్యాలపై మంత్రి కొండా సమీక్ష**

**పాల్గొన్న మంత్రులు పొంగులేటి, పొన్నం, సీతక్క**

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దేవాలయాల నిర్వహణలో ఆగమ శాస్త్రాలకు ఇస్తున్న ప్రాధాన్యతే భక్తులకు సౌకర్యాల కల్పనలోనూ ఇవ్వాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రస్తుతం చేపట్టే అభివృద్ధి పనులు వందేళ్ల వరకూ మనగలిగేలా ఉండాలని పేర్కొన్నారు. గురువారం తెలంగాణ సచివాలయంలో దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాల కల్పన, అభివృద్ధి పనులపై మంత్రులు పొంగులేటి, పొన్నం, సీతక్కతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ పలు దశలుగా చేపట్టే దేవాలయ అభివృద్ధి పనులు కొనసాగింపుగా ఉండేలా సమర్థవంతంగా కార్యాచరణ అమలు చేయాలన్నారు. వేములవాడ దేవాయలంలో ప్రస్తుతం ఉన్న ధర్మగుండాన్ని కేవలం స్వామి వారి అభిషేకానికి ఉపయోగించి దేవాలయం పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేలా షాపుల నిర్వహణ విషయంలో యజమానులకు కచ్చితమైన మార్గదర్శకాలను సూచించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం ఆలయ విస్తరణకు ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో భూసేకరణ పనులు చేపట్టాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి దేవాలయాన్ని సందర్శించి కచ్చితమైన నిర్ణయానికి వస్తామని పొంగులేటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దసరా పండుగను పురస్కరించుకుని బాసరలో నిర్వహించే శరన్నవరాత్రుల ఉత్సవాలు పోస్టర్‌ను మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు ఆవిష్కరించారు. దేవాలయాల్లో సింథటిక్ బదులు చేనేత శాలువాలు, బ్యాగులు వాడాలని ఈ సమీక్ష సందర్భంగా కొండాకు మంత్రి పొన్నం వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

## 57 ఉప కులాలను ఎస్సీ-ఎలో చేర్చేందుకు కృషి చేస్తా

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** 57 ఉపకులాలను గ్రూప్-ఎలో చేర్చేందుకు కృషిచేస్తానని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ హామీ ఇచ్చారు. ఈమేరకు బైరి వెంకటేశ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు మంత్రి దామోదరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ ఉప కులాల జన గణన చేపట్టి గ్రూప్ ఏలో నమోదు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర 57 ఉప కులాలను ఎస్సీ-ఏ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వ్యర్థాల తొలగింపునకు హైడ్రా టెండర్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో చెరువులు, నీటి వనరులను సంరక్షించడమే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా మరో ముందడుగు వేసింది. వ్యర్థాల తొలగింపుపై ఫోకస్ పెట్టింది. జూలై 19న ఏర్పాటైన హైడ్రా ఇప్పటివరకు 24ప్రాంతాల్లో 262 అక్రమ కట్టడాలను కూల్చివేసింది. అయితే తాజాగా కూల్చిన వ్యర్థాలను తరలించేందుకు కాంట్రాక్టు సంస్థల నుంచి టెండర్లను ఆహ్వానించింది. గురువారం నుంచి ఈప్రక్రియ ప్రారంభం కాగా ఈనెల 27వరకు అవకాశం ఇచ్చింది. అయితే చెరువులు, కుంటలు ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌ల పరిధిలో చాలామంది ఆక్రమించి భారీ భవంతులు నిర్మించుకున్నారు. వాటినిక హైడ్రా బుల్డోజర్లు, జేసీబిలతో కూల్చేసింది. ఇప్పటివరకు వాటి ఖర్చు ప్రభుత్వం భరించింది. అయితే వ్యర్థాల తొలగింపు ప్రక్రియకు కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో ఆఖర్చులను ప్రస్తుతానికి ప్రభుత్వం భరించి ఆతర్వాత అక్రమణలకు పాల్పడ్డవారినుంచి వసూలు చేస్తుందా..లేదా ప్రభుత్వమే భరిస్తుందా అన్నది తేలాల్సి ఉంది.



పాతబస్తీలో ధ్వంసమైన ఇల్లు

## హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్‌లో టపాసులు పేలి ఇల్లు ధ్వంసం

**తల్లి మృతి, కూతురు పరిస్థితి విషమం, ఏడుగురికి గాయాలు**

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని ఓ ఇంట్లో టపాసులు పేలి ఇల్లు ధ్వంసమైన సంఘటన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఏడు మంది గాయాలు పాలయ్యారు. ఆసుత్రిలో చికిత్స పొందుతూ షాకీరా బేగం (60) మృతి చెందగా ఆమె కుమార్తె సమీనా బేగం పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ కథనం ప్రకారం.....కిషన్‌బాగ్ కాశీబుగ్గ మందిరం సమీపంలోని ఓ రేకుల ఇంట్లో హఫీజ్ ఖాన్ (72) కుమారుడైన మహ్మద్ వసీం (29) ఎటువంటి లైసెన్సు లేకుండ ఇంట్లో టపాసులను తయారు చేస్తున్నాడు.

దీపావళీ సందర్భంగా పెద్ద ఎత్తున టపాకాయలు తయారు చేయటానికి ముడి సరుకు తెచ్చి ఇంట్లో ఉంచాడు. కాగా బుధవారం రాత్రి ఇంట్లో టపాసులు తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు టపాసులు పేలటంతో ఇల్లు పూర్తిగా ధ్వంస మైంది. ఈ సంఘటనలో హఫీజ్ ఖాన్ భార్య షాకీరా బేగం (60), కుమారుడు మహ్మద్ వసీం (29), కుమార్తెలు సాజిదా బేగం (34), నేహా బేగం (32), సమీనా బేగం (30)తో పాటు వీరి పిల్లలు గాయాలు పాలయ్యారు.

కాగా తీవ్రగాయాల పాలైన షాకీరా బేగం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతి చెందింది. సమీనా బేగం పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదివాసీ గిరిజనులపై అత్యాచారాలు, దాడులు, అక్రమ కేసులు

**గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా.కళ్యాన్ నాయక్**



**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, అక్కడ నివసిస్తున్న గిరిజనులపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను బిజెపి నేతలు కోరారు. గురువారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరుగుతున్న వాటిపై ఫిర్యాదు చేశారు. ట్రైబల్ చట్టం ప్రకారం ట్రైబల్స్ మాత్రమే ఏజెన్సీ ప్రాంతంలో ఉండాలి కానీ, ఆ జిల్లాలో 500 మందికిపైగా ముస్లిం కుటుంబాలు నివాస ప్రాంతాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నాని వివరించారు. ఆసిఫాబాద్ జిల్లాలో నివసిస్తున్న 64కిపైగా ముస్లిం కుటుంబాలు గిరిజన ఆదివాసం మహి ళలను లవ్ జిహాద్ పేరుతో వివాహం చేసుకుంటునా్రన్నారు. అదేవిధంగా అక్కడి నివసిస్తున్న గిరిజన ఆదివాసులపై ముస్లిం కుటుంబాలు ఆధిపత్యపోరు చెలాయిస్తూ భూకబ్జాలకు, ఇండ్లు, ప్రభుత్వ పథకాలను అక్రమంగా విని యోగించుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులపై దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఓట్ల కోసం పాకులాడటం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంలో గవర్నర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే ఆసిఫాబాద్ జిల్లా జైనూరు వచ్చి గిరిజనులకు వెంటనే న్యాయం చేస్తానని, పిసా చట్టం అమలు అయ్యేటట్లు కృషి చేస్తానని హామి ఇచ్చారన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో సీనియర్ నేతులు బక్కునాథ్‌నాయక్, రవినాయక్, విజయ్, రాజు రాథోడ్, రితేష్ రాథోడ్, బానోత్ అనూష, బానోత్ జ్యోతిలు ఉన్నారు.

## ఒదిగి ఎదిగిన నేత మహేష్‌కుమార్‌గౌడ్

**ఆత్మీయ సత్కార సభలో పలువురు మంత్రులు, పార్టీ నేతలు**




మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఆత్మీయసత్కారం చేస్తున్న విహెచ్., పొన్నం, సీతక్క, కె.కె., ఆది శ్రీనివాస్, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** అట్టడుగు వర్గాలకు చెందిన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ విద్యార్థి దశ నుండి ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ జెండా వదలకుండా, పార్టీ మారకుండా పార్టీలోనే ఉంటూ ఒదిగి ఎదిగిన నేత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆధ్వర్యం, సభాధ్యక్షతన టిపిసిసి నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు గురువారం రవీంద్ర భారతిలో ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీలు అమీర్ అలీఖాన్, ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యేలు వినోద్, వీర పల్లి శంకర్, మక్కన్‌సింగ్ ఠాకూర్, వ్యవసాయ శాఖ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు నిర్మలా జగ్గారెడ్డి, అనిల్, శివసేనరెడ్డి, ప్రీతం, సాయికుమార్, కె.సుజాత, చల్లా నరసింహారెడ్డి, ఎం.వీరయ్య, రోహన్‌రెడ్డి, బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీమంత్రి శంకర్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

పొన్నం మా ట్లాడుతూ మహేష్ వారసత్వ రాజకీయాలు కాకుండా బలహీనవర్గాల నుండి పైకివచ్చిన వ్యక్తి అని, అవకాశాల కోసం ఎదురుచూడకుండా ఎక్కువ శ్రమపడి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్తూ పార్టీని నడిపే వ్యక్తిగా నియాకమకం అయ్యారని ప్రశంసించారు. బల హీనవర్గాల మంత్రిగా కులగణనకు సంబంధించి అసెంబ్లీలో బిల్లు పెట్టుకున్నామని నిధులు కేటాయించు కున్నామని, బిసి కమిషన్ ఏర్పడిన వారం రోజుల్లోనే కులగణనపై కమిటీ చేశామన్నారు. గత ప్రభుత్వంలో బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు కూడా అమలు కాలేదని, గత పది సంవత్సరాలుగా బిజెపి బలహీనవర్గాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. పార్టీని బలోపేతం చేస్తూ మనమంతా ముందుకుపోదామని పిలుపునిస్తూ మహేష్ కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బి.మహేష్‌కుమార్‌గౌడ్ తన స్పందనలో రాహుల్ గాంధీ వదిలిన బిసి బాణాన్ని, సోనియాగాంధీ పంపిన సందేశాన్ని, ఖర్గే పంపిన సైనికుడిని నేను అన్నారు. ఉత్తర భారతదేశంలోని అగ్రవర్ణాలకు ధీటుగా కులగణన జరగాలని, ఈ దేశంలలోనున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు న్యాయం జంగాలన్న అకుంటిత దీక్షతో ఆనాటి భారత్‌జోడో యాత్ర నుండి నేటి వరకు పోరాడుతున్న మహానుభావుడు రాహుల్ అన్నారు.

నన్ను కాంగ్రెస్ అధినాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా చేసిన ధ్యేయాన్ని మరువకుండా వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా అందరితో కలసి కట్టుగా, ఐక్యంతో బిసిలకు వన్నెతెస్తూ ముందుకువెళుతూ లక్ష్యసాధన చేసి చూపిస్తానని, ధ్యేయాన్ని నెరవేరుస్తానని వాగ్దానం చేశారు. అనంతరం వి.హెచ్ అధ్యక్షోపన్యాసం చేశారు.

## రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా వ్యవసాయ నిపుణులు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా తెలంగాణ సర్కార్ రైతు సంక్షేమ కమిషన్‌ను కొత్తగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిషన్‌కు ఛైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ కమిషన్‌లో ఆరుగురు సభ్యులకు గాను కొందరు వ్యవసాయ నిపుణులు ఉంటారు. మిగిలిన వారు కాంగ్రెస్ నేతలు అయినప్పటికీ వారికి వ్యవసాయంపై మంచి పట్టు ఉండాల్సి ఉంది. ఈ కమిషన్ వివిధ అంశాలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది. వ్యవసాయం లాభసాటిగా ఉండటానికి, రైతులకు భరోసా కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యలను గూర్చి సిఫార్సులు చేస్తుంది. ప్రధానంగా నకిలీ విత్తనాల నియంత్రణ, రసాయన ఎరువుల వినియోగం నియంత్రణ, జీవన ఎరువుల వినియోగం ద్వారా పంటలు పండించేలా ప్రోత్సహిస్తుందనే దిశగా ఈ కమిషన్ పనిచేస్తుంది.

## కొడంగల్, ఖమ్మంలో వచ్చే నెలాఖరులోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను ప్రారంభించాలి

**అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



గురువారంసచివాలయంలో ఇంటిగ్రేటెండ్ రెసిడెన్షియల్ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం లో మాట్లాడుతున్న సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** కొడంగల్, మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంభించాలని ప్రభుత్వంనప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెండ్ రెసిడెన్షియల్ స్కూల్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం సచివాయలంలో సిఎస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పరిపాలన అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల ప్రక్రియను నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూముల కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై చర్చించారు. ఇంటిగ్రేటెండ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యకార్యదర్శులు నవీన్‌మిట్టల్, బి.వెంకటేశం, సందీప్‌కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్‌లు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2వ తేదీ నుంచి 14 వరకు పాఠశాలలకు దసరా సెలవులు

**12న విజయదశమి పర్వదినం..**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** తెలంగాణలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 14 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 12న దసరా పండుగ ఉంది. 15వ తేదీ నుంచి యథావిధిగా పాఠశాలలు తెరుచుకుంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. దసరా పర్వదినానికి ముందు తెలంగాణలో 9 రోజులపాటు బతుకమ్మ పండుగ ఉంటుంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మ పండుగతో ప్రారంభమై, దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. దసరా రెండురోజుల ముందు సద్దుల బతుకమ్మ పండుగ ఉంటుంది.

## మంత్రి పొన్నంకు గల్ఫ్ జెఎసి సన్మానం

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం జిఓ విడుదల చేయడానికి చొరవ తీసుకున్నందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గల్ఫ్ జెఎసి బృందం గురువారం తెలంగాణ సచివాలయంలో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ బీఎం వినోద్‌కుమార్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు మంద భీంరెడ్డి, గల్ఫ్ జెఎసి నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఎపి సిఎం కోడలు నారా బ్రాహ్మణి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ బోర్డు సమావేశంలో సిఎంతో పాటు డిపూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కోచైర్మన్ శ్రీనిరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారితో పాటు ఏపీ సిఎం చంద్రబాబు కోడలు, మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి పాల్గొన్నారు. నారా బ్రాహ్మణి హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌లో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అయితే తెలంగాణలో ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్సిటీలో భాగంగా ఆమె చర్చల్లో పాల్గొనడం ఆసక్తిగా మారింది. ఈ ఏడాది నుంచి తాత్కాలికంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లేక న్యాక్ లేదా నిథమ్‌లో స్కిల్ యూనివర్సిటీ నిర్వహించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. రంగారెడ్డిన జిల్లా ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.




గాంధీభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

## ఒకేసారి ఎన్నికలు మంచివే.. సాధ్యాసాధ్యాలు ఆలోచించాలి

**కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు మంచివే కానీ, సాధ్యసాధ్యాలు ఆలోచించాలని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక గురించి కేబినెట్ సమావేశంలో చర్చించే ముందు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిద్ నివేదికలో వాస్తవాలు లేవన్నారు. ఆయన ఎవరిని కలిసి మాట్లాడారు? ఎక్కడ మీటింగ్ పెట్టారన్న విషయాలు క్లారిటీ లేదన్నారు. జమిలీ ఎన్నికలు పెట్టాల్సి వస్తే 18 సవరణలు చేయాల్సి వస్తుందన్నారు. ఇప్పుడు జరుగుతున్న నాలుగు రాష్ట్రాలలో ఒకేసారి ఎన్నికల జరపాలేకపోతున్నారు. దేశం అంతా ఒకేసారి ఎలా సాధ్యం, బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. లోకసభలో 362 ఎంపిల మద్దతు, రాజ్యసభలో 164 ఎంపిల మద్దతు కావాలన్నారు. 14 రాష్ట్రాలు మద్దతు ఇవ్వాలన్నారు. బిజెపి నాయకులు ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇటువంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఒకదేశం ఒకే ఎన్నికలు చెప్పడానికి సులువుగా ఉంటుంది, వినడానికి చాలా బాగుంటుంది, కానీ చాలా సవరణలు చేయాల్సి వస్తుందన్నారు. గతంలో పెద్ద నోట్ల రద్దు సైతం ఇదేవిధంగా ఎవరికి తెలియకుండా చేశారన్నారు. దాని వల్ల ఎంత లాభం జరిగింది, ఎన్ని లక్షల కోట్ల నల్లధనం వచ్చిందని ప్రశ్నించారు. బిజెపి డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలన్నారు. జమిలి ఎన్నికలపై ఎన్‌డిఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రాల ఆమోదం లేకుండా జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యం, ఎందుకంటే ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, పరికరాలు సిబ్బంది కూడా సరిపడా ఉండాలన్నారు. లోకసభ పదవి కాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 83, అసెంబ్లీ పదవికాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 172లో మూడేసి సెక్షన్‌లను ప్రధానంగా సవరించాల్సి ఉంటుంది.

# జమిలి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయించడం హర్షణీయం

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** జమిలీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రధాన అడ్డంకిగా ఉన్న అసెంబ్లీలు, పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలకు పల్‌స్టాప్ పెట్టి జమిలి ఎన్నికలు నిర్వహరణపై తీసుకున్న నిర్ణయం స్వాగతించదగిన పరిణామం అన్నారు.
దేశ వ్యాప్తంగా ఐదు సంవత్సరాలలో ఎదో ఒక చోట ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికోడ్ అమల్లో ఉండటం, దీని ద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వం నిర్ణయాలకు ఆటంకంగా మారతున్నాయన్నారు. కొన్ని సార్లు సాధరణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఉందన్నారు.
దీంతో పాటు కనీస సేవలను అందించడంపైన ప్రభావం పడుతుందన్నారు. ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా ధ్వని కాలుష్యం ట్రాఫిక్ జాంల కారణంగా ప్రజలకు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.
వేర్వేరుగా ఎన్నికల నిర్వహణ కారణంగా ఖజానాపై ఆర్థికంగా భారం పడుతుందన్నారు. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా అవుతున్న ఖర్చు రూ.4500కోట్లపైగా ఉందన్నారు. మరోవైపు దేశంలో చాలా ప్రాంతాల్లో ప్రాంతీయ పార్టీ ప్రభావం స్పష్టంగా ఉంది. పార్లమెంటు ఎన్నికల సమయంలో కేవలం జాతీయ సమస్యలపైనే చర్చ జరుగుతున్న మాట వాస్తవం అన్నారు. అందుకే జమిలీ ఎన్నికల ద్వారా జాతీయ అంశాలతోపాటుగా ప్రాంతీయ సమస్యలపైన నమూన స్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. ప్రాంతీయ పార్టీల ప్రభావం కూడా కొనసాగుతూనే ఉంటుంది.
వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ పట్ల నిరాసక్తత పెరిగి ఓటరు శాతం తగ్గటం స్పష్టంగా కనబడుతోంది. దీనికి జమిలి ఎన్నికలు ఓ పరిష్కారాన్ని చూపుతాయని భావిస్తున్నానన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ కొన్ని కీలక అంశాలను ప్రస్తావించింది. జమిలీ ఎన్నికల కారణంగా దేశంలో ద్రవ్యోల్బణంలో 1.1శాతం తగ్గుతుందని కమిటీ పేర్కొంది. ఇందుకు సాంకేతిక అంశాలను కూడా పేర్కొంది. దీంతో పాటు వేర్వేరుసార్లు ఎన్నికల నిర్వహణ కారణంగా ఆర్థిక పరమైన కార్యక్రమాలు తగ్గి జిడిపిపై ప్రభావం పడుతోందని కమిటీ వెల్లడించింది. 1951 నుంచి 1967 వరకు దేశంలో ఒకసారి ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత వివిధ కారణాలతో ఎన్నికల ప్రక్రియలో మార్పులు వచ్చాయి. కానీ 1999లో లా కమిషన్ 170వ రిపోర్టు, 205లో పార్లమెంటరీ కమిటీ 79వ రిపోర్టులు కూడా ఒకేసారి అసెంబ్లీలు పార్లమెంటు, ఎన్నికల జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కేబినెట్ నిర్ణయంపై దేశ వ్యాప్తంగా చర్చకు ప్రోత్సాహించడం, జమిలీ ఎన్నికల నిర్వహణ అమలు కోసం కేంద్రం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేయనుంది. ఇప్పుడు వ్యతిరేకిస్తున్న పార్టీలు కూడా త్వరలోనే దీనికి సహకరిస్తాయన్న విశ్వాసం ఉందన్నారు.



# అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్ బర్త్‌డే

**న్యూయార్క్, సెప్టెంబరు 19:** నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్షంలోనే తన 59వ పుట్టినరోజును జరుపుకున్నారు. తన తోటి వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌తోపాటు ఇంటర్నేషనల్ స్పేస్ క్రాఫ్ట్‌లోనే ఆమె పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఆమె స్పేస్‌స్టేషన్‌లోనే సుదీర్ఘకాలంగా గడుపుతున్నారు. గతంలో 2012 స్పేస్ మిషన్‌లో కూడా సునీతా విలియమ్స్ అంతరిక్షంలోనే తన పుట్టినరోజును జరుపుకున్నారు. తాజాగా రెండోసారి కూడా ఐఎస్ఎస్‌లోనే పుట్టినరోజును జరుపుకుంటున్నట్లు ఆమె సందేశం పంపించారు. ఈఏడాది జూన్ ఆరోతేదీనుంచి ఆమె అంతరిక్షంలోనే గడుపుతున్నారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌మిషన్‌లోభాగంగా ఇతర వ్యోమగాములతోకలిసి సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి వెళ్లారు. సాంకేతికపరమైన సమస్యలతో బోయింగ్ స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ జాప్యం జరిగి 2025 ఫిబ్రవరిలోనే భూమికి దిగి వస్తుందని శాస్త్రవేత్తలుతెలిపారు. సుదీర్ఘకాలంగా సాగుతున్న ఈ కార్యాచరణలోసునీతా తన తోటి వ్యోమగాములు తమ సంక్లిష్టమైన శాస్త్రీయపరిశోధనలు, నిర్వహణ అంశాలను ఆర్బిటింగ్ ల్యాబ్‌లో కొనసాగిస్తున్నారు. పుట్టినరోజున విలియమ్స్ సహచరుడు విల్‌మోర్ స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ చుట్టూ రౌండ్లు కొట్టారు. ఈ స్పేస్‌క్రాఫ్ట్‌లోనే వారు భూమికి రావాల్సి ఉంది. సునీతా అత్యవసర నిర్వహణ పనులు సమీక్షించారు. క్లీనింగ్‌తోపాటు పొగవచ్చే డిటెక్టర్లను కూడా పరిశీలించారు.

# సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

### 21నుంచి అత్యవసర సేవలకు హాజరు

**కోల్‌కతా, సెప్టెంబరు 19:** ట్రైనీడాక్టర్‌హత్యాచారంకేసులో న్యాయంజరగాలని డిమాండ్‌చేస్తూ 40 రోజులుగా కొనసాగిస్తున్న నిరసన ఉద్యమాన్ని వైద్యులు నిలిపివేసారు. శనివారం నుంచి తాము విధుల్లోకి హాజరవుతామని వెల్లడించారు. రాష్ట్రముఖ్యమంత్రి మమతా బెనర్జీతో జరిపిన చర్చల్లో 90శాతానికిపైగా డిమాండ్ల పరిషానకరం కావడంతో వైద్యులు సమ్మెను విరమించి విధుల్లోకి రావాలనినిర్ణయించుకున్నారు. దీనికితోడు దక్షిణ బెంగాల్‌లోకూడా భారీ ఎత్తున వరదలు ముంచుకురావడంతో వైద్యసేవలు అత్యవసరమని భావించి విధులకు హాజరు అవుతామని డాక్టర్లు వెల్లడించారు. దీనికితోడు ఆర్జీకర్ ఆసుపత్రివద్ద వేసినషామియానాలు, ఫ్యాన్లు అన్నింటినీ తొలగించారు. అయితే వైద్యులు మాత్రం పోలీసుల ఒత్తిడి ఉందని కొంత అనుమానాలు వ్యక్తంచేసారు. స్వాస్థ్యభవన్‌వద్దకూడా నిరసనకు ఉపక్రమించడంతో ముందు అక్కడ వేసిన షామియానాలు, వెదురు బొంగులు అన్నింటినీ ఏర్పాటుచేసిన యజమానులు వాటిని తొలగించారు. దీనితో వైద్యులు అక్కడ నిరసనను విరమించుకున్నారు. ఇక దర్యాప్తుపరంగాచూస్తే ఆర్జీకర్ సంఘటనలో టిఎంసిపి నాయకుడు ఆశిష్ పాండేను అరెస్టుచేసారు. సంఘటన జరిగిన రోజున పాండే సాల్ట్‌లేక్ గెస్టుహౌస్‌లో ఉన్నట్లు సిబిఐ తన దర్యాప్తులో గుర్తించింది. గెస్ట్ హౌస్ సిబ్బంది తమసిసిటివి ఫుటేజిని అందచేయడంతో పాండే కనిపించాడు. దీనితో ఆ ఫుటేజిని సిబిఐకి అందచేసారు



# స్పెయిన్ సందర్శనకు సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన రాయబారి జువాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 19:** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం సాయంత్రం స్పెయిన్ రాయబారి జువాన్ ఆంటోనియా మార్చ్ పుజోల్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్పెయిన్‌ను సందర్శించాల్సిందిగా సిఎం రేవంత్‌ను జువాన్ ఆహ్వానించారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై సిఎం రేవంత్‌ను అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పెయిన్ రాయబారి పుస్తకాన్ని అందజేశారు.

# పాల ఉత్పత్తి పెంపుతోనే శ్వేత విప్లవం

### గుజరాత్‌లో శ్వేతవిప్లవం 2.0

### ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** పాడిపరిశ్రమ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళితేనే పాల ఉత్పత్తి పెరిగి శ్వేతవిప్లవం వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గురువారం గుజరాత్‌లో అమిత్‌షా శ్వేత విప్లవం 2.0ను ఆవిషనకరించారు. మహిళా సాధికారత, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా ఇందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన అన్నారు. ప్రధానిమోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేపట్టిన మూడు ముఖ్యకార్యక్రమాల్లో ఇది కూడా ఒకటి. మహిళా రైతులకు సాధికారత కల్పించడం, స్థానిక పాల ఉత్పత్తిని పెంపొందించడం డెయిరీ మౌలిక సదుపాయాల బలోపేతం డెయిరీ ఎగుమతులకు ఊతం అందించడమే దీని ప్రధాన లక్ష్యాలు. దేశంలో ఎక్కువమంది మహిళలు పాడిపరిశ్రమలోనే ఉన్నారని, ఒక్క గుజరాత్‌లోనే 60వేల కోట్లరూపాయల వ్యాపారం జరుగుతోందని అమిత్‌షా పేర్కొన్నారు. ఈ శ్వేత విప్లవం మహిళా సాధికారత పెంచడంతోపాటు పోషకాహార లోపం నివారించేందుకు సహకరిస్తుందని అన్నారు.



70 ఏళ్లుగా దేశంలో సంస్కరణలు ఉన్నప్పటికీ సహకార రంగంలోమాత్రం సకాలంలో సంస్కరణలుచేపట్టలేదని, దీని ద్వారా ఉపాధి కల్పన జరుగుతుందని షా ఆశాభావం వ్యక్తంచేసారు. కాగా పాల వ్యాపారులకోసం దేశవ్యాప్తంగా రూపే కిసాన్‌క్రెడిట్‌కార్డులను తీసుకొచ్చామని, దీనితోపాటు డెయిరీ కోఆపరేటివ్‌సొసైటీల్లో మైక్రోఎటిఎంల ఏర్పాటును అమిత్‌షా ప్రారంభించారన్నారు. 67,930 ప్రాథమికవ్యవసాయ పరపతి సొసైటీల కంప్యూటరీకరణకోసం ప్రామాణిక నిర్వహణ విధానాలనుకూడా విడుదలచేస్తున్నట్లు తెలిపారు. శ్వేత విప్లవం 2.0 కింద రాబోయే ఐదేళ్లలో డెయిరీ కోఆపరేటివ్ సొసైటీలద్వారా పాలసేకరణను 50శాతంపెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం సహకార సంఘాలను ఏర్పాటుచేయనున్నారు. నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్‌బోర్డు ఇందుకు నిధులు సమకూరుస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.

# చార్మినార్ వద్ద అగ్నిప్రమాదం

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** చార్మినార్ వద్ద గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా గురువారం రాత్రి చార్మినార్ పరిసర ప్రాంతాలలో ఊరేగింపులు జరుగుతున్నాయి.
వందలాది మంది ప్రజలు ఊరేగింపులో పాల్గొన్నారు. కాగా చార్మినార్ నుంచి మక్కామసీదుకు వెళ్లె రహదారిలో ఊరేగింపులో ఓ వాహనానికి చెందిన బ్యాటరీ వేడెక్కి మంటలు వచ్చాయని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రశేఖర్ తెలిపారు. మంటలు రావటంతో అక్కడ ఉన్న ప్రజలు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న మొగల్‌పుర ఫైర్ ఇంజన్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేయటంతో పెద్ద ప్రమాదం తప్పింది, వివరాలు రావలసి ఉంది. ఎటువంటి ప్రాణనష్టం గాని, ఆస్థి నష్టం గాని జరగ లేదు. ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### రాహుల్‌గాంధీని ఉగ్రవాదిగా సంబోధించిన

# కేంద్రమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూపై కేసు నమోదు



**బెంగళూరు, సెప్టెంబరు 19:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీని ఉగ్రవాది అనే సంబోధించిన కేంద్రమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూపై గురువారం కేసు నమోదైంది. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల్లో ఒకరు బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీసు స్టేషన్‌లో కేంద్రమంత్రిపై ఫిర్యాదు చేశారు.

**మాటల మంటలు..**

కేంద్రమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ ఇటీవలే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌ను 'నంబర్ వన్ టెర్రరిస్ట్'గా పేర్కొన్నారు. సిక్కు వర్గాలను ఉద్దేశించి అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. రాహుల్‌గాంధీ అసలు భారతీయుడే కాదని అన్నారు.
'రాహుల్ ఇండియన్ కాదు. ఆయన ఎక్కువ సమయం బయటే గడిపారు. ఆయనకు ఈ దేశంపై ఏమాత్రం ప్రేమ లేదు. అందువల్లే విదేశాలకు వెళ్లినప్పుడల్లా మన దేశాన్ని వక్రీకరించి మాట్లాడుతుంటారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను మోస్ట్ వాంటెడ్ పీపుల్, వేర్పాటువాదులు, బాంబులు-తుపాకులు-బుల్లెట్ల తయారీ నిపుణులు మాత్రమే అభినందిస్తుంటారు. వాళ్లు కూడా రాహుల్ మాట్లాడినట్టే మాట్లాడతారు. అలాంటి వ్యక్తులు రాహుల్‌కు మద్దతు తెలుపుతున్నారంటే దేశంలో నంబర్ వన్ టెర్రరిస్ట్ ఆయనే అవుతారు' అని బిట్టూ సంచలన వ్యాఖ్యలు చేశారు. విమానాలు, రైళ్లు, రోడ్డు పేల్చేసేందుకు కుట్రలు పన్నే ఈ దేశ శత్రువులే రాహుల్‌గాంధీకి మద్దతిస్తుంటారని బిట్టూ విమర్శించారు. దేశానికి అతిపెద్ద శత్రువును పట్టుకునేందుకు రివార్డంటూ ఏదైనా ఉంటే ఆ వ్యక్తి రాహుల్‌గాంధీయేనని తన అభిప్రాయమని చెప్పారు. ఈ యేడాది లోక్‌సభ ఎన్నికలకు మందు బిట్టూ కాంగ్రెస్ పార్టీని విడిచి బిజెపిలో చేరారు.

**రాహుల్‌గాంధీ ఏమన్నారు?**

వర్జీనియాలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో సిక్కుల గురించి రాహుల్ మాట్లాడుతూ 'సిక్కులు తలపాగా ధరించడానికి అనుమతిస్తారా లేదా అని దానిపై భారత్‌లో పోరాటం జరుగుతోంది. సిక్కులు కడాను ధరించి, గురుద్వారాలను సందర్శించడానికి అనుమతిస్తారా? ఇది సిక్కులకు మాత్రమే కాదు. అన్ని మతాలకు సంబంధించింది' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై బిజెపి తీవ్రస్థాయిలో విరుచుకు పడింది. ఢిల్లీలోని రాహుల్ ఇంటిముందు ఆందోళన సైతం చేపట్టింది.

# హెచ్‌టి కరెంట్‌కు హైటెన్షన్ భారం

**విద్యుత్, ఫిక్స్‌డ్ చార్జీల భారీ పెంపు**

**గృహోపయోగానికి 300 యూనిట్లు దాటితే షాక్**

**11 కెవీతో సమానంగా 22/132/ ఆపై వడ్డన**

**వినియోగదారులపై రూ.1,200 కోట్ల బాదుడు**

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారులపై 1,200 కోట్ల రూపాయల మేర బాదుడుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు సిద్ధమయ్యాయి. హైటెన్షన్ (హెటీ) కేటగిరీ వినియోగదారులపై భారీగా వడ్డించడంతో పాటు, గృహోపయోగానికి వినియోగించే లోటెన్షన్ (ఎల్‌టి) విద్యుత్‌కు 300 యూనిట్లు దాటితే అటువంటి వారికి షాక్ ఇవ్వనున్నాయి. విద్యుత్ చార్జీలతో పాటు, ఫిక్స్‌డ్ చార్జీలను కూడా పెంచబోతున్నాయి. తద్వారా 1,200 కోట్ల రూపాయల ఈ మేర అదనపు ఆదాయాన్ని సంపాదించాలని దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నిర్ణయించాయి.
హెచ్‌టీ కేటగిరీ విద్యుత్‌చార్జీల పెంపుద్వారా 700 కోట్ల రూపాయలు, ఫిక్స్‌డ్ చార్జీల రూపంలో 100 కోట్ల రూపాయలు కలిపి మొత్తం హైటెన్షన్ విద్యుత్ వినియోగదారులపై 800 కోట్ల రూపాయలు భారం పడనుంది. అలాగే లోటెన్షన్ అంటే 300 యూనిట్లు దాటిన గృహ విద్యుత్ వినియోగదారుల నుండి పిక్సెడ్ చార్జీలను వసూలు చేయడం ద్వారా మరో 400 కోట్ల రూపాయల మేర భారాన్ని మోపుతున్నాయి. ప్రస్తుతం హెచ్‌టి విభాగంలో 11 కెవీ, 33 కెవీ, 132 కెవీ, ఆపై సామర్థ్యం కలిగిన మూడు కేటగిరీల విద్యుత్‌కు వేర్వేరు చార్జీలను వసూలు చేస్తున్నారు. ఇందులో 132 కెవీ చార్జీలు తక్కువగాను, 33 కెవీ చార్జీలు కొంత ఎక్కువగాను, వీటి కంటే 11 కెవీ చార్జీలు ఎక్కువగాను వసూలు చేస్తున్నాయి. అయితే ఈ ప్రతిపాదనల్లో అన్ని కేటగిరీల్లోనూ 11 కెవీ చార్జీలను వసూలు చేయనున్నాయి. ఈ హెచ్‌టీ విభాగంలో పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత కార్యకలపాలు, కుటీర పరిశ్రమలు, చిన్న వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, తాగు నీటి సరఫరా, కోళ్ల ఫారాలు, రైల్వే, బస్ స్టేషన్లు, వీధి దీపాలు తదితరాలు ఉన్నాయి.
ఎల్‌టి విభాగంలో గృహోపయోగ విద్యుత్ వస్తుంది. వీటికి గృహ కనెక్షన్ల లోడ్ సామర్థ్యం ఆధారంగా ప్రతీ కిలోవాట్‌కు 10 రూపాయల చొప్పున ప్రస్తుతం ఫిక్సెడ్ చార్జీలను వసూలు చేస్తున్నాయి. తాజాగా వీటి పెంపుతో ఇకపై నెలలో విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించితే వారికి ఫిక్స్‌డ్ చార్జీలను 50 రూపాయలుగా వసూలు చేస్తాయి. ఈ లెక్కన ప్రస్తుతం నెలకు 300 యూనిట్లకు వినియోగానికి 30 రూపాయలను ఫిక్స్‌డ్ చార్జీల కింద వసూలు చేస్తుంటే, తాజా పెంపుతో 150 రూపాయలు వసూలు చేయనున్నారు. ఈ పెరిగిన చార్జీలు నవంబరు 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలో 1,200 కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీల పెంపునకు అనుమతి ఇవ్వాల్సిందిగా విద్యుత్ పంపిణీ సంస్థలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఈఆర్సీ)కు ప్రతిపాదనలు సమర్పించాయి. దీనికి సంబంధించి వార్షిక ఆదాయ అవసరాల నివేదిక, కొత్త టారిఫ్‌తో కూడిన ప్రతిపాదనలను అందచేశాయి. కాగా ఈ ప్రతిపాదనలపై విద్యుత్ నియంత్రణ కమిషన్ త్వరలో బహిరంగ విచారణ ద్వారాన ప్రజాభిప్రాయాన్ని సేకరించి అనుమతి నివ్వనుంది.

# కొత్తగూడెంలో విమానాశ్రయం!

### నెరవేరనున్న భద్రాద్రి వాసుల కల..

### చొరవ చూపించాలని కేంద్ర పౌర విమానయాన మంత్రిని కలిసిన తుమ్మల

**కొత్తగూడెం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉద్దేశంతో పాటు సింగరేణి, కేటీపీఎస్, ఐటీసీ సంస్థలకు విదేశీయుల రాకపోకలు సాగుతుండటం... జిల్లా వాసులు కూడా దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఎన్నో ఏళ్లుగా సాగుతున్న ఎయిర్‌పోర్టు కల... ఇక నెరవేరనున్నట్లు తెలుస్తోంది... మరుగున పడిన విషయం ఇప్పుడు తాజాగా తెరపైకి వచ్చింది. గతంలో లక్ష్మీదేవిపల్లి మండలంలో 1600 ఎకరాలు భూమి చూపిస్తే అది వైల్డ్‌లైఫ్ పరిధిలో ఉందని చెప్పడంతో అక్కడ సాధ్యం కాదని విరమించుకున్నారు. తర్వాత మళ్లీ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థలాన్ని చూపిస్తే దానిపై ఎయిర్‌పోర్టు అథారిటీ బృందం సర్వే పూర్తి చేసింది. సాధ్యాసాధ్యాలు, ఎయిర్‌పోర్టు ప్రాముఖ్యత పూర్తి వివరాలను కేంద్రానికి నివేదించినట్లు తెలుస్తోంది. అయితే ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా కానీ కొలిక్కిరాని అంశం ఇప్పుడు తుదిదశకు చేరుకుందని చెప్పక తప్పడం లేదు. పూర్తి ఏజెన్సీ జిల్లా కావడంతో ఎయిర్‌పోర్టు ఇక్కడ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం పారిశ్రామిక రంగంగా మరింత అభివృద్ధి చెందడంతో పాటు ఇన్వెస్టర్ల రాకపోకలు కూడా మరింతగా పెరిగే అవకాశాలు కూడా లేకపోలేదు. దీంతో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు లేకపోలేదు.

**కొత్తగూడెంలో విమానాశ్రయం**

ఇది ఇప్పటి కల కాదు... ఎన్నో ఏళ్ల నుంచి విమానాశ్రయం ఏర్పాటు కోసం జరుగుతున్న ప్రయత్నాలు. గతంలో సర్వే చేసి మర్చిపోయారనుకున్న విషయం ఇప్పుడు తాజాగా తెరపైకి వచ్చేసింది. పాల్వంచలోని 999 సర్వే నంబర్‌లోని వెయ్యి ఎకరాల భూమిని ఎయిర్‌పోర్టుకు అనుకూలంగా ఉందా లేదా అని పరిశీలించడానికి ఢిల్లీ నుంచి ఎయిర్‌పోర్టు అథారిటీ బృందం పాల్వంచకు చేరుకుంది. గతంలో 2016లో రైట్స్ అనే సంస్థ లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడు చెలక పరిధిలో 1600 ఎకరాల భూమిని సర్వే చేసింది. అయితే ఆ స్థలం వైల్డ్ లైఫ్ పరిధిలో ఉండటంతో ఎయిర్‌పోర్టు అథారిటీ ఆ భూమిని రద్దు చేసింది. విమానాశ్రయం కోసం మరో స్థలం కేటాయించాలని చెప్పడంతో పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేట చెరువు, గుడిపాడు, బంగారుజాల గ్రామాల మధ్యలో ఉన్న వెయ్యి ఎకరాల స్థలాన్ని కేటాయించారు. దీంతో అధికారులు సర్వే ముమ్మరం చేశారు. ఈ బృందం పర్యటన అనంతరం విమానాశ్రయం ఏర్పాటుకు అనుకూలంగా ఉందా లేదా అనే విషయంపై కేంద్రానికి నివేదిక ఇవ్వనుంది.
విమానాల కోసం రన్‌వే, ల్యాండింగ్, టేకాఫ్‌కు అనుకూలంగా ఉందా లేదా అనే విషయాలపై క్షుణ్ణంగా పరిశీలన చేసిన తర్వాత పూర్తి నివేదికను కేంద్రానికి సమర్పించనున్నట్లు సర్వే బృందం అధికారులు తెలిపారు.

**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిని కలిసిన తుమ్మల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు



కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రాంమోహన్ నాయుడను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే. నాటి ప్రభుత్వం టెక్నో ఎకానమిక్ ఫీజబిలిటీ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. గతంలోనే జిల్లాలో నిర్మించతలపెట్టిన విమానాశ్రయం భూములకు సంబంధించి సైట్ క్లియరెన్స్ ఇవ్వాలని ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నివేదికలో ప్రభుత్వాన్ని కోరారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం సానుకూల నివేదిక ఇవ్వడంతో జిల్లా ప్రజల చిరకాల కోరికగా ఉన్న విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియకు నాడే బీజం పడింది.

# హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో శిశువు మృతి కథనం అవాస్తవం

### ఎక్స్ వేదికగా మంత్రి దామోదర రాజనర్సింహ స్పందన


**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** నిరాధారమైన వార్తను నిర్ధారించుకోకుండా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి రాజకీయాలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నేతలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో నర్సుల నిర్లక్ష్యం శిశువు మృతి అంటూ ఓ పత్రికలో వచ్చిన వార్తా కథనంపై మంత్రి ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ కథనంపై తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో విచారణ నిర్వహించి నివేదిక సమర్పించారన్నారు. ఈ నివేదిక ప్రకారం వార్త కథనంలోని పలు అంశాలు నిరాధారమైనవిగా పేర్కొన్నారని చెప్పారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్ల పాలనలో ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేశారనీ, ప్రతిపక్షంలో ఉండి బురద జల్లుతున్నారని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వ సంస్థల పట్ల నమ్మకం పోయేలా మీ వ్యాఖ్యలు ఉన్నాయనీ, ప్రజా స్వామ్యంలో హుందాగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారనీ, ప్రజలకు ప్రభుత్వ సంస్థలపై గౌరవం పెరిగేలా మాట్లాడాలనీ, నిర్మాణాత్మక విమర్శలు చేస్తే స్పందిస్తానని ఈ సందర్భంగా మంత్రి దామోదర స్పష్టం చేశారు.

# ఎపిలో ప్రతి ఇంటికి సురక్షిత నీరు

### జల్‌జీవన్ మిషన్ కింద కొళాయిల ద్వారా సరఫరా

### 2027 నాటికి అన్ని ఇళ్లకు కొళాయి నీరు

### నీటి సరఫరా సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలి. ఇందుకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాలపై సీఎం సమీక్ష చేశారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉంది. ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సిఎంకు వివరించారు. 2019-24 మధ్య వైఎస్సార్సీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా ట్యాప్ కనెక్షన్లుక పూర్తయ్యాయని అధికారులు వివరించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్, కేరళతో పాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకు న్నాయి. కానీ వైఎస్సార్సీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు పడాలి. 2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమై ఉన్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు.
సురక్షిత తాగునీటి ప్రతి ఇంటికీ నిరంతరం అందిం చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి. సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అ య్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగు నీరు అందించాలి. మిగతా 28 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి డిపిఆర్ సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నత స్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యంచేయండి . సురక్షిత నీటితోపాటు వేగంగా సరఫరా అయ్యేలా లీకేజీలను పర్యవేక్షించడానికి ఎస్‌సిఎడిఎ వంటి తాజా సాంకేతికతను ఉపయోగించాలి. పురోగతి లేని పనుల టెండర్లు రద్దు చేయాలి.
వైఎస్సార్సీ ప్రభుత్వంతప్పిదాలే జల్ జీవన్ మిషన్ ఆలస్యానికి కారణం, ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసిఉంటే ఈ పాటికే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరుఅందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించిన కాలానికి వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగుల పెట్టాలి అని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

20-9-TERA PAGE 8:20-9-TERA PAGE 8.qxd 9/19/2024 9:03 PM Page 1



# సెప్టెంబర్ 21న 'జర్నీ'

శర్వానంద్, అనన్య, జై, అంజలి ప్రధాన పాత్రల్లో వచ్చిన జర్నీ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో అందరికీ తెలుసు. తమిళ్ డబ్బింగ్ మూవీగా తెలుగు ఆడియెన్స్ ముందుకు వచ్చింది. 2011 డిసెంబర్ 16న థియేటర్లలో రిలీజ్ అయి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. జర్నీ పాటలు అప్పటి కుర్రరాకుని కట్టిపడేశాయి. రెండు ప్రేమ కథలు సమాంతరంగా చూపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు నాటి మ్యూజికల్ లవ్‌స్టోరీని లక్ష్మీనరసింహ మూవీస్ మళ్లీ తెరపైకి తీసుకొస్తోంది. అసలే టాలీవుడ్‌లో ప్రస్తుతం రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఈ



క్రమంలో సెప్టెంబర్ 21న జర్నీ మూవీని రీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. దాదాపు పన్నెండేళ్ల తరువాత మళ్లీ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుప్రియ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సినిమా రీ రిలీజ్ కాబోతోంది. ఆల్రెడీ బుకింగ్స్ కూడా ఓపెన్ అయ్యాయి. హార్ట్ టచ్చింగ్ ఎమోషనల్ మూవీ జర్నీ మూవీ తెలుగులో భారీ బ్లాక్ బాస్టర్ అయింది. మరి ఇప్పుడు ఈ సినిమా ఇప్పటి ఆడియెన్స్ ఎలా ఆకట్టుకుంటుందో.. అప్పటి ఆడియెన్స్ ఎంతలా నోస్టాల్జిక్ ఫీలింగ్ ఇస్తుందో చూడాలి. ఆల్రెడీ బుకింగ్స్ జోరందుకున్నాయని బుక్ మై ట్రెండ్ చూస్తే తెలుస్తోంది.

# బాలయ్య బెస్ట్ విశెష్‌తో 'పైలం పిలగా'

'పైలం పిలగా' ఈ వారం సెప్టెంబర్ 20న థియేటర్లలో సందడి చేయబోతున్న సినిమా. 'పిల్ల పిలగాడు' వెబ్ సిరీస్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న సాయి తేజ హీరోగా, పుష్ప, పరేషాన్ చిత్రాలతో వెలుగులోకి వచ్చిన పావని కరణం హీరోయిన్‌గా, యాడ్ ఫిలిం మేకర్ ఆనంద్ గుర్రం దర్శకత్వంలో తెరకెక్కింది. మొదటి సింగల్ 'సోడు సోడు' పాటను దర్శకుడు శేఖర్ కమ్ముల రిలీజ్ చేయగా, టీజర్‌ని డైరెక్టర్ హరీష్‌శంకర్, ట్రైలర్‌ను డైరెక్టర్ వెంకటేష్ మహా లాంచ్ చేశారు. మంచి పాటలు, ఎంటర్టైనింగ్ టీజర్, ఎంగేజింగ్ ట్రైలర్ ప్రేక్షకుల దృష్టిలోపడి, సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఇటీవల బాలయ్యబాబు ఈ 'పైలం పిలవగా' చిత్ర టీజర్, ట్రైలర్‌ను చూసి మూవీ టీంని ప్రశంసించడం విశేషం. టీజర్ ట్రైలర్‌లోని డైలాగ్స్‌ను ఎంజాయ్ చేస్తూ నటీనటులు, సాంకేతిక వర్గం, షూటింగ్ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నా మొట్ట మొదటి యాడ్ డైరెక్ట్ చేసిన ఆనంద్ గుర్రం మొట్ట మొదటి సినిమా విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నా అంటూ మూవీ టీంకి ఆల్ ది బెస్ట్ చెప్పారు. పైసాను ప్రేమించే పిలవాడు, ప్రకృతిని ప్రేమించే పిల్ల, మేఘాల్లో మేడలు కట్టుకోవాలని కలలు కనే మొనగాడు, చెట్టు కింద చిన్న గూడు చాలు అనుకునే అమ్మాయి మధ్య చిగురించిన ప్రేమ ఒకవైపు, ఎక్కడికైనా సరే, ఎంత దూరమైనా సరే వెళ్లి కోట్లు సంపాదించి తన ఊళ్లో కింగ్ అనిపించుకోవాలనే ఆరాటం ఇంకోవైపు, ఈ ఈస్ట్ వెస్ట్ సంఘర్షణని వినోదాత్మకంగా తెలిపే హాస్యభరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా'. హ్యాపీహార్స్ ఫిలిమ్స్ బ్యానర్‌లో మొదటి చిత్రం 'పైలం పిలగా'ను రామకృష్ణ బొద్దుల, ఎస్‌కే శ్రీనివాస్ సంయుక్తంగా నిర్మించారు. డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చికిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు. కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ,శైలేష్ దరేకర్, స్టైలిస్ట్ హారిక పొట్ల, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నాల పనిచేసిన ఈ చిత్రానికి రవి వాషింగ్టన్, కృష్ణ మసునూరి, విజయ్ గోపు సహ నిర్మాతలు వ్యవహరించారు.



# మార్టిన్' లేటెస్ట్ ట్రైలర్



ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్'. ఎ.పి. అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ఉదయ్ కె. మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మించారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టకునేలా ఉంది. ఈ ట్రైలర్ చూస్తుంటే ఇండియన్ స్క్రీన్ మీద ఇది వరకెన్నడూ చూడని యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా మార్టిన్ నిలిచేలా ఉంది. ఈ ట్రైలర్ సర్జాలుక్స్, యాక్షన్ సీక్వెన్స్, చివర్లో చెప్పిన డైలాగ్ అన్నీ కూడా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. ప్రముఖ నటుడు దర్శకుడు అయిన యాక్షన్‌కింగ్ అర్జున్ ఈ చిత్రానికి కథ అందించటం విశేషం. మెలోడీ బ్రహ్మమణిశర్మ పాటలకు సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందించారు. ఈ ట్రైలర్‌లో ఆర్ఆర్‌ను వింటే.. రవి బస్రూర్ ఈ చిత్రాన్ని మరో డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ద్వారా నైజాంలో .. ఏపీ, సీడెడ్‌లో ఎంఎస్ ఫిల్మ్స్ ద్వారా రిలీజ్ కానుంది.

# 'హిట్లర్' ట్రైలర్ రిలీజ్

పలు వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటున్న హీరో విజయ్ ఆంటోనీ తన కొత్త సినిమా 'హిట్లర్'తో తెరపైకి రాబోతున్నాడు. విజయ్ ఆంటోనీతో గతంలో 'విజయ్ రాఘవన్' అనే మూవీని నిర్మించిన చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్ట్‌గా 'హిట్లర్' సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డీఆర్ సంజయ్‌కుమార్ నిర్మాతలు. 'హిట్లర్' సినిమా యాక్షన్ థ్రిల్లర్ కథలో దర్శకుడు ధన రూపొందిస్తున్నారు. 'హిట్లర్' సినిమా ఈ నెల 27న హిందీతో పాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'హిట్లర్' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే- ఈ ప్రపంచంలో నిజమైన పవర్ అన్నది డబ్బు, అధికారం కాదు ఒక మనిషిని నమ్మి అతనికున్న జనమే అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. హీరో విజయ్ ఆంటోనీ డిఫరెంట్ గెటప్స్‌లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ముగ్గురిని కాల్చి చంపేస్తాడు. ఈ తెలివైన క్రిమినల్ కోసం పోలీసులు వేట సాగిస్తుంటారు. యాక్షన్ సీక్వెన్సులతో పాటు తన ప్రేయసితో హీరోకున్న రొమాంటిక్ లవ్‌స్టోరీని ట్రైలర్‌లో ఈ రివీల్ చేశారు. దశాబ్దాలుగా రాజకీయ క్రీడలో ఆరితేరిన ఓ స్వార్థపూరిత నాయకుడి పాత్రలో చరణ్‌రాజ్ కనిపిస్తారు. పొలిటికల్ డ్రామా, యాక్షన్, లవ్‌ండ్ రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో 'హిట్లర్' ట్రైలర్ ఇంప్రెస్ చేస్తోంది. విజయ్ ఆంటోనీ పర్‌ఫార్మెన్స్, రిచ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, కెమెరా వర్క్ ట్రైలర్‌కు హైలైట్స్‌గా నిలుస్తున్నాయి. విజయ్ ఆంటోనీ కెరీర్‌లో 'హిట్లర్' మరో వైవిధ్యమైన చిత్రంగా ఉండబోతున్నట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. నటీనటులు: విజయ్‌ఆంటోనీ, రియా సుమన్, గౌతమ్‌వాసుదేవ్ మీనన్ తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: నవీన్‌కుమార్.ఐ, సంగీతం: వివేక్, మెర్విన్, ఆర్ట్: సి. ఉదయ్‌కుమార్, ఎడిటింగ్: సంగీతమిజాన్. ఇ, కొరియోగ్రఫీ: బృందా, లీలావతి, స్టంట్స్: జి.మురళి, కాస్ట్యూమ్: అనుష.జి, పీఆర్వో: జీఎస్‌కే మీడియా, ప్రొడ్యూసర్స్: డీటీ రాజా, డీఆర్ సంజయ్‌కుమార్, రచన, దర్శకత్వం: ధన తదితరులు.



## జాన్వీ కపూర్ నయా లుక్



# ఓదెలా 2 మాస్ మ్యాడ్‌నెస్ బిగెన్స్

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని మరో హైలీ యాంటిసిపేటెడ్ మూవీకి రెడీ అయ్యారు. ఫస్ట్ కొలాబరేషన్ 'దసరా'తో 100 కోట్లకు పైగా వసూలు చేసిన ఘన విజయం తరువాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కోసం మళ్లీ చేతులు కలిపారు. నాని- ఓదెల2, దరసా ఇంపాక్ట్‌ని 100రెట్లు క్రియేట్‌చేస్తుందనే శ్రీకాంత్ ఓదెల స్టేట్మెంట్‌తో సినిమాపై ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. రీసెంట్‌గా షూట్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో నుండి బిహైండ్ స్నాప్‌ను షేర్ చేసిన దర్శకుడు, అద్భుతమైన ప్రొడక్ట్‌ని అందించడానికి తన కమ్మిట్మెంట్‌ని చూపించారు. 'మార్చి 7, 2023 - నా ఫస్ట్ సినిమా దసరాకి నేను చెప్పిన చివరి 'కట్, షాట్ ఓకే'. సెప్టెంబర్ 18, 2024 - అనౌన్స్‌మెంట్ వీడియో కోసం మళ్లీ 'యాక్షన్' చెప్పాను. 48,470,,400 సెకన్లు గడిచాయి. ప్రతి సెకనును నా నెక్స్ట్ కోసం సిన్సియర్‌గా వున్నాను. నానీ ఓదెల2 అన్న దసరా ప్రభావాన్ని 100 రెట్లు క్రియేట్ చేస్తానని ప్రామిస్ చేస్తున్నాను', అని శ్రీకాంత్ ఓదెలఅన్నారు. నాని తన రెస్పాన్స్‌తో అభిమానులని అలరించారు ఇతని మ్యాడ్ నెస్ నా జీవితంలోకి తిరిగి వచ్చింది. నాని ఓదెల 2 నానిని ఎక్స్‌ట్రార్డినరీ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసారు.



# 'శార్వా 38' అనౌన్స్‌మెంట్

చార్మింగ్ స్టార్ శర్వా వెర్సటైల్ పెర్ఫార్మెన్స్‌తో డిఫరెంట్ స్క్రిప్ట్‌లతో అలరిస్తున్నారు. తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ శర్వా 38 కోసం మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో పేరుపొందిన బ్లాక్ బస్టర్‌ను మేకర్ సంపత్ నందితో చేతులు కలిపారు. లక్ష్మీ రాధా మోహన్ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై హై బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రముఖ నిర్మాత కెకె రాధా మోహన్ ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇది 1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దులో రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పల్సేటింగ్ పీరియాడ్ యాక్షన్‌డ్రామా. శర్వా 38 గ్రిప్పింగ్ యాక్షన్, ఎమోషనల్ చార్జ్ సీక్వెన్స్‌లతో ఇంటెన్స్ నెరేటివ్‌గా వుంటుంది. ఇంతకు ముందెన్నడూ చూడని ఎలిమెంట్స్‌తో ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ మూవీగా వుండబోతోంది. సబ్జెక్ట్ యూనివర్సల్ అప్పీల్ వుండటంతో మేకర్స్ దీనిని పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. శర్వా,సంపత్ నంది ఇద్దరికీ ఇది మెడిన్‌పాన్ ఇండియా మూవీ. సినిమా కోసం పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని రెడీ చేసిన దర్శకుడు, శర్వాను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. 60ల నాటి క్యారెక్టర్‌ని పోషించేందుకు శర్వా కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో మంటలు చెలరేగుతున్నట్లు కనిపించడం ఆసక్తికరంగా వుంది. శర్వా 38కి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సౌందర్‌రాజన్ ఎస్ కెమెరామ్యాన్‌గా పనిచేస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నారు. కిరణ్‌కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ఈ మోస్ట్ అవైటెడ్ మూవీకి పని చేసే తారాగణం, ఇతర సాంకేతికనిపుణుల వివరాలు త్వరలో మేకర్స్ తెలియజేస్తారు. శర్వా 38 తెలుగు, తమిళం, కన్నడ మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నటీనటులు: చార్మింగ్ స్టార్‌శర్వా. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సంపత్ నంది, నిర్మాత: కేకే రాధామోహన్, బ్యానర్: శ్రీసత్యసాయి ఆర్ట్స్, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, డీవోపీ: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియా తదితరులు.



# 'మా నాన్న సూపర్ హీరో' నుంచి నాన్న సాంగ్

నవదళపతి సుధీర్‌బాబు అప్ కమింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మా నాన్న సూపర్ హీరోలో ఎమోషనల్ ప్యాక్ట్ రోల్‌లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎమ్ ఎంటర్‌టైనర్‌తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ నాన్న సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ప్రతి కొడుకు తన తండ్రికి హార్ట్‌ఫుల్‌గా రాసే ప్రేమలేఖ లాంటి అనుభవాన్ని ఇచ్చే ఈ సాంగ్‌లో కొడుకు తన తండ్రి పట్ల ఉన్న ప్రేమ, అభిమానాన్ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. తనను పూర్తిగా నెగ్లెట్ చేసినప్పటికీ, అతనితో సమయం గడపడానికి కొడుకు ఆనందపడతాడు. పెళ్లి భోజన సమయంలో సుధీర్‌బాబు తన తండ్రికి నీళ్లు అందజేస్తూ, తన అభిమానాన్ని చూపించడం ఈ సాంగ్‌లో హైలెట్ మూమెంట్‌గా నిలిచింది. జై కృష్ణ అద్భుతమైన నెంబర్‌ని స్కోర్ చేశారు. లక్ష్మీ ప్రియాంక లిరిక్స్ భావోద్వేగాలను ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేస్తోంది. నజీరుద్దీన్ వోకల్స్ డెప్త్‌ని యాడ్ చేశాయి. రాజుసుందరం కొరియోగ్రఫీ ఇంపాక్ట్‌ఫుల్‌గా వుంది. సుధీర్ బాబు కూల్‌గా కనిపించారు. సాయాజీ షిండే ఎరోగెంట్ ఫాదర్‌గా తన నేచర్ చూపించారు. నాన్న సాంగ్ విజువల్స్ హత్తుకునేలా ఉన్నాయి, ఈ సాంగ్ తండ్రి కొడుకు బాండింగ్‌కి మెమరబుల్ ట్రిబ్యూట్‌లా వుంది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ సాయిచంద్, రాజు సుందరం, శశాంక్, ఆమని అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్ కాగా, అనిల్‌కుమార్ పి ఎడిటర్, ఝూన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్ రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. ఎమ్‌వివిఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల, అభిలాష్‌రెడ్డి కంకర ఈ చిత్రాన్ని కోరైటర్స్. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది. తారాగణం: సుధీర్ బాబు, ఆర్ణ, సాయిచంద్, సాయాజీ షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ. సాంకేతికసిబ్బంది: బ్యానర్: వి సెల్యులాయిడ్స్, అసోసియేషన్ విత్: సిఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్, దర్శకత్వం: అభిలాష్‌రెడ్డి కంకర, నిర్మాత: సునీల్ బలుసు, డీవోపీ: సమీర్ కళ్యాణి, సంగీతం: జై క్రిష్, ఎడిటర్: అనిల్‌కుమార్ పి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: మహేశ్వర్ రెడ్డి గోజాల, ప్రొడక్షన్ డిజైనర్: ఝూన్సీ గోజాలా, కాస్ట్యూమ్ డిజైనర్: రజిని, కొరియోగ్రఫీ: రాజు సుందరం, రైటర్స్: ఎమ్‌వివిఎస్ భరద్వాజ్, శ్రవణ్‌మాదాల, అభిలాష్ రెడ్డి కంకర, పీఆర్వో: వంశీ - శేఖర్.



# 'ఉత్సవం' సక్సెస్‌మీట్

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన హార్ట్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్‌పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం కీలకపాత్రలు పోషించారు. సెప్టెంబర్ 13 ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా అందరినీ అలరించి హార్ట్‌ఫుల్ బ్లాక్ బస్టర్ సాధించి సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ సురభి నాటకరంగం కళాకారులను సత్కరించారు. సక్సెస్ మీట్‌లో హీరో దిలీప్ ప్రకాష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా మీడియాకి థాంక్ యూ. మీడియా చాలా సపోర్ట్ చేసింది. వారి సపోర్ట్ నాకు కాన్ఫిడెన్స్ ఇచ్చింది. సినిమా చాలా మంచి రివ్యూస్ ఇచ్చారు. మొన్న కావలి, సూలురు పేట సెంటర్స్‌లో సినిమా హౌస్‌ఫుల్ అయ్యింది. అన్ని చోట్ల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. రేపటి నుంచి సక్సెస్ టూర్ చేస్తున్నాం. మంచి సినిమా ఇది. తప్పకుండా మీ అందరి సపోర్ట్ కావాలి అన్నారు. యాక్టర్ అలీ మాట్లాడుతూ, నాటకరంగం నుంచి వచ్చిన నటులు ఎంతో మంది పరిశ్రమలో ఎదిగారు. సురభి నాటకరంగం వారికి ప్రత్యేక ధన్యవాదాలు. నాటకం చాలా గొప్పది. ఈ పాయింట్‌ని తీసుకొని ఉత్సవం చేయడం చాలా ఆనందంగా వుంది. చాలామంది నటీనటులతో కలిసి పనిచేయడం మంచి అనుభూతి ఇచ్చింది. ఇలాంటి మంచి సినిమా ప్రేక్షకులు ప్రోత్సహించాలి. సినిమాని ఇంకా పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

డైరెక్టర్ అర్జున్‌సాయి మాట్లాడుతూ, అన్ని కళల్లో నాటకం గొప్ప కళ. అలాంటి నాటకాన్ని బ్యాక్ డ్రాప్ తీసుకొని నా మొదటి సినిమా చేయడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో మంచి లవ్ స్టోరీ వుంది. ఫ్యామిలీ డ్రామా వుంది. ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం లాంటి గొప్ప నటులు వున్నారు. ఈ సినిమా చూసిన వారంతా మంచి సినిమా గొప్ప ప్రయత్నం అని అభినందిస్తున్నారు. ఈ సినిమా థియేటర్స్‌లో చూసి మంచి అనుభూతిని పొందుతారని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత సురేష్ పాటిల్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. అర్జున్ సాయి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఇందులో లవ్‌స్టోరీ వుంది ఫ్యామిలీ వుంది. పెద్ద కళాకారులు వున్నారు. సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకుల సపోర్ట్ వుంటే మరిన్ని సినిమాలు చేస్తాను. తప్పకుండా అందరూ సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. రైటర్ రమణ గోపిశెట్టి మాట్లాడుతూ, ఉత్సవం సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. చాలా అభినందనలు. కళని అభిమానించే అందరినీ సినిమా నచ్చింది. ఇందులో అద్భుతమైన లవ్‌స్టోరీ వుంది. దర్శకుడు హార్ట్‌ఫుల్‌గా సినిమా తీశారు. సినిమా హార్ట్‌ఫుల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. మాటల రచయితగా నాకు మంచి పేరు వచ్చింది. ఈ సినిమా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్‌యూ అన్నారు. యాక్టర్ వెంకట గిరిధర్ మాట్లాడుతూ, నాటకాన్నిబ్రతికించాలనే గొప్ప ఉద్దేశంతో దర్శకుడు ఈ సినిమా చేశారు. నాటకం సినిమాకి అమ్మలాంటిది. దర్శకుడు అద్భుతంగా ఈ సినిమా తీశారు. నిర్మాత చాలా సపోర్ట్ చేశారు. దిలీప్‌తన తొలి సినిమాకి ఇలాంటి నేపథ్యం ఎంచుకోవడం అభినందనీయం. మీ అందరూ సినిమాని సపోర్ట్ చేయాలి అని కోరారు. యాక్టర్ అభినయ కృష్ణ మాట్లాడుతూ, ఉత్సవం సినిమా చాలా మంచి పేరు వస్తోంది. నిజంగా ఉత్సవంలావుంది. మాన్‌కల్చర్, నాటకంగురించి చాలా అద్భుతంగా చూపించారు.



# జిడ్డుకు చెక్ పెట్టేద్దాం ...

ఏ కాలమైనా జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలమందే ఉంటారు. అయితే ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసుకోవచ్చుంటున్నారు నిపుణులు.



* పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక కడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.
* తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా వేసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.
* ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.
* గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడిగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది, గుడ్డలోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.
*. కొబ్బరి పాలను ముఖానికి రాసుకొని అరగంటయ్యాక శుభ్రం చేసుకుంటే జిడ్డుదనం తగ్గుతుంది.
* సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడితే..వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్లు ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా కూడా జిడ్డుదనం అదుపులోకొస్తుందంటున్నారు.
* నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది.

# వందలాది వీధి కుక్కలకు అమ్మైంది !

వీధి కుక్కల్ని చూడగానే ఛీ అంటూ వాటిని తరిమి కొట్టే వారే చాలామంది.. కానీ వాటిని చేరదీసి ఓ ముద్ద పెట్టాలన్న ఆలోచన చేసే వారు అరుదుగా ఉంటారు. ఆర్తీ రజనిదీ ఇలాంటి జాలి గుండే. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ దిక్కూమొక్కూలేని వందలాది అనాథ కుక్కల్ని చేరదీసి వాటి కడుపు నింపుతోంది. గాయమైన, అనారోగ్యాలతో బాధపడే శునకాలకు దగ్గరుండి చికిత్స చేయిస్తోంది. మరోవైపు ఈ మూగజీవాల సంరక్షణకు స్థానిక స్వచ్ఛంద సంస్థలతోనూ కలిసి పనిచేస్తోందామె. మరి, ఒకానొక సమయంలో వీధి కుక్కలంటేనే అసహ్యించుకున్న ఆర్తీ.. డాగ్ లవర్‌గా ఎలా మారిందో తెలుసుకుందాం..



దక్షిణ కోల్‌కతాలోని బాలీగుండె అనే ప్రాంతమది. ఉదయం, సాయంత్రం అయిందంటే చాలు.. అక్కడి వీధి కుక్కలన్నీ ఆర్తి ఇంటి ముంగిట్లో వాలిపోతాయి. ఆమె తెచ్చే ఆహారం కోసం కాచుక్కూర్చుంటాయి. ఇక ఇంట్లో నుంచి ఆమె ఫుడ్ బకెట్ తేగానే.. అమ్మ చుట్టూ చేరిపోయే పిల్లల్లా.. ఆమె చుట్టూ చేరి గాయం చేస్తాయి. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. నాలుగేళ్లుగా అక్కడి వీధి కుక్కల కడుపు నింపుతోంది ఆర్తి.

**'టోయో' వచ్చాకే....** కొన్నేళ్లు వెనక్కి వెళ్తే.. చాలామందిలాగే ఆర్తి కూడా వీధి కుక్కలంటే అయిష్టత చూపేది. తన ఇంటి చుట్టూ వీధి కుక్క కనిపిస్తే చాలు.. ఆమడ దూరం తరిమేసేది. అలాంటిది ఒకానొక సమయంలో తన కుటుంబ సభ్యులు టోయో అనేపగ్ జాతికి చెందిన కుక్కపిల్లను దత్తత తెచ్చుకున్నారు. అది తనపై చూపిన ప్రేమే మూగజీవాల పట్ల తనకున్న ఆలోచనను మార్చేసిందంటోంది పెట్ లవర్. 'టోయో మా ఇంటికొచ్చాకే కుక్కలు, మూగజీవాల్ని పట్ల నా దృష్టి కోణం మారింది. అప్పట్నుంచే వీధి కుక్కల్నీ చేరదీయడం ప్రారంభించా. ఎవరూ వాటిని పట్టించుకోక పోవడంతో ఆకలితో అలమటించే వాటిని చూసి నా కడుపు తరుక్కుపోయేది. ఇక కొవిడ్ సమయంలోనూ అవి పడే వెతలు నన్ను ఆలోచనలో పడేశాయి. ఈ క్రమంలోనే వాటికి ఆహారం అందించాలన్న ఆలోచన వచ్చింది. అంటోన్న ఈ డాగ్ లవర్.. గత నాలుగేళ్లుగా తన ప్రాంతంలో ఉండే వీధి కుక్కలకు రెండు పూటలా అన్నం పెడుతోంది.

**రోజూ 10 కిలోల ఆహారం !**

వీధి కుక్కల్ని తన పిల్లలుగా భావిస్తానంటోన్న ఆర్తి.. వాటి కోసం రోజూ రెండు పూటలా ఎక్కువ మొత్తంలో భోజనం తయారుచేస్తుంటుంది. నిత్యం మొత్తంలో ఆహారం తయారుచేస్తా. 7-8ఫ30 గంటల వరకు మా వీధితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో తిరిగే వీధి కుక్కలకూ ఆహారం పెడతా. ఆ తర్వాత ఇంటికొచ్చి ఈత క్లాసులకు వెళ్తా.. ఆపై ఇంట్లో పనులన్నీ పూర్తి చేసుకొని కాసేపు విశ్రాంతి తీసుకున్నాక మార్కెట్‌కు వెళ్లి.. కాయగూరలు తీసుకొస్తా. ఆపై తిరిగి మళ్లీ కుక్కల కోసం వంట మొదలుపెడతా. సాయంత్రం




6ı8 గంటల వరకు మరో రౌండ్ వాటికి ఆహారం పెడతా.. ఇలా రోజూ వీధి కుక్కల కోసం పది కిలోల ఆహారం తయారుచేస్తా.. అంటోన్న ఆర్తి.. తాను సిద్ధం చేసిన ఆహారాన్ని ఇతరులకూ అందిస్తూ వాళ్లూ తమ వీధుల్లోని కుక్కలకు ఫుడ్ పెట్టేలా ప్రోత్సహిస్తోంది.

**టీకాలు.. చికిత్సలూ!** మూగజీవాల సంరక్షణ, వాటి బాగోగులు చూడడమనేది ఒక్కరితో అయ్యే పని కాదు.. అందుకే ఈ విషయంపై సమాజంలో అవగాహన పెంచుతూ.. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగం చేసే దిశగా కృషి చేస్తోంది ఆర్తి. ఈ క్రమంలో స్థానిక స్వచ్ఛంద సంస్థలు, మూగజీవాల కోసం పాటు పడుతోన్న సంస్థలతో కలిసి పనిచేస్తోందామె. వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడానికి ప్రత్యేకంగా స్టెరిలైజేషన్ డ్రైవ్స్ కూడా నిర్వహిస్తోంది ఆర్తి. ఇలా ఇప్పటివరకు దక్షిణ కోల్‌కతాలో వందలాది కుక్కలకు వాక్సినేషన్లు వేయించడం, గాయాలైతే చికిత్స అందించడం,అనారోగ్యాలకు ట్రీట్‌మెంట్ ఇప్పించడం.. వంటి మంచి పనులు చేసిందామె. ఇలా ఆర్తి మంచి మనసును గుర్తించిన స్థానిక సంస్థలూ వీధి కుక్కలకు సేవలందించేందుకు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు.

# సిస్టమ్ వెలుతురు కళ్లపై ..

**ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే** కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది.



సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే!. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. . ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలా వరకూ వాటిపై భారం తగ్గుతుంది.

# షాంపూ మారుస్తున్నారా ?

**ప్రకటన చూసో.. ఫ్రెండ్స్ చెప్పారనో మార్చే ఉత్పత్తుల్లో షాంపూ కూడా ఒకటి. మీరూ తరచూ అలాగే చేస్తుంటారా? మరి ఈ తీరు మంచిదేనా?**

ల కొంతమంది చూడండి.. ఒక్కసారి వేరే షాంపూతో తలస్నానం చేస్తే చాలు.. జుట్టంతా ఊడిపోతోంది అంటారు. ఒకేదాన్ని తలకు అలవాటు చేయడం వల్ల వచ్చే సమస్యే ఇది. అందుకే వేరేవీ అలవాటు చేయాలి. అలాగని తరచూ మారుస్తున్నా సమస్యే! తల పొడిబారడం, దద్దుర్లూ వగైరా ఇబ్బంది పెడతాయి.

✦ ఈ షాంపూ పడట్లేదు. రెండు మూడుసార్లు వాడగానే ఈ నిర్ణయానికి వచ్చేస్తారు చాలామంది. కొత్తదానికి అలవాటు పడటానికి మాడుకీ కాస్త సమయం పడుతుంది. కాబట్టి, వాడినరోజే ఫలితం కనిపించాలన్న తొందరొద్దు. కొద్దిరోజులు వాడాక కానీ ఏ నిర్ణయానికీ రావొద్దు.

✦ మాటిమాటికీ షాంపూలు మారిస్తే, మాడుపై చర్మంలో పిహెచ్ స్థాయులు పడిపోతాయి. సహజనూనె ఉత్పత్తిలో ఇబ్బంది ఏర్పడుతుంది.



ఫలితమే తలలో యాక్నే, చుండ్రు, దురద వంటి సమస్యలు. అంతేకాదు కురులూ నిర్జీవంగా తయారవుతాయి. కాబట్టి, కొనేముందే అవసరాలను ఓసారి గమనించుకోండి. ఒక్కోసారి కాలాన్ని బట్టి, చుండ్రు, కురులకు వేసిన రంగు పోకుండా ఉండటం వంటి ప్రత్యేక కారణాల రీత్యా అవసరాలు మారుతుం టాయి. అలాంటప్పుడు మార్చొచ్చు. అయితే గమనించి పరిష్కారం ఎంచుకున్నదేదైనా కృత్రిమ పరిమళాలు, సల్ఫేట్లు, పారాబెన్స్ లేని రకాలకే ప్రాధాన్యమిస్తే మంచిది.

# పిల్లలు అబద్ధాలు ఆడుతున్నారా?

**ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.**

అంచనా వేయండి.. పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో వెతకండి.




వాస్తవాలను వివరించండి.. వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి.

# నిజాయితీ అవసరం

మనం చాలాసార్లు **ఆధ్మాత్మిక** చింతన, నైతిక విలువల గురించి కంటే ఐహిక సుఖాల గురించే ఆలోచిస్తాం. ఆశించిన విషయంలో విజయం లభిస్తే.. ఆనందం, లేదంటే ఆందోళన. అనుకున్నవి నెరవేరనప్పుడు ఆ ఓటమిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండం. నిజానికి భౌతిక సంపదల కంటే ఆధ్యాత్మిక చింతన గొప్పదని, లేకుంటే జీవితానికి అర్థం, పరమార్థం లేదని చెబుతున్నాయి పురాణేతిహాసాలు. మనలో నైతికవిలువలు నెలకొల్పాలని అంతరాత్మ తపన పడుతుంటుంది. మనసు అక్రమ మార్గాల దిశగా మళ్లకుండా అది పదేపదే హెచ్చరికలు చేస్తుంటుంది. దీన్నే ఆత్మలో సందడి అంటారు యోగులు. మనసును కట్టడి చేసేవారే స్థితప్రజ్ఞులు. ఈ విలువైన వ్యక్తులే సమాజ హితానికి దోహదపడతారు. విలువలను నమ్ముకున్నవారికి విజయం తప్పనిసరిగా లభిస్తుంది. అలా అయితే విజయం తక్షణం సమకూరితేనే అదృష్టవంతులని, అది ఆలస్యమైతే దురదృష్టంతులని భావిస్తారు కొందరు. అది వాస్తవం కాదు. పాండవులు ఏళ్ల తరబడి కష్టాలు అనుభవించినా.. చివరికి న్యాయమే గెలిచింది. ఆలస్యంగానైనా రాజ్యాన్ని తిరిగి దక్కించుకోగలిగారు. కౌరవులు అన్యాయంగా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న మాట నిజమే. దాన్ని నిలబెట్టుకోవడానికి ఎన్నో అడ్డదారులు తొక్కారు. కానీ చివరికి ఏం ఒనగూరింది? వంశమే నశించింది కదా! జరగాల్సిన పట్టాభిషేకం తప్పిపోయినా, అర్ధాంగి సీతమ్మను రావణాసురుడు అపహరించుకు పోయినా రాముడు చెక్కుచెదరలేదు. అడ్డదారులు తొక్కలేదు. రావణాసురుని అంతం తరువాత స్వర్ణలంకను చూసి లక్ష్మణుడు ఇష్టపడి లంకలోనే ఉండిపోదామన్నాడు. కానీ శ్రీరాముడు అంగీకరించలేదు. కన్నతల్లి, మాతృభూమి కన్నా స్వర్గం కూడా గొప్పది కాదని సోదరుడికి హితవు చెప్పాడు. అంతటి నిజాయితీ కలిగినవాడు కనుకనే శ్రీరామచంద్రుడు ఆదర్శప్రాయుడు అయ్యాడు.



ఆధ్యాత్మికం

# సిజేరియన్ తర్వాత జాగ్రత్తలు!

**ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ డెలివరీ తర్వాత కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.**



**విశ్రాంతిని మించింది లేదు...** సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! అయితే కొత్తగా తల్లైన వారికి రోజులో చాలా సమయం పాపాయితోనే సరిపోతుంది. వారికి పాల్విడం, డైపర్లు/దుస్తులు మార్చడం, వారిని నిద్రపుచ్చడం, ఇలా వారు నిద్రపోయినప్పుడు ఇంటిపని ఏదైనా ఉంటే చేసుకోవడం.. ఇలా ఈ పనులతోనే రోజంతా బిజీబిజీగా గడిచిపోతుంది. ఇక నిద్రపోవడానికి సమయమెక్కడిది? అని చాలామంది తల్లులు ఆందోళన చెందుతుంటారు. దీంతో వారిలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఇటు బాలింతలకు, అటు శిశువుకు.. ఇద్దరికీ మంచిది కాదు. కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుం నొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడచ్చుట!

**పాలిస్తే కోలుకుంటారు...** పాలిచ్చే ప్రక్రియ కొత్తగా తల్లైన మహిళలకు ఎంతో ప్రయోజనకరం అంటున్నారునిపుణులు. ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడచ్చుట! ఇక ఈ క్రమంలో మీకు, మీ చిన్నారికి సౌకర్యవంతంగా ఉండడం కోసం నిపుణుల సలహా మేరకు ఫీడింగ్ పిల్లోను కూడా వాడచ్చుట!



**పోషకాహారం కావాల్సిందే...** సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు. అది తాగకూడదు. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పథ్యాలు అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయుల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

# జొన్న మురుకులు

**ఎంతో మంది ఎన్నో రకాలుగా చేస్తారు.** బియ్యప్పిండి. మినప్పిండి, పెసర పిండి.. ఇలా చాలా వైరైటీలు ఉన్నాయి. వేటికవే బాగుంటాయి. జొన్నపిండి ఇంకా మంచిది. ప్రయత్నించి చూడండి. చాలా సులువు. ఎలా చేయలంటే.. జొన్న పిండిలో నువ్వులు, వేరుశనగపొడి, వాము, పచ్చిమిర్చి ముద్ద, ఉప్పు, రెండు చెంచాల వెన్న వేసి కొన్ని నీళ్లతో పిండి కలిపి.. కాగుతున్న నూనెలో మురుకులు ఒత్తుకోవాలి. ఇవి రుచిగానూ ఉంటాయి, నూనె కూడా ఎక్కువ పీల్చవు.



మూడు కప్పుల జొన్నపిండికి అర కప్పు నువ్వులు ఒక కప్పు వేరుశనగ గుళ్లు, ఒక టేబుల్ స్పూన్ వాము, మూడు పచ్చిమర్చి అవసరమౌతాయి. వేరుశనగ గుళ్లను వేయించి పొట్టు తీసి, గ్రైండ్ చేయాలి. పిల్లలు చిప్స్ లాంటి స్నాక్స్ తింటే.. వాటిల్లో ఉండే ప్రిజర్వేటివ్స్ వల్ల జబ్బులపాలవుతారు. ఇలాంటి చిరుతిళ్లు పెడితే ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటారు. ముఖ్యంగా డయాబెటిస్ బాధపడేవారికి ఇవెంతో ఉపశమనం కలిగిస్తాయి. పిల్లలు స్నేహితులు ఇలాంటి చిరుతిళ్లు ఇంకా కావాలంటూ ఇష్టంగా తింటారు.

## బంగ్లా టెస్ట్ మ్యాచ్‌లో..

# అశ్విన్ సూపర్ సెంచరీ

### రోహిత్, కోహ్లీకి చుక్కలు చూపిన హసన్

### తొలి రోజు 339 స్కోర్‌తో భారత్




**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరుగున్న టెస్టు మ్యాచ్‌లో టీమిండియా తొలి రోజు ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మొదటి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్లు పూర్తిగా వైఫల్యం చెందారు. చెన్నై చెపాక్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన టెస్ట్ మ్యాచ్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన టాప్-3 భారత్ స్టార్ బ్యాటర్లు కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ విఫలమయ్యారు. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రోహిత్ 6 పరుగులు మాత్రమే చేయగా, వన్‌డౌన్ బ్యాటర్ గిల్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన కోహ్లీ కూడా 6 పరుగులకే వెనుదిరిగాడు. ఈ ముగ్గురిని బాంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహ్మద్ ఔట్ చేయడం విశేషం. రోమత్ సెకండ్ స్లిప్‌లో షాంటోకు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. శుభ్‌మన్, కోహ్లీ వికెటనకీపర్ లిట్టన్ దాస్ చేతికి చిక్కారు. అనంతరం రిషబ్ పంత్ 52 బంతుల్లో 39 పరుగులు చేసి హసన్ చేతికి, కెఎల్ రాహుల్ 52 బంతుల్లో 16 పరుగులు చేసి హసన్ మిర్జాకు దొరిపోయి వెనుదిరిగారు. కాగా కష్టాల్లో పడిన టీమిండియాను ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఆదుకుని 102 పరుగులతో సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 108 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు ఉన్నాయి. దీంతో అశ్విన్ తన టెస్టు కెరీర్‌లో 6వ శతకం పూర్తి చేశాడు. అశ్విన్ తోడు, మరోవైపు రవీంద్ర జడేజా 117 బంతుల్లో 86 పరుగులు, 10 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి బాధ్యాతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఇక తొలి రోజు ఆట ముగిసినప్పటకి టీమిండియా 80 ఓవర్లలో 339 పరుగుల స్కోరుతో పటిష్ట స్థితికి చేరుకుంది. క్రీజులో అశ్విన్, జడేజా ఉన్నారు. ఇక 144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ టీమిండియాను అశ్విన్, జడేజాలు ఆదుకున్నారు. స్కోర్ 200 అయినా దాటుతుందా అన్న దశలో నుండి భారత్‌కు 300+స్కోరు అందించారు. వీరిద్దరూ 7వ వికెట్ భారీ 195 పరుగులు అజేయ భాగస్వామ్యం నెలకొల్పి భారత్‌కు భారీ స్కోర్ అందించారు. ఇక ఈతొలి టెస్టులో బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహమూద్ నిప్పులు చెరుగుతున్నాడు. తొలిఇన్నింగ్స్‌లో తన పేస్ బౌలింగ్‌తో భారత్ బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్నాడు.లంచ్ విరామానాకి ముందు అతడిని ఆపడం ఎవరి తరం కాలేదు. భీకమైన బౌన్సర్లతో టీమిండియా ఆటగాళ్లను బోల్తా కొట్టించాడు. ఆఖరికి కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లు సైతం అతడి బౌలింగ్ ముందు బ్యాట్లెత్తేశారు. అతడి దెబ్బకు 34పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి భారత్ జట్టు కష్టాల్లో పడింది.ఆతర్వాత క్రీజులో నిలదొక్కుకున్న రిషబ్ పంత్‌ను సైతం మహ ముద్ ఎవిలియన్‌కు పంపాడు. ఓవరాల్‌గా తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటి వరకూ 18 ఓవర్లు బౌలింగ్ చేసిన హసన్ 58 పరుగులిచ్చి 4 వికెట్లు సాధించాడు.



# మాజీ 'విశ్వవిజేత' ఎంట్రీ

### పంజాబ్‌కింగ్స్ ప్రధాన కోచ్‌గా ఆసిస్ మాజీ కెప్టెన్ రికీ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు ముందు త్వరలో మెగావేలం జరగనుండగా, ప్రీతి జింటా నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ ఇప్పటి వరకూ ఒక్క ఐపీఎల్‌లోనూ కనీసం ప్లే ఆఫ్‌కు చేరని తన జట్టును పటిష్టపరిచి, జవసత్వాలు కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కోచింగ్ సిబ్బందితో పాటు, జట్టులోనూ కీలక మార్పులు చేస్తోంది. ప్రధాన కోచ్‌తో పాటు, కెప్టెన్‌ను కూడా మార్చుతోంది. ఈ నేపధ్యంలో మాజీ విశ్వ విజేతకు ఈ ఫ్రాచైజీ వెల్‌కమ్ తెలిపింది. దీని ప్రకారం పంజాబ్ జట్టుకు ప్రధాన కోచ్‌కు మార్చుతూ నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌ను పంజాబ్ కింగ్స్‌కు నూతన హెడ్ కోచ్‌గా నియమించింది. వాస్తవానికి రికీ పాంటింగ్ రెండు నెలల క్రితమే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కోచ్ పదవికి రాజీనామా చేశాడు. అయితే పంజాబ్ కింగ్స్‌లో చేరిన తర్వాత, ఇతర కోచింగ్ సిబ్బందిలో మార్పులకు సంబంధించి పాంటింగ్ తన స్వంత నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ప్రతీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎడిషన్‌కు ముందు పంజాబ్ కింగ్స్ జట్టులో మార్పులు కొత్త కాదు. గత ఏడు సంవత్సరాల్లో ఈ ఫ్రాంచైజీ మొత్తం ఐదుగురు కోచ్‌లను మార్చింది. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టుకు ఆరో ప్రధాన కోచ్‌గా రికీ పాటింగ్ బాధ్యతలను ప్రారంభించనున్నాడు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఇప్పటి వరకూ ట్రోఫీని గెలవని జట్లలో పంజాబ్ కింగ్స్ ఒకటి. ప్రతీ ఎడిషన్‌కు ముందు స్టార్ ఆటగాళ్లతో రంగంలోకి దిగే పంజాబ్ జట్టు చివరకు పరాజయం చెందడం తప్పడం లేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ గత ఎడిషన్లలో శిఖర్ ధావన్ నాయకత్వంలో పంజాబ్ కింగ్స్ పేలవ ప్రదర్శన చేసింది. కనీసం ఈ జట్టు ప్లే ఆఫ్‌కు కూడా అర్హత సాధించ లేకపోయింది. అటువంటి పరిస్థితుల్లో ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టులో కీలక భాగస్వామిగా చేరిన రికీ పాంటింగ్ 2008 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కొనసాగుతున్నాడు. 2008లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో ఆటగాడిగా కనిపించిన పాంటింగ్ ఆ తర్వాత 2013 వరకూ ముంబై ఇండియన్స్ జట్టులో చేరాడు. రోమిత్ శర్మ సారధ్యంలో ముంబై కూడా ఆ ఏడాది తొలి టైటిల్‌ను గెలుచుకుంది. 2014లో ఆటగాడిగా పదవీ విరమణ చేసిన పాంటింగ్ అదే ముంబై జట్టుకు సలహాదారునిగా పనిచేయడం ప్రారంభించాడు. 2015, 2016లో ముంబైకి ప్రధాన కోచ్ పాత్రను పోషించిన తర్వాత, పాంటింగ్ 2018లో ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా కొత్త ఇన్నింగ్‌ను ప్రారంభించాడు. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టుకు కొత్త ప్రధాన కోచ్ ఎంపికతో పాటు, కొత్త కెప్టెన్ కోసం అన్వేషణ మొదలైంది. అంతకు ముందు, టీమిండియా కెప్టెన్‌గా ఉన్న శిఖర్ ధావన్ ఇటీవల అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. వచ్చే ఐపీఎల్-2025లో పాల్గొనడం లేదని ఇప్పటికే ప్రకటించాడు. తాజాగా ఇప్పుడు వచ్చే ఐపీఎల్ మెగా వేలంలో పంజాబ్ తన కొత్త కెప్టెన్‌పై కన్నేసింది. అయితే కింగ్స్ తమ కొత్త కెప్టెన్‌ను ఇంకా ప్రకటించ లేదు. ధావన్‌కు గాయం తర్వాత శామ్ కరన్ 2024 ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు.



### చెస్ ఒలింపియాడ్‌లో భారత్ జైత్రయాత్ర

ఢిల్లీ: చెస్ ఒలింపియాడ్‌లో ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. అమ్మాయిల, అబ్బాయిల జట్లు వరుసగా ఏడో విజయం సొంతం చేసుకున్నారు. బుడాపెస్ట్‌లో జరిగిన మహిళల డో రౌండ్‌లో ఇండియా 2-1 తేడాతో జార్జియాపై విజయం సాధించింది. ఫస్ట్ బోర్డులో తెల్ల పావులతో ఆడిన హారిక 59 ఎత్తుల్లో సనా జనిడ్జెతో డ్రా చేసుకుంది. అలాగే దివ్య దేశ్‌ముఖ్ కూడా నినో బత్సిష్వలితో పాయింట్ పంచుకుంది. అయితే నల్ల పావులతో ఆడిన వంతిక అగర్వాల్ 46 ఎత్తుల్లో బెల్లా ఖోతెనష్విలికి చెక్ పెట్టగా, ఆర్ వైశాల 62 ఎత్తుల్లో లైలా జెవా కిష్విలిపై గెలిచింది. ఓపెన్ సెక్షన్‌లో ఇండియా 2.5-1.5తో బలమైన చైనాను ఓడించింది. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ వరుసగా ఆరు రౌండ్లలో విజయం తర్వాత ఈ రౌండ్‌లో 26 ఎత్తుల్లో జియాంగ్జిబుతో పాయింట్ పంచుకున్నాడు. ప్రజ్ఞానంద, పెంటేల హారికృష్ణ కూడా తమ ప్రత్యర్థులతో గేమ్స్‌ను డ్రా చేసుకోగా, యి వెయిని ఓడించిన డి గుకేశ్ ఇండియాను గెలిపించాడు

### తొలి టెస్టు: శ్రీలంక 305 ఆలౌట్

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక 305 పరుగులకు ఆలౌట్ అయింది. గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ యువ ఫాస్ట్ బౌలర్ విలియమ్ ఓరూర్కె 5 వికెట్ల ప్రదర్శనతో (5/55) చెలరేగాడు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 302/7 వద్ద రెండో రోజు ఆటను ప్రారంభించిన లంకేయులు మూడు పరుగులు మాత్రమే జోడించి మిగితా 3 వికెట్లను కోల్పోయారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ ఒక ఓవర్ ముగిసిన అనంతరం వికెట్ నష్టపోకుండా 5 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. టామ్ లాథమ్ ఒక పరుగు, డెహాన్ కాన్వే 4 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో కమిందు మెండిస్ 114 పరుగులతో సూపర్ సెంచరీ చేసి చెలరేగాడు.

తద్వారా శ్రీలంక గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. వికెట్ కీపర్ కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్థ సెంచరీతో రాణించాడు. కివీస్ బౌలర్లలో రూర్కె 5 వికెట్లు పడగొట్టగా, అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 2 వికెట్లు, సౌధీ ఒక వికెట్ పడగొట్టారు.




### చైనా ఓపెన్‌లో భారత్ షట్లర్లకు నిరాశ

#### మాళవిక మినహా మిగిలిన వారు ఔట్

**ఢిల్లీ:** చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింట్ టోర్నీలో మాళవిక బన్సోద్ మినహా మిగతా భారత్ క్రీడాకారులంతా తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి, మహిళల సింగిల్స్‌లో హైదరాబాద్ అమ్మాయి సామియా ఇమాద్ ఫారూఖీ, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌ను దాటలేకపోయారు. ఇక మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ, రుతూపర్ణ-శ్వేతాపర్ణ జోడీలు, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ అథ్లెట్లు సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి, సతీష్ కుమార్-ఆద్యా జంటలకు నిరాశే ఎదురైంది.ఇదే సమయంలో ప్రపంచ 40వ ర్యాంకర్ కిరణ్ జార్జి సంచలన విజయాన్ని చేజార్చుకున్నాడు. ప్రపంచ 13వ ర్యాంకర్ జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటోతో జరిగిన మ్యాచ్‌లో కిరణ్ జార్జి 21-4, 10-21, 21-23తో ఓడిపోయాడు. నిర్ణయాక మూడో గేమ్‌లో కిరణ్ రెండు మ్యాచ్ పాయింట్లను వృధా చేసుకోవడం గమనార్హం. భారత్ క్రీడాకారిణి సామియా 9-21. 7-21తో స్కాట్లాండ్‌కు చెందిన క్రిస్టీ గిల్మోర్ చేతిలో భారత్‌కు చెందిన ఆకర్షి 15-21, 9-21తో చైనీస్ తైపీకి చెందిన చియు పిన్ చెయిన్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇక మహిళల డబుల్స్‌లో భారత్ అథ్లెట్లు గాయత్రి-ట్రెసా జాలీ 21-16, 15-21, 17-21తో చైనీస్ తైపీకి చెందని పె షాన్ పె షాన్-హంగ్ ఎన్ జు చేతిలోను, రుతూపర్ణ-శ్వేతాపర్ణ 11-21, 21-16, 11-21తో చైనీస్ తైపీక చెందిన టెంగ్ చన్ సున్-యాంగ్ చన్ యున్ చేతిలో పరాజయం చవి చూశారు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ నవంబర్ వన్ జోడీ సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి 10-21, 16-21తో మలేషియాకు చెందిన టాన్ కియన్ మెంగ్-లాయ్ పె జింగ్ జంట చేతిలోను, సతీష్-ఆద్యా ద్వయం 14-21, 11-21తో మలేషియాకు చెందిన చెన్ టాంగ్‌జె-తో ఈ వె జోడీ చేతిలో ఓడిపోయారు.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, సెప్టెంబరు 19:** ఈక్విటీ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో ప్రారంభం అయ్యాయి. అమెరికా ఫెడ్‌రిజర్వు 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో మార్కెట్లు జోరందుకున్నాయి. ప్రారంభంలోనే నిఫ్టీ, సెన్సెక్స్ తాజా గరిష్టాలను తాకాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 661 పాయింట్లు పెరిగి 83,773.61 పాయింట్ల వద్ద కొనసాగింది. 236.57 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 38.25 పాయింట్లు పెరిగి 25,415.80 వద్ద ట్రేడింగ్ సాగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.69 వద్ద ప్రారంభం అయింది. సెన్సెక్స్ 30 సూచీల్లో ఎన్టీపీసీ యాక్సిస్ బ్యాంకు, టాటామోటార్స్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్



భారతీ ఎయిర్ టెల్, టైటాన్, ఎస్‌బిఐ, బజాజ్‌ఫిన్ సర్వ్, సన్‌ఫార్మా, ఐసిసిఐ బ్యాంకు, టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ రిలయన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. సెన్సెక్స్30లో మొత్తం 29 స్టాక్‌లు లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. బజాజ్ ఫిన్‌సర్వ్ మాత్రం స్వల్పనష్టంతో ట్రేడ్ అయింది. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 74.39 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం ఔన్స్ ఒక్కంటికి 2615 డాలర్లవద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఆసియా పసిఫిక్ సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు బుధవారంనికరంగా 1154 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసారు. అలాగే దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా 152 కోట్ల షేర్లను కొనుగోలు చేసారు.

# ఐపిఒకు ఓస్వాల్ పంప్స్

**ముంబయి, సెప్టెంబరు 19:** ఓస్వాల్ పంప్స్ కంపెనీ వెయ్యి కోట్లకు ఐపిఒ జారీ చేసేందుకు సిద్ధం అవుతోంది. ఆఫర్ ఫర్ సేల్‌తో పాటు మొత్తం 1.13 కోట్ల ఈక్విటీ షేర్లను ఐపిఒకు కేటాయిస్తున్నట్లు కంపెనీ ప్రమోటర్ వివేక్‌గుప్తా తెలిపారు. హర్యానా కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ సోలార్ పవర్ గ్రిడ్ కనెక్ట్ పంపులను తయారు చేస్తోంది. సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి ఇప్పటికే దాఖలు చేసింది. తాజా ఈక్విటీతోను, ఆఫర్ ఫర్ సేల్‌లో కూడా ఐపిఒకు వస్తోంది. ప్రమోటర్‌ను తన వాటాలోని కొంత మొత్తం కూడా విక్రయించేందుకు నిర్ణయించింది. కొన్ని కీలక రంగాల్లో విస్తరణకుగాను ఈ ఐపిఒ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపింది. అలాగే హర్యానాలోని కర్నాల్‌లో కొత్త ఉత్పత్తి యూనిట్లను ప్రారంభిస్తోంది. రుణాల చెల్లింపుకు కొంతమొత్తం పోను, కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌ను పటిష్టం చేసేందుకుగాను ఈ నిధులు వినియోగిస్తుంది. వీటితోపాటు కార్పొరేట్ అవసరాలకు కూడా వెచ్చిస్తామని ప్రమోటర్ తెలిపారు. ఓస్వాల్‌పంప్స్‌కు పటిష్టమైన రాబడుల వృద్ధి ఉంది. కంపెనీ రాబడులు 758.6 కోట్లవరకూ ఉన్నాయి. వార్షికపద్ధతిలో 97శాతం వృద్ధి ఉన్నట్లు చెపుతోంది. ఈ ఏడాది రెట్టింపు రాబడులు సాధిఆంచే లక్ష్యం ఉందని కంపెనీ వివరించింది. నికర లాభం కూడా 97.7కోట్ల వరకూ ఉంది. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 150.1 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ నుంచి ఉద్యోగులు వెళ్లిపోవడం కూడా చాలా తక్కువగానే ఉంది. 1851 మంది పనిచేస్తున్నట్లు వివరించింది. పిఎం కుసుమ్ స్కీమ్ కింద ఓస్వాల్‌పంప్స్ 26,270 టర్న్‌కీ సోలార్ వ్యవస్థలకు ఆర్డర్లు సాధించింది. రాజస్థాన్, యుపి, మహారాష్ట్రల్లో ఈ ప్రాజెక్టులున్నాయి. కంపెనీ ఐపిఒకు ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, యాక్సిస్ కేపిటల్, సిఎల్ఎస్ఎ ఇండియా, జెఎం ఫైనాన్షియల్, నువామా వెల్త్‌మేనేజ్‌మెంట్ సంస్థలు లీడ్ సంస్థలుగా వ్యవహరిస్తున్నాయి.




# 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఫెడ్ రిజర్వ్

**వాషింగ్టన్, సెప్టెంబరు 19:** అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వు ఆర్థికవేత్తలను విస్మయానికి గురిచేస్తూ 50 బేసిస్ పాయింట్ల రేట్‌కట్‌ను ప్రకటించింది. 2020 తర్వాత మొట్టమొదటిసారి వడ్డీరేట్లను తగ్గించింది. 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని అందరూ అంచనా వేసారు. 2024 పాలసీ రేట్లలోకూడా 25 బేసిస్ పాయింట్లు మాత్రమే తగ్గిస్తుందని భావించారు.

అయితే ఎఫ్ఒఎంసి కమిటీ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ద్రవ్యోల్బణ రేటు రెండు శాతంగా కొనసాగుతుందని అంచనా వేసారు. తాజా పాలసీలో ఎఫ్ఒఎంసి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నందున ఈ తరుణంలో వడ్డీరేట్లు పెంచడం సరికాదని భావించింది. ఫెడరల్ పండ్స్ రేట్‌ను అరశాతం తగ్గించి 4.3/4నుంచి ఐదుశాతానికి చేర్చింది. అయితే ద్రవ్యోల్బణం రానురానుతగ్గుతూ రెండు శాతానికి చేరుకుంటున్నదని, ఉపాధి కల్ప, ద్రవ్యోల్బణ లక్ష్యాలు స్థిరపడితే బ్యాంకు బ్యాలెన్స్‌షీట్ పటిష్టం అవుతుందని అంచనా వేసింది. అయితే ప్రస్తుత దేశ ఆర్థిక పరిస్థితి అనిశ్చితంగా ఉంది. వినియోగ రంగ ధరల పరంగా చూస్తే ద్రవ్యోల్బణం కమిటీ అంచనావేసిన రెండుశాతం లక్ష్యాల్లో ఉంది. ఎఫ్ఒ ఎంసి కమిటీలో జెరోమ్ పావెల్, జాన్ సి విలియ్స్ వైస్‌ఛైర్మన్, థామస్ ఎల్ బార్కిన్, మైఖేల్ ఎస్ బార్, రాఫెల్ బోస్టిక్ లిసా డి కూక్, మేరిసిడేలీ, బెత్‌ఎం హామ్మక్, ఫిలిప్ ఎన్ జెఫర్సన్, ఆడ్రియానా డి కుగ్లర్, క్రిస్టఫర్ జె వాలర్‌లు మెజార్టీశాతం తగ్గించేందుకే ఆసక్తి చూపించారు. ఒకేఒక్కసభ్యుడు మైఖేల్‌డబ్ల్యుబౌమాన్ మాత్రం రేట్ల తగ్గింపును వ్యతిరేకించారు. కేవలం 25బేసిస్ పాయింట్ల తగ్గింపునకే మొగ్గుచూపించారు.




# రూ.10వేల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపిఒ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** ప్రభుత్వరంగంలోని ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సెబీ వద్ద ఐపిఒకు దరఖాస్తులు చేసింది. పది వేల కోట్లకు ఐపిఒ జారీ చేసేందుకు ఇప్పటికే డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసింది. తాజా ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ వంటివి లేకుండానే జారీ చేసేందుకు నిర్ణయించింది. ప్రస్తుత వాటాదారులకు వారి వాటాలను విక్రయించుకునే వీలులేకుండా కేవలం కొత్తషేర్లకు మాత్రమే ఐపిఒ జారీచేస్తోంది. ఐపిఒ ద్వారా వచ్చిన నిధులన్నింటినీ కంపెనీ విస్తరణకు వినియోగిస్తుంది. ఈ నిధులు కూడా కొత్త షేర్ల జారీ ద్వారానే సమీకరిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ పది వేల కోట్ల మొత్తంలో 7500 కోట్లు రుణ బకాయిలు, అనుబంధ సంస్థలకు ఉన్న బకాయిలను చెల్లిస్తుంది. అలాగే ఎన్టీపిసి పునరుత్పత్తి ఇంధన విభాగానికి పెట్టుబడులుగా వినియోగిస్తుంది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగిస్తామని కంపెనీ ప్రకటించింది.




భారత్‌స్టాక్ మార్కెట్ పబ్లిక్ లిస్టింగ్స్‌తో హోరెత్తుతున్న తరుణంలో ఎన్టీపీసీ లిస్టింగ్‌కు వచినచంది. సుమారు 60 మెయిన్ బోర్డు కంపెనీలు ఐపిఒలు జారీ చేసాయి. ఎన్టీపీసీ గ్రీన్‌ఎనర్జీ ప్రవేశం కూడా దేశవిదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షించే ప్లాన్‌తోనే జారీ చేస్తోంది. మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ బహుళ రాష్ట్రాల్లో పని చేస్తోంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ 3071 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యంతోను, 100 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులతోను ఉంది. ఆరురాష్ట్రాల పరిధిలో విస్తరించింది. 2032 నాటికి 60 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్ సాధించే లక్ష్యంతో కంపెనీ కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీ 3.5 గిగావాట్ల సామర్థ్యంతో ఉంది. మరో 28 గిగావాట్ల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి.

### టెల్కోలకు షాక్ ఇచ్చిన సుప్రీం నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** స్థూల రాబడుల సర్దుబాటు వ్యవస్థ బకాయిలపై సుప్రీం నిర్ణయాన్ని పునర్విచారించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించింది వొడాఫోన్ ఐడియా, భారతి ఎయిర్‌టెల్ ఇతర కంపెనీలు 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై గత ఏడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసాయి. దీనిపై ఓపెన్‌కోర్టులో నిర్ణయం ప్రకటించాలని విజ్ఞప్తి చేసాయి. టెలికాం డిపార్టుమెంట్ అంటే డిఒటి ఎజిఆర్ బకాయిల గణనలో భారీ తప్పిదం ఉందని కంపెనీలు వాదిస్తున్నాయి. తమ పిటిషన్‌ను ఓపెన్ కోర్టులో విచారించాలని ఎయిర్‌టెల్, ఒడాఫోన్ గతేడాది కోర్టును కోరిన సంగతి తెలిసిందే. ఈ ఎజిఆర్ ఛార్జీలు ప్రభుత్వం కంపెనీలు



ఆదాయం పంచుకునే విధానంలో ఉన్నాయని పేర్కొన్నాయి. దీనికిందే లైసెన్సింగ్ ఫీజులు స్పెక్ట్రమ్ వినియోగ ఫీజులు చెల్లిస్తాయని వెల్లడించాయి. కానీ డిఒటిమాత్రం ఎజిఆర్‌లో శాతాలుగా గణించాయని చెపుతున్నాయి. 2005నుంచి ఎజిఆర్ అనేది ఇబ్బందికరంగానే ఉందని కంపెనీలు వాదించాయి. ఈ క్యూరేటివ్ పిటిషన్ విచారణలో సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్‌కుమార్, జస్టిస్ బిఆర్‌గావయిలతో కూడిన ధర్మాసనం వద్ద క్యూరేటివ్ పిటిషన్ లిస్టు అయింది కానీ దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. సాధారణంగా ఇటువంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్లలో పరిశీలించి విచారణకు అర్హమా కాదా నిర్ణయిస్తారు. ప్రత్యేక విజ్ఞప్తులు ఉంటే ఓపెన్ కోర్టు విచారణను అనుమతిస్తారు. అయితే న్యాయస్థానం నిర్ణయం వెలువడటంతో ముఖ్యంగా వొడాఫోన్ ఐడియా షేర్లు పదిశాతం కృంగింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.